అలుపెరగని పోరాటం... తనను తాను రక్షించుకుంటూ....
తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ఒకే కుటుంబం... ఒకే లక్ష్యం...
ఒకే గమ్యంతో... కరోనా బాధితుల ప్రాణాలు కాపాడుతున్న
ఫ్రంట్ లైన్ వారియర్స్‌కు
వందనం.. అభివందనం

డాక్టర్స్ కు
సెల్యూట్


ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ADVT Feature

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

పేజీలు : 20 | జులై 01, 2024 | ప్రత్యేక అనుబంధం

ఆరోగ్య ప్రదాత వైద్యులు



- శారీరక మానసిక ఆరోగ్యాన్ని కాపాడేది డాక్టర్లు
- నేడు డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్ జయంతి, వర్ధంతి

చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న వారికి ప్రాణం పోసే శక్తి వైద్యుడికి మాత్రమే ఉంది. అందుకే అన్ని వృత్తుల్లోకెల్లా వైద్య వృత్తి పవిత్రమైనది. ఆర్థిక అవసరాలు, ఆరోగ్య సమస్యలు మనిషి జీవితంలో తప్పక వచ్చే సమస్యలు. వీటి నుండి కాపాడే వ్యక్తులు అందుబాటులో ఉండాలన్నది పెద్దల మాట. అనార్యోగ సమస్యలను కాపాడడంతో వైద్యుడికి ఉన్న ప్రాముఖ్యత అది. జీవితంలో ఎప్పుడైనా అనారోగ్య సమస్యలను ఎదుర్కోవడానికి వైద్యుల సహాయం తప్పనిసరి. అందుకే వైద్యుడిని దేవుడితో పోలుస్తారు. ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చిన డాక్టర్ వద్దకే వెళ్తారు. డాక్టర్‌లకు నిజాలు చెప్పినప్పుడే బాధల నుంచి ఉపశమనం కలుగుతుందని అనుభవజ్ఞుల సూచన.

మిగతా 17లో...

రిజిస్ట్రేషన్ తప్పనిసరి : డీఎంహెచ్‌వో



నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం జిల్లాలోని అన్ని ప్రయివేట్ హాస్పిటల్స్‌కు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని డీఎంహెచ్‌వో డాక్టర్ మాలతి అన్నారు. డాక్టర్ డే సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యాజమాన్యాలు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ నిబంధనలకు లోబడి విధిగా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో ధరల పట్టిక, సిబ్బంది సేవల వివరాలను కచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు. అగ్నిమాపక విభాగం, బయో వ్యర్థాల నిర్వహణ అనుమతులు పక్కాగా ఉండాలన్నారు. రికార్డులను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. స్కానింగ్ సెంటర్లకు అనుమతులు తప్పనిసరన్నారు. ఫాం-ఎఫ్ రిజిస్ట్రేషన్ ప్రకారం ప్రతి నెలా వివరాలను ఆరోగ్య శాఖకు అందజేయాలని

మిగతా 17లో...

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం : డీఎంహెచ్‌ఓ భాస్కర్ నాయక్



నవతెలంగాణ-పాల్వంచ

సీజనల్ వ్యాధుల కాలం ప్రారంభమయిందని, కావున ఏజెన్సీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాల సీజన్ ప్రారంభం కావడంతో జిల్లా ప్రజలు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని డీఎంహెచ్‌ఓ భాస్కర్ నాయక్ అన్నారు. అదేవిధంగా వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వర్షాకాలం కావడంతో ఇంటి పరిసరాల్లో పనికిరాని

మిగతా 17లో...

అనుదినం.. జనపక్షం నవతెలంగాణ Advt Spl. Feature ప్రత్యేక అనుబంధం | 01 సోమవారం, జూలై 2024

వర్షాకాలంలో చిన్న పిల్లలు జాగ్రత్త

సన్‌రైజ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు యాలమూడి గౌతమ్



నవతెలంగాణ - ఖమ్మం

సీజనల్ వ్యాధుల పట్ల చిన్నపిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సన్‌రైజ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు యాలమూడి గౌతమ్ అన్నారు. వర్షాకాల సీజన్‌లో చిన్నారుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. 'డాక్టర్స్ డే' సందర్భంగా 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. పిల్లలు ఎంతో సుకుమారంగా ఉంటారు కాబట్టి ప్రాణాంతక వ్యాధులు త్వరగా ప్రబలే అవకాశం ఉంటుందన్నారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి వ్యాధులు వస్తాయన్నారు. కొన్నిరకాల శ్వాసకోశ వ్యాధులు కూడా ప్రబలే ప్రమాదం ఉందన్నారు. కోంత మందికి ఫంగల్ ఇన్‌పెక్షన్స్, జీర్ణాశయ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని చిన్న పిల్లలకు మలేరీయా, డెంగ్యూ టైఫాయిడ్ వంటి ఫ్లూ జ్వరాలు, విరేచనాలు, వాంతులు కూడా వర్షాకాలంలో చిన్నారులలో ప్రధానంగా కనిపిస్తాయి. పిల్లలు ఆడుకోవడంతో సహా అన్ని రకాల పనుల్లో నిమగ్నమై పిల్లలు ఏదిపడితే అది ముట్టుకుంటారని దాని వల్ల వారి చేతుల్లో బ్యాక్టీరియా, వైరస్‌లతో నిండిపోతాయని అవి సులభంగా దేహంలోకి చేరే ప్రమాదం ఉంటుందని పిల్లలు బయటకి వెళ్లి వచ్చిన ప్రతిసారి కాళ్లు, చేతులు శుభ్రంగా కడుక్కోవడం అలవాటు చేయాలన్నారు. పిల్లలకు ఇచ్చే భోజనంలో అన్నం, రోట్టె లాంటి వాటితో పాటు పండ్లు, ప్రోటీన్ ఎక్కువగా ఉండే పప్పు, నట్స్, మాంసం లాంటివి చేర్చాలని అలాగే పాల ఉత్పత్తులు కూడా క్రమం తప్పకుండా ఇవ్వాలన్నారు. ఎల్ధీ డైట్ ఇస్తే పిల్లలు అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని సూచించారు. వర్షాకాలలో వచ్చే వ్యాధులు ఎక్కువగా నీళ్లవల్లనే వ్యాపిస్తాయని కనుక పిల్లలకు ఏ నీళ్లు పడితే ఆ నీళ్లు ఇవ్వకుండా బాగా మరిగించి గోరువెచ్చగా ఉన్న నీటిని ఇవ్వడం శ్రేయస్కరం అన్నారు. ఇలా చేయడం వల్ల నీటిలో ఉండే క్రీములు, బ్యాక్టీరియా చనిపోయే అవకాశం ఉంటుందన్నారు. అలాగే పిల్లలని బయట దొరికే నీరు, జ్యూస్ లాంటి చల్లని పానియాలకు దూరంగా ఉంచాలన్నారు. తమ ఆస్పత్రిలో నవజాత శిశువులకు 20 పడకలతో అత్యాధునిక ఎస్ఐసీయూ, పీఐసీయూ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అత్యాధునిక వెంటిలేటర్ సౌకర్యం కూడా కల్పించామన్నారు. అత్యధిక సామర్థ్యం ఉన్న ఓసిలేటర్ ఫొటో థెరఫీ కూడా అందుబాటులో ఉందన్నారు. సెంట్రల్ ఆక్సిజన్, 24 గంటల లేబరేటరీ, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉంచామన్నారు.

మందుల వాడకంతో పెరిగిన కిడ్నీ వ్యాధిగ్రస్తులు

• డాక్టర్ యాలమూడి మనోజ్, కాకతీయ కిడ్నీ డయాలసిస్ సెంటర్

నవతెలంగాణ - ఖమ్మం

వివిధ రకాల మందుల వాడకం పెరిగి డీ హైడ్రేషన్ కారణంగా కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరిగాయని కాకతీయ కిడ్నీ డయాలసిస్ సెంటర్ వైద్యులు యాలమూడి మనోజ్ (ఎండీ, డీఎం, నెఫ్రాలజీ) స్పష్టం చేశారు. 'డాక్టర్స్ డే' సందర్భంగా 'నవతెలంగాణ'కు కిడ్నీ సంబంధిత వ్యాధులపై వివరించారు. కరోనా తగ్గాక కూడా కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు పెరిగారన్నారు. కిడ్నీ జబ్బులు ఉన్నవారు కూడా వ్యాక్సినేషన్ తీసుకోవాలన్నారు. జ్వరం ఉన్నప్పుడు కాకుండా మిగిలిన సమయంలో వ్యాక్సిన్ తీసుకోవాలని తెలిపారు. కిడ్నీ పేషెంట్స్, బీపీ, షుగర్, బరువు నియంత్రణలో ఉంచుకోవాలన్నారు. మూత్రంలో ప్రోటిన్ పోవడం అనేది కిడ్నీ సమస్యలకు సూచికగా పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కచ్చితంగా నెఫ్రాలజిస్టును సంప్రదించాలన్నారు. కాళ్లు, ముఖం వాసాయంటే అది 95శాతం కిడ్నీ సంబంధిత వ్యాధి ప్రభావంగానే గుర్తించాలన్నారు. చిన్నవయస్సులో బీపీ అధికంగా ఉన్నప్పుడు, కిడ్నీలో నీటి బుడగలు, క్రియాటిన్ పెరగడం, విపరీతమైన వాంతులు, ఆకలి లేకపోవడం, చిన్నవయస్సులోనే రక్తహీనత, ఉబ్బు కామెర్లు ఇవన్నీ కిడ్నీ సంబంధిత వ్యాధిగా గుర్తించాలన్నారు. కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు ఆకు కూరలు ఎక్కువగా తీసుకొని, మాంసహారం తక్కువగా తీసుకోవాలన్నారు. మనం తీసుకునే ఆహారంలో పొటాషియం, సోడియం శాతం తక్కువగా ఉండాలన్నారు. కొబ్బరినీళ్ళు, అరటిపండ్లు, జ్యూస్‌లు, సోడాలు, కూల్‌డ్రింక్స్ తక్కువగా తీసుకోవాలని వివరించారు. ప్రోటిన్ పోయేవారికి కిడ్నీ బయాప్సీ టెస్టు, చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు డయాలసిస్ సౌకర్యం తమ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఎక్కువ మంది చిన్నపిల్లల్లో వచ్చే నెఫ్రోటిక్ సిమ్‌టమ్ (ఉబ్బు కామెర్లు)కు వైద్యం చేస్తున్నట్లు తెలిపారు.



నీటిలో మలినాల వల్ల కిడ్నీ పరిమాణం తగ్గుతుందన్నారు. జిల్లాలోని మణు గూరు, కొత్తగూడెం కోల్‌బెల్ట్ ఏరియాలతో పాటు నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో ఈ తరహా కేసులు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. షుగర్ వ్యాధిగ్రస్తులు, కిడ్నీ ఇన్ఫెక్షన్ ఉన్నవాళ్లు అతిమూత్ర వ్యాధికి గురవుతారని చెప్పారు.

లోటస్‌లో న్యూరో, ఇన్ఫెర్టిలిటీ సేవలు

వైద్యులు రణధీర్, లావణ్య

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం లోటస్ న్యూరో హాస్పిటల్‌లో తలనొప్పి, ఫిట్స్, పక్షవాతం, మెడనొప్పి, నడుము నొప్పి వెన్నుపూస సమస్యలు, కాళ్ల చేతులు లాగడం, నరాల బలహీనత, బీపీ, షుగరు, థైరాయిడ్ అన్ని రకాల విష జ్వరాలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ మొదలగు వ్యాధులకు చికిత్స అందించబడునని, ఈ వ్యాధులతో బాధపడుతున్నట్లయితే హాస్పిటల్‌కు వచ్చి చికిత్స పొందగలరని, అతి తక్కువ ఖర్చుతో అత్యంత నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ జడల రణధీర్ తెలిపారు. 24 గంటలు అందుబాటులోఉంటామని చెప్పారు. లోటస్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్రసూతీ, స్త్రీల వ్యాధి ఇన్ఫెర్టిలిటీ సేవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ వి.లావణ్య తెలిపారు. తమ ఆస్పత్రిలో గర్భిణీలకు చెకప్, హైరిస్క్ ప్రెగ్నెన్సీ, రక్తహీనత, బీపీ, షుగర్, నెలసరి సమస్యలు, అధిక రక్తస్రవం, తెల్లబట్ట, లైంగిక వ్యాధులు, గర్భసంచి పూత, క్యాన్సర్, గర్భాశయం, అండాశయం, క్యాన్సర్, మోనోఫాజ సంబందిత సమస్యలు, ఎక్కుసార్లు గర్భ స్రావం, సంతానలేమి సమస్యలు, ఫెర్టిలిటీ సేవలు, నార్మల డెలివరీస్, సిజెరియన్‌లు, ల్యాపరో స్కోపిక్ ట్యుబెక్టమీ, హిస్టెక్టమీ, మైయోమెక్టమీ ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ, అన్ని రకాల సర్జరీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



మానసిక సమస్యలకు అత్యాధునిక వైద్యం

డా॥ శివక్రిష్ణ సైక్రియటిస్ట్ శాన్వీ హాస్పిటల్



నవతెలంగాణ - ఖమ్మం

మానసిక సమస్యలు తలనొప్పి, ఫిట్స్ మానసి ఆందోళన (డిప్రెషన్) అతిగా భయపడడం, ప్రతీ దానిని అనుమాన పడడం, మత్తు పానియాలకు లోనవడం, తనలోతాను మాట్లాడుకోవడం, వంటి సమస్యలపై అత్యాధునిక పరికరాలతో సేవలు అందిస్తున్న డాక్టర్ డి.శశాంఖ శాన్వీ హాస్పిటల్‌లో చర్మ వ్యాధులకు సంబందించి లేజర్ చికిత్సలు అవాంచనీయ రోమాలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తొలగించటం గోర్లకి సంబంధించిన వ్యాధులకి చికిత్స, జుట్టు రాలుట, తమర గజ్జి, తొలగించుట హైడ్రాఫిషల్ (ముఖ సౌంధర్యం కోసం) ఎంఎన్ఆర్ఎఫ్ ద్వారా ముఖంపై ఉన్న ముడతలు, గుంతలు తొలగించుట పిఆర్‌పి ద్వారా జుట్టు రాలుటకి నివారణ కెమికల్ ఫీల్స్ ద్వారా చర్మ కాంతి పెంచుట తదితర సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు

శ్రీరక్షలో ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్ సేవలు

▸ డాక్టర్ జి.వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-ఖమ్మం

శ్రీరక్ష హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ జి.వెంకటేశ్వర్లు తెలిపారు. తమ హాస్పిటల్‌లో ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్ సేవలు 24/7 అందుబాటులో ఉన్నాయని తమ ఆస్పత్రిలో ప్రపంచస్థాయి పరికరాలు, క్యాజువాలిటీ, ఐసియూ, అత్యంత అదునాతనమైన ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, ల్యాప్రోస్కోఫి, లేజర్ పరికరాలు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు హైదరాబాద్‌లో అయితేనే వైద్యం జరుగుద్దనే కేసులను కూడా మన హాస్పిటల్‌లో చికిత్సలు అందిస్తున్నామన్నారు. పాయిజనింగ్, పాము, తేలుకాటు, ఎమర్జెన్సీ వెంటిలేటర్ సౌకర్యం ఉందని అంతే కాకుండా విషజ్వరాలు, ఉబ్బసం, ఆయాసం, పక్షవాతం, హార్ట్‌ఎటాక్ వంటి గుండె జబ్బులు, యాక్సిడెంట్, ఎముకలు విరుగుట, తల, వెన్నుముక దెబ్బ, మెదడు ఆపరేషన్లు, మోకాళ్ళు మార్పిడి ఆపరేషన్లు, కిడ్నీలో రాళ్లు, డయాలసిస్, అపెండెక్స్, గర్భసంచి గాల్‌బ్లాడర్స్, ల్యాప్రోస్కోపి అపరేషన్‌లు, ఫైల్స్, ఫిష్టులా, ఫిషర్స్ లేజర్ ఆపరేషన్‌లు తమ హాస్పిటర్ నందు అందు బాటులో ఉన్నాయన్నారు. అదేవిధంగా క్రిటికల్ కేసులను సైతం తాము వైద్యసేవలు అందించి రోగిని ఇంటికి వెళ్లే వరకు జాగ్రత్తగా కాపాడు కుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీ ద్వారా 65వేల మందికి వైద్యసేవలం అందించామని 7వేల కిడ్నీ ఆపరేషన్‌లు, గత 16 సంవత్సరాల నుండి 10 వేల మంది జీవితాలు కాపాడగలిగామని తెలిపారు.

హైద్రాబాద్ తరహాలో షిఫాలో వైద్య సేవలు

▸ డాక్టర్ అరీఫ్





నవతెలంగాణ-ఖమ్మం

నమ్మకమైన, నాణ్యతకు వైద్యానికి చిరునామాగా షిఫా హాస్పిటర్ అని డాక్టర్ ఆరీఫ్ తెలిపారు. తమ హాస్పిటల్‌లో ఎముకటు, కీళ్ళ సమస్యలు, గర్భిణీ స్త్రీలు, సంతానం లేని సమస్యలకు తమ హాస్పత్రిలో ప్రత్యేక వైద్యం అందిస్తున్నామని తెలిపారు. 24 గంటలు అందుబాటులో ఉండి ఇన్ హౌజ్ డాక్టర్ ఆరీఫ్, డాక్టర్ ఆష్మా ప్రతిరోజూ అదుబాటులో ఉంటారని తెలిపారు. అంతేకాకుండా యాక్సిడెంట్, గర్భిణీ స్త్రీలకు ఎమర్జెన్సీ కేసులకు 24 గంటలు సేవలు అందుబాటులో ఉంటున్న ఏకైక హాస్పిటల్ షిఫా అని అన్నారు. హైరిస్క్ కేసులు, నార్మల్ డెలివరీలు, చేస్తున్నామన్నారు. లింగోమెంట్ సర్జరీలు, వెన్నుముఖ రిస్క్ సర్జరీలు, కీళ్ళ మార్పిడీ శస్త్ర చికిత్సలు మా ప్రత్యేకత అతకని ఎముకలు, వంగిపోయిన ఎముకలు, చిన్నపిల్లలకు, పెద్దలకు రింగ్‌సైజ్ ద్వారా ఇలిజార్ పద్ధతి ద్వారా వైద్యం అందించబడును. రెండు వేర్వేరు అత్యధునికమైన మాడ్యూలర్ ఆపరేషన్, డివైడర్‌లు, డిజిటర్ ఎక్సరేలు, ల్యాపరోస్కోపిలు, స్పెషల్ ఏసీ రూమ్‌లు మాప్రత్యేకత, రుమటాలజీ, (కీళ్ళవాతము) సంబంధించి ప్రత్యేక వైద్యం అందించబడును. దశాబ్ధ కాలం నుంచి అనుభవం కలిగిన డాక్టర్‌లు, డాక్టర్ ఆరీఫ్, డాక్టర్ ఆస్మా ఇప్పుడు తమ స్వంత భవనంలోనే షిఫా హాస్పిటర్‌ను ఏర్పరిచి ఖమ్మం, కొత్తగూడెం, మహాబూ బాబాద్, సూర్యాపేట జిల్లాలకు ఇతరప్రాంతాలకు కూడా వైద్యసేవలు అందించడం జరుతుగుతోంది. గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్‌కి సంబంధించి వైద్యం తమ అనుభవంతో కచ్చితమైన వైద్యం అందించబడును. హైదరాబాద్ లాంటి మహానగరంలో జరిగే పెద్దపెద్ద ఆపరేషన్‌లు ఇప్పుడు ప్రతిరోజు ఖమ్మంలోనే షిఫా హాస్పిటల్ నందు విజయవంతంగా జరుగుతున్నాయని తెలియ జేయుటకు సంతోషిస్తున్నాము పోలియో, షిపిల్యాడ్రీ వ్యాధులకు గురైన పిల్లలకు ప్రత్యేకమైన వైద్యం అందించడం జరుగు తుంది.

డాక్టర్ అహ్మద్‌ఖాన్
ఎం.డి జనరల్ మెడిషన్



సీజనల్ వ్యాధులకు సాధారణ జబ్బులకు తేడా తెలియకుండా పోయిందన్నారు. వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇల్లు, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. చెత్తాచెదారం, మురుగు లేకుండా చూసుకుంటే దోమల సంతతి వృద్ధి చెందదన్నారు. తమ హాస్పత్రిలో బిపీ, షుగర్, థైరాయిడ్, శ్వాసకోశ, తలనొప్పి, పాముకాటు, తేలుకాటు, ఫాయిజన్ కేసులు అత్యవసర చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి జ్వరాలు రాకుండా ఉంటాయన్నారు. జనరల్ వార్డు, ఐసీయూ, వెంటలేటర్ సౌకర్యం ఉందన్నారు. 24 గంటల ఎమర్జెన్సీ సౌకర్యం కల్పించామన్నారు.

పక్షవాతం ప్రమాదకరమైన వ్యాధి



● డాక్టర్ జివి.మురళీ (న్యూరాలజిస్ట్, తెలంగాణ హాస్పిటల్)

నవతెలంగాణ-ఖమ్మం

శరీరంలో అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలని న్యూరా లజిస్ట్, తెలంగాణ ఆసుపత్రి వైద్యులు జీవి.మురళీ అన్నారు. నేడు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా 'నవతెలంగాణ'తో ఆయన మాట్లాడారు. పక్షవాతం ప్రమాదకరమైన వ్యాధి అని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. మానసిక ఒత్తిడికి గురి కాకుండా ఉంటే దీన్ని నివారించవచ్చని అన్నారు. ప్రమాదాలలో తల, మెదడు, వెన్నెముక తదితర శరీర భాగాలకు అన్ని రకాల ఆధునిక పద్ధతులలో శస్త్రచికిత్సలు అందించనున్నట్టు తెలిపారు. ఫిట్స్, తల తిరుగుడు, కాళ్ళు, చేతులు వనకడం, తిమ్మిర్లు, మంటలు, నరాల బలహీనత తదితర వాటికి అత్యాధునిక వైద్యంతో ఆస్పత్రిలో చికిత్స అందించనున్నట్టు తెలిపారు.

దోమలతోనే డెంగ్యూ, చికెన్‌గున్యా

● వాత్సల్య పిల్లల హాస్పిటల్
డా॥ రాజ్‌కుమార్



నవతెలంగాణ-ఖమ్మం

వర్షాకాలం ప్రభావం వల్ల దోమల ఉధృతి ఎక్కువగా ఉండడం కారణంగా ప్రజలకు డెంగ్యూ, చికెన్‌గున్యా వస్తుందని, డెంగ్యు వస్తే జ్వరం తగ్గకపోవడం, ఒళ్లనొప్పులు, నీరసంగా ఉండడం జరుగుతుంది.జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డెంగ్యూ : మన చుట్టుపక్కల నీరు నిలిచి ఉన్న కుంటల్లో పెరిగే దోమలే కాదు, మన ఇంట్లోని చిన్నచిన్న వస్తువుల్లో నిలిచిపోయిన నీటిలో ప్రవేశించిన దోమలు సైతం హాని కలిగిస్తాయి. పాడయిపోయిన డబ్బాలు, టైర్లు, ఇతర వస్తువుల్లో పడిన వర్షం నీటిలో ఈ దోమలు పెరుగుతాయి. డెంగ్యూ మూడు రకాలుగా ఉంటుంది. ఎముకల నొప్పితో కూడిన డెంగ్యూ జ్వరం చాలా వరకు దానికదే తగ్గిపోతుంది. కాని కొన్నిసార్లు ఈ జ్వరం వల్ల చర్మం పైన దద్దుర్లు ఏర్పడతాయి. రక్తనాళాలు పగిలి రక్తస్రావం అవుతుంది.

చికెన్ గునియా : ఈవ్యాధి వైరస్ అనే అతిసూక్ష్మక్రిముల ద్వారా వస్తుంది. చికెన్ గునియా ఎలా వ్యాపిస్తుంది? చికెన్ గునియా వ్యాధి 'ఏడిస్' అనే దోమ ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధితో బాధ పడుతున్న వ్యక్తి నుండి ఆరోగ్యవంతమైన వ్యక్తికీ ఈ దోమద్వారా వ్యాధి సంక్రమిస్తుంది.

లక్షణాలు : చలిజ్వరము, తలనొప్పి, వాంతులు వచ్చినట్లు ఉండడం, వాంతులు, కీళ్లనొప్పులు, కొన్ని సందర్భాలలో చర్మంపై దద్దుర్లు కూడా రావచ్చు.

టైఫాయిడ్ : టైఫాయిడ్, జ్వరంతోపాటే వస్తుంది. ముఖ్యంగా నీరు, ఆహారం కలుషితమైతే రోగం బారిన పడతారు. ఈ వ్యాధి సాల్మోనెల్లా పారా టైఫి అనే బ్యాక్టీరియా వల్ల కూడా వస్తుంది. ఇది ఆహారం, నీటిలో పొంచి వుండి వ్యాప్తి చెందుతుంది. మలం ద్వారా వ్యాపించటానికి బలమైన కారణాలున్నాయి.

వైరల్ జ్వరాలు : వైరల్ జ్వరం అన్ని సీజన్‌లలో కంటే ఎక్కువగా వర్షాకాలంలో వస్తాయి. ఈ కాలంలో సూక్ష్మక్రిములు చాలా సులువుగా శరీరంలోకి ప్రవేశిస్తాయి. అందుకే శీతాకాలంలో, వర్షాకాలంలో ఎక్కువ మంది వైరల్ జ్వరాలకు గురవుతుంటారు. ఈ రకమైన జ్వరం గొంతు నొప్పితో మొదలవు తుంది.

కామెర్లు : అపరిశుభ్ర పరిసరాలు, నీళ్ళు, ఆహారం వల్ల హెపటైటిస్-ఎ, హెపటైటిస్-ఇ ఇన్‌ఫెక్షన్స్ రావచ్చు. జ్వరం, నీరసం, ఆకలిలేకపోవడం, తలతిరగడం, కడుపులో అసౌకర్యంతో పాటు క్రమంగా జాండిస్ లాంటి లక్షణాలు బయట పడవచ్చు. హెపటైటిస్-ఎ, హెపటైటిస్-ఇ ఇన్‌ఫెక్షన్స్‌ని తగ్గించడానికి మందులేమీ లేవు. పరిశుభ్రతతో రాకుండా కాపాడుకోవచ్చు.

వైద్యులందరికీ జాతీయ డాక్టర్స్ డే శుభాకాంక్షలు

● ఆర్కా హాస్పిటల్ డాక్టర్ రవికుమార్



నవతెలంగాణ-ఖమ్మం

వైద్య సేవలు అందించే క్రమంలో అసువులు బాసిన వైద్యులందరికీ నివాళులు. సీజనల్ వ్యాధులు కాలం మొదలైంది. ప్రతి ఒక్కరూ, అప్రమత్తంగా ఉండి, తగు జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య నిపుణుల సూచనలు పాటిస్తూ స్వీయ రక్షణ పాటిస్తే.. అందరూ ఆరోగ్య సమస్యల నుంచి రక్షణ పొందుతారు.నిత్యం ఆరోగ్యం పట్ల అప్రమత్తంగాఉండాలి. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో దోమలు కుట్టకుండా, పుట్టకుండా చూసుకోవాలి. బయటి ఆహారానికి దూరంగాఉండడం మంచిది. అనారోగ్య భారీన పడితే వెంటనే వైద్యులను సంప్రదించాలి. సొంత వైద్యం చేసుకోని ప్రాణాలకు మీదకు తెచ్చుకోవద్దు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జనరల్ అండ్ ఎమర్జెన్సీ ఫిజిషియన్ డాక్టర్ హర్షిత్



నవతెలంగాణ-సత్తుపల్లి

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటిస్తూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సత్తుపల్లిలోని ఎస్‌వీసీ హాస్పిటల్ జనరల్ అండ్ ఎమర్జెన్సీ వైద్యులు డాక్టర్ హర్షిత్ సరికొండ అంటున్నారు. డాక్టర్స్‌డే సందర్భంగా సీజనల్ వ్యాధులు- జాగ్రత్తలు అంశంపై డాక్టర్ హర్షిత్ 'నవతెలంగాణ' ప్రతినిధితో ముచ్చటించారు. దీర్ఘకాలిక వ్యాధులు రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లాలో అధికంగా ఉన్నాయనే విషయం అనధికారికంగా తెలుస్తోంది. వాతావరణం చాలా వరకు కలుషితమైన నేపధ్యంలో సీజనల్ వ్యాధులకు, సాధారణ జబ్బులకు తేడా లేకుండా ఉందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకో వాలన్నారు. ఇంటి ఆవరణలో మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. చెత్తా చెదారాలను ఎప్పటికప్పుడు తొలగించు కోవాలన్నారు. దోమల వృద్ధి కాకుండా తగు జాగ్రత్తలు చూసుకోవాలన్నారు. ప్రత్యేకించి ముఖ్యంగా దోమలు కుట్టకుండా ఉండేలా జాగ్రత్త పడటం ముఖ్యమన్నారు. అనేక రుగ్మతలకు కారణం దోమలే అన్నారు. వాటి ద్వారా మలేరియా, డెంగీ, చికున్‌గున్యా తదితర వ్యాధులు సోకుతాయన్నారు. తమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్‌వీసీ హాస్పిటల్‌లో వైద్య సేవలు 24గంటల పాటు అందుబాటులో ఉంటాయని డాక్టర్ హర్షిత్ చెప్పారు. జనరల్ వార్డుతో పాటు ఐసీయూ, వెంటిలేటర్ సౌకర్యం కూడా తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. సత్తుపల్లిలోని ఎన్‌వీఆర్ కాంప్లెక్స్ రోడ్డులోని ట్రీట్ రెస్టారెంట్ ఎదురుగా ఎస్‌వీసీ హాస్పిటల్ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉందని డాక్టర్ హర్షిత్ తెలిపారు. సీజనల్ వ్యాధులే కాకుండా బీపీ, షుగర్, థైరాయిడ్, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాతం తదితర వ్యాధులకు అత్యవసర చికిత్స తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని డాక్టర్ హర్షిత్ వివరించారు.

దంత వైద్య చికిత్సలో 'కొండూరి' డెంటల్ క్లినిక్ మేటి

- డెంటల్ అండ్ ఇంప్లాంట్ సెంటర్‌గా
- సత్తుపల్లిలో ప్రత్యేక గుర్తింపు పొందిన
- శ్రీదాస్ డెంటల్ వైద్యశాల (కొండూరి క్లినిక్)



నవతెలంగాణ-సత్తుపల్లి

దంత వైద్య చికిత్సలో సత్తుపల్లిలోని శ్రీ దాస్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల (కొండూరి క్లినిక్) మేటిగా నిలిచింది. ఈ ఆస్పత్రి డెంటల్ వైద్య ప్రత్యేక నిపుణులు డాక్టర్ రామ్‌హరీశ్ కొండూరి పట్టణంలో మంచి దంత వైద్యుడిగా పేరుగాంచారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణ ప్రతినిధితో దంత సమస్యలు- పరిష్కారం అంశంపై ముచ్చటించారు. క్వాలిటీ అడ్వాన్స్‌డ్ దంత వైద్య చికిత్సలో రామ్‌హరీశ్‌ది ప్రత్యేక స్థానంగా పట్టణంలో నిలించిదనే చెప్పాలి. రక్తస్రావం జరక్కుండా, నొప్పి రాకుండా చిగుళ్లకు సంబంధించి చికిత్స చేయడంలో ఈ డాక్టర్ దిట్ట. పళ్ల గోరుపోవడం, వేడి, చల్లని పదార్థాలు తినే క్రమంలో దంతాలు జుమ్మనడం, లాగడం, గారపట్టిన పళ్లను యధావిధిగా చేయడం లాంటి ప్రత్యేక చికిత్స శ్రీ దాస్ డెంటల్ క్లినిక్‌లో అందుబాటులో ఉంది. రోటరీ ఎండోడాంటిక్స్ ద్వారా అడ్వాన్స్‌డ్ రూట్ కెనాల్ చికిత్స, రంగు మారిన పళ్లు, దంతాలు లేని వారికి ఫిక్స్‌డ్ పింగాణిపళ్లను అమర్చడం ఈ డాక్టర్ ప్రత్యేకత. పళ్లు అరగదీయకుండా ఫిక్స్‌డ్‌గా పళ్లు అమర్చే ఇంప్లాంట్ సౌకర్యం ఈ ఆసుపత్రిలో ఉంది.

సేవలు : దంతాల శుభ్రత (క్లీనింగ్), పిప్పిపళ్లు, విరిగిన పళ్లకు సిమెంట్ పెట్టడం, పిప్పిపళ్లకు రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్, చిగుళ్ల వ్యాధులకు సర్జరీ, పళ్లు కట్టడం (ఫిక్స్‌డ్ అండ్ తీసి పెట్టుకొనేవి), ఇంప్లాంట్ వేసి పళ్లు కట్టడం, ఎత్తుపళ్లు, వంకర పళ్లను సరిచేయడం, విరిగిన, ముఖం, దవడ ఎముకలకు ప్లేటింగ్ ద్వారా సరిచేయడం, నోటిమంట, నోటిలో పుండ్లు, దుర్వాసన, నోటివాపు తదితర సమస్యలకు చికిత్స అందించడం, పంటి వ్యాధికి ఇంట్రావోరల్ ఎక్స్‌రే తీయడం, సరిగా రాని జ్ఞాన దంతాన్ని తీసివేయడం లాంటి చికిత్సలో రామ్‌హరీశ్ ఆరితేరారు.

కలుషితమైన నీరు తాగడంతోనే 'రోగాలు'

- మానసిక ఒత్తిడి, ఆందోళనతోనూ ఇబ్బందే
- సీజనల్ వ్యాధులతో ఛాతీ జబ్బులు తీవ్రతరం
- ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సత్తుపల్లి



అనేక రకాల రోగాలకు కారణం కలుషితమైన నీరు తాగడమేనని, 90శాతం వ్యాధులు నీరు కలుషితం ద్వారానే సంక్రమిస్తాయని సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. డాక్టర్స్‌డే సందర్భంగా ఆయన 'నవతెలంగాణ' ప్రతినిధితో ముచ్చటించారు. శుద్ధజలం శరీరానికి దివ్యవుషధంలా శరీరాన్ని కాపాడుతుందని ఆయన అన్నారు. ప్రతిరోజూ 5 నుంచి 6 లీటర్ల వరకు నీరు తాగడం వల్ల శరీరంలోని మలినాలన్నీ బయటకు పోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సరిగా నీరు తాగక పోయినా కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయన్నారు. ఇటీవల కాలంలో కిడ్నీల్లో రాళ్లు ఏర్పడటమనేది సర్వసాధారణం మారిందన్నారు. ఇందుకు కారణం వాళ్లు నీరు సరిగా తాగనందుకే రాళ్లు ఏర్పడటం జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. కిడ్నీల్లో ఏర్పడిన రాళ్లను తొలగించడానికి ప్రస్తుత వైద్యంలో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందన్నారు. కిడ్నీలో రాయి ఉన్న ప్రదేశాన్ని గుర్తించి తొలిగిస్తారన్నారు. లేజర్ ద్వారా కోత, కుట్లు లేకుండా మూత్ర పిండాలు, మూత్ర నాళాల్లోని రాళ్లను లిథోట్రిఫీ ద్వారా ఎలాంటి శస్త్రచికిత్స చేయకుండా హెరీల్ ద్వారా తీయడం జరుగుతుందన్నారు.

మానసిక ఒత్తిడి, ఆందోళనతో ఆరోగ్య సమస్యలు

శరీరం మానసిక ఒత్తిడికి గురైనా, ఆందోళన చెందినా రోగాలు రాకమనవని డాక్టర్ వెంకటేశ్వర్లు అంటున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మానసిక సమస్యలు ఎదురవుతాయన్నారు. ఈ రకంగా మానసిక సమస్యలకు గురైన వారు సరిగా నిద్ర పోకుండా ఉండటం, అతిగా ఆలోచించడం, ప్రాణభయం, శుభ్రత కోసం అతిగా చేతులు కడుక్కోవడం వంటి లక్షణాలు కనపడతాయన్నారు. శరీర ఒత్తిడిని తగ్గించుకోవడానికి కనీసం 8గంటల పాటు నిద్ర పోయినట్లయితే ఒత్తిడి తగ్గుతుందన్నారు. దీంతో పాటు ప్రతిరోజూ ఓ 20 నిమిషాల పాటు వ్యాయామం చేయడం, కుటుంబ సభ్యులతో ఎక్కువగా గడపడం లాంటివి చేయడం ద్వారా మానసిక, శారీరక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని డాక్టర్ వెంకటేశ్వర్లు చెప్పారు.

సీజనల్ వ్యాధులతో ఛాతీ జబ్బులు తీవ్రతరం

సీజనల్ వ్యాధులు ఛాతీ జబ్బులను తీవ్రతరం చేస్తాయని డాక్టర్ వెంకటేశ్వర్లు అంటున్నారు. సీజనల్ వ్యాధులకు కారణాలు వర్షాకాలంలో పరిసరాల్లో నీరు నిల్వలు చేరడం, ఇంటి ఆవరణలో ఉన్న పాత టైర్లు తాగి పారేసిన కొబ్బరి బోండాలు, మురుగునీటి గుంటలు దోమలకు ఆవాసంగా మారి అవి వృద్ధి చెందటానికి ఆ నీటి నిల్వలే కారణమన్నారు. దోమలతో మలేరియా, చికున్‌గున్యా, డెంగీ ఇతర ఆరోగ్య రుగ్మతల బారినపడతామని డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుతున్నామన్నారు.

శరీరంలో దంతాలదే క్రియాశీలక పాత్ర

- ఆహారం నమలడానికే కాదు- స్పష్టంగా మాట్లాడటానికి దంతాలు అవసరం
- దంతవైద్య నిపుణులు డాక్టర్ నూతులకంటి పెద్దిరాజు

నవతెలంగాణ-సత్తుపల్లి




శరీరంలో దంతాలు క్రియాశీలక పాత్ర పోషిస్తాయని, అంతేకాదు మన శరీరంలో చాలా అవసరమై భాగమని సత్తుపల్లిలోని లక్ష్మీ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల దంతవైద్య నిపుణులు డాక్టర్ నూతులకంటి పెద్దిరాజు అన్నారు. దంతాలు కేవలం నమలడానికి మాత్రమే కాదని, మనం స్పష్టంగా మాట్లాడానికి దంతాలే కారణమన్నారు. దంతాల అవసరం అంతటితో ఆగిపోదని, మన ముఖాన్ని సరైన ఆకృతిలో ఉండటానికి కారణం దంతాలేనన్నారు. చాలామంది తమ దంతాల ఆరోగ్యాన్ని పట్టించుకోరని డాక్టర్ పెద్దిరాజు అభిప్రాయపడ్డారు. తరచుగా దంత సంరక్షణను, శుభ్రతను నిర్లక్ష్యం చేస్తారన్నారు. నోరు ఆరోగ్యంగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని, అందుకు దంత రక్షణ చాల కీలకమన్నారు. మరో అద్భుతమైన విషయం ఏమిటంటే దంతాలు తల్లి గర్భంలో నుంచే శిశువుకు రావడం మొదలవుతాయన్నారు. మనం పుట్టక ముందే దంతాలు ఏర్పడతాయన్నారు. సాధారణంగా శిశువుకు దంతాలు పుట్టిన 4నెలల నుంచి 6, 12నెలల వరకు దంతాలు రావడం జరుగుతుందన్నారు. పుట్టినప్పుడు అవి కనిపించక పోయినా అప్పటికే వాటి పెరుగుదలకు గర్భంలోనే బీజం పడుతుందన్నారు. ఇంకో విషమేమిటంటే మనవ శరీరంలో అత్యంతం కఠినమైనవి పదార్థం కూడా దంతాలేనన్నారు. శరీరంలో ఇంత ప్రాముఖ్యత ఉన్న దంతాలను సంరక్షించుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని డాక్టర్ పెద్దిరాజు అంటున్నారు. ఇక తమ ఆసుపత్రి విషయానికొస్తే సత్తుపల్లిలోని జూపల్లి కంటి ఆసుపత్రి వీధిలో నిర్వహిస్తున్నామన్నారు. రక్తస్రావం జరక్కుండా, నొప్పి రాకుండా చిగుళ్లకు సంబంధించి చికిత్స చేయడం, పళ్లు గోరుపోవడం, వేడి, చల్లని పదార్థాలు తినే క్రమంలో దంతాలు జుమ్మనడం, లాగడం, గారపట్టిన పళ్లను యధావిధిగా చేయడం లాంటి ప్రత్యేక చికిత్స తమ డెంటల్ క్లినిక్‌లో అందుబాటులో ఉందన్నారు. రోటరీ ఎండోడాంటిక్స్ ద్వారా అడ్వాన్స్‌డ్ రూట్ కెనాల్ చికిత్స, రంగుమారిన పళ్లు, దంతాలు లేని వారికి ఫిక్స్‌డ్ పింగాణి పళ్లను అమర్చడం మా ప్రత్యేకతగా చెప్పుకొచ్చారు డాక్టర్ పెద్దిరాజు. పళ్లు అరగదీయకుండా ఫిక్స్‌డ్‌గా పళ్లు అమర్చే ఇంప్లాంట్ సౌకర్యం కూడా ఈ ఆసుపత్రిలో ఉందన్నారు. దంతాల శుభ్రత (క్లీనింగ్), పిప్పిపళ్లు, విరిగిన పళ్లకు సిమెంట్ పెట్టడం, పిప్పిపళ్లకు రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్, చిగుళ్ల వ్యాధులకు సర్జరీ, పళ్లు కట్టడం (ఫిక్స్‌డ్, తీసి పెట్టుకొనేవి), ఇంప్లాంట్ వేసి పళ్లు కట్టడం, ఎత్తుపళ్లు, వంకర పళ్లను సరిచేయడం, విరిగిన, ముఖం, దవడ ఎముకలకు ప్లేటింగ్ ద్వారా సరిచేయడం, నోటిమంట, నోటిలో పుండ్లు, దుర్వాసన, నోటివాపు తదితర సమస్యలకు చికిత్స అందించడం, పంటి వ్యాధికి ఇంట్రావోరల్ ఎక్స్‌రే తీయడం, సరిగా రాని జ్ఞాన దంతాన్ని తీసివేయడం లాంటి చికిత్స తమ దంత వైద్యశాలలో అందుబాటులో ఉందని దంతవైద్య నిపుణులు డాక్టర్ పెద్దిరాజు స్పష్టం చేశారు.

టెస్ట్‌లు, ఫీజులు, పత్యాలు, ఆపరేషన్లు..

అవసరంలేని సత్తుపల్లి బోసురెడ్డి కేరళ వైద్యం

నవతెలంగాణ-సత్తుపల్లి



ఇక్కడ వైద్యం చేయించుకోవాలంటే టెస్ట్‌లతో అవసరం లేదు. ఫీజు కట్టాల్సిన పనిలేదు. కడుపు మాడ్చుకుంటూ పత్యం చేయనక్కర్లేదు. ఆపరేషన్లు చేయించుకొని ఒళ్లు గుల్లచేసుకోవాల్సిన అవసరం అంతాకన్నా లేదు. ఈ వైద్యం ఎక్కడో కాదండోయ్ సత్తుపల్లిలోని బోసురెడ్డి అందిస్తున్న కేరళ వైద్యం.

ఆకులు, అలములు, కషాయాలు, మన పెరట్లో దొరికే అన్ని రకాల ఆకు కూరలు, పలు రకాల పూలచెట్ల ఆకులు, వాటి పువ్వులు ఇలా డాక్టర్ బోసురెడ్డి కేరళ వైద్యశాలకు వస్తే అనేక శరీర రుగ్మతలు, చర్మ వాధులు, జీర్ణకోశ వ్యాధులు, మలబద్ధకాలు ఇలా ఒకటేమిటి అన్ని రకాల వ్యాధులకు బోసురెడ్డి కేరళ వైద్యం పరిష్కారం చూపిస్తుందనడంలో సందోహం ఎంతమాత్రం లేదనే చెప్పాలి. డాక్టర్స్‌డే సందర్భంగా 'నవతెలంగాణ' ప్రతినిధితో బోసురెడ్డి వ్యాధులు– పరిష్కార మార్గాలు అంశంపై ముచ్చటించారు. మనకు వచ్చే ప్రతి వ్యాధికి మూలం మన భుజించే ఆహార, విహార విధానాలే కారణమంటున్నారు ప్రకృతి వైద్య నిపుణలు బోసురెడ్డి. జీర్ణ, మలమూత్ర విసర్జన వ్యవస్థ పనితీరు లోపంతో పాటు మలబద్ధకం, గ్యాస్ ట్రబుల్ కారణమని మనకు తెలియదని బోసురెడ్డి అంటున్నారు. గ్యాస్, లివర్, కిడ్నీలు, పక్షవాతం, డిస్కు, గాల్‌స్టోన్, జీర్ణమూత్ర సంబంధిత వ్యాధులకు పరిష్కారంతో పాటు 12రకాల మొలలకు బోసురెడ్డి అందిస్తున్న కేరళ వైద్యం పరిష్కారం చూపుతోంది. దగ్గు ఆయాసం, అస్తమా, అలర్జీ, చర్మ వ్యాధులు, కీళ్లు, కండరాలు, నరాల నొప్పులు చచ్చు తీపులు, వాపులు, థైరాయిడ్, మైగ్రేన్, అధిక బరువు, స్త్రీ, పురుష సంబంధిత వ్యాధులు, సైనస్, పేగు అలసర్లు, వెన్నుముక వ్యాధులతో పాటు తెలియకుండా మద్యం మాన్పించడం లాంటి చికిత్సలకు నిలయం బోసురెడ్డి కేరళ వైద్యశాల. సత్తుపల్లి బస్టాండ్ నుంచి కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్తూరులో బోసురెడ్డి కేరళ వైద్యశాలను ఏర్పాటు చేసుకున్నారు బోసురెడ్డి. గత 40యేండ్లుగా సత్తుపల్లిలో తన కేరళ వైద్యం ద్వారా అనేక రకాల మొండి వ్యాధులకు పరిష్కారం చూపుతారనే పేరును డాక్టర్ బోసురెడ్డి ఈ ప్రాంతంలో తెచ్చుకున్నారు. వైద్యం కోసం వచ్చే వారు వాళ్ల చేయించుకున్న టెస్ట్‌ల వివరాలను తీసుకురావాలని, ఏదైనా తినికూడా రావొచ్చని డాక్టర్ బోసురెడ్డి స్పష్టం చేశారు.

దోమ పుట్టకుండా -కుట్టకుండా చర్యలు తీసుకోవాలి

- ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకోవాలి..
- ప్రతి గ్రామంలోనూ మెడికల్ క్యాంపులు ఏర్పాటు...
- డాక్టర్ కిషోర్ మండల వైద్యాధికారి, కూసుమంచి

నవతెలంగాణ -కూసుమంచి



నిల్వ ఉన్న మంచినీటిలో ఏర్పడే డెంగ్యూ దోమ నుండి ఎక్కువ ప్రమాదం ఉన్నందున పరిసరాలను శుభ్రపరచు కుంటూ ఇంటి ఆవరణలో దోమలు పుట్టకుండా– కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్లి మండల వైద్యాధికారి డాక్టర్ కిషోర్ తెలిపారు. ముఖ్యంగా వారంలో రెండు రోజులు (మంగళ, శుక్రవారం) ప్రతి గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రామాలలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లు ఆయా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి ఏఎన్ఎం, ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది సర్వే నిర్వహించినప్పుడు ఇంటిలో జ్వర పీడితులు ఎవరైనా ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం అందిం చాలని దీని ద్వారా డెంగ్యూ, మలేరియా, తదితర విష జ్వరాలు వేరే వ్యక్తులకు సోకకుండా తక్షణ చర్యలు తీసుకువచ్చని అన్నారు. కేసులను వెంటనే ఆ గ్రామంలో అదుపు తీసుకురావచ్చు అని ఆయన తెలిపారు. తాగి పడేసిన కొబ్బరి బోండాలలో ఆగి ఉన్న నీరు, పాత టైర్లు నిల్వ ఉన్న నీటిని, పూల కుండీలలో వర్షపు నీటి నిల్వలను వెంటనే తొలగించాలన్నారు. లేకపోతే ఆ నీటిలో డెంగ్యూ దోమలు తయారయ్యే మనుషలను ఆ దోమ కుట్టటం ద్వారా డెంగ్యూ వ్యాధి వచ్చే అవకాశంఉందన్నారు.

జీర్ణకోశానికి క్యాన్సర్‌తో ముప్పు

- సకాలంలో గుర్తిస్తే నయం చేయొచ్చు
- హెపటైటిస్ బీ, సీ ప్రమాదకరం
- అతిశుద్ధ జలంతో నష్టమే..!
- వైద్యానికి ప్రభుత్వ బడ్జెట్ పెంచాలి..
- జనత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు చీకటి భారవి, ఎంబీబీఎస్, ఎండీ, డీఎం (గ్యాస్ట్రో), డాక్టర్ కె.మాధవి, ఎంబీబీఎస్, డీఎన్‌బీ, డీజీవో (గైనకాలజిస్టు)

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

జీర్ణకోశానికి సంబంధించి రకరకాల క్యాన్సర్‌లు ఇటీవల ఎక్కువగా వస్తున్నాయి... ఆహారనాళం, గాల్‌బ్లాడర్, చిన్నపేగు క్యాన్సర్‌స్‌ను సకాలంలో గుర్తిస్తే నయం చేయవచ్చని ఖమ్మంలోని జనత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, ప్రముఖ గ్యాస్ట్రో స్పెషలిస్టు చీకటి భారవి పేర్కొన్నారు. డాక్టర్స్‌డే సందర్భంగా 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా ముచ్చటించారు. వివరాలు భారవి మాటల్లోనే...

జీర్ణాశయ క్యాన్సర్‌లు...

మౌత్ క్యాన్సర్ మొదలు ఆహారనాళం, చిన్నపేగు, పెద్దపేగు, లివర్, గాల్‌బ్లాడర్‌కు సంబంధించిన క్యాన్సర్‌లు ఇటీవల అధికంగా వస్తున్నాయి. వీటిని త్వరగా గుర్తించి వైద్యం చేస్తే నియంత్రించవచ్చు. ఎండోస్కోపీ, కొలనోస్కోపీ ద్వారా ఈ రకమైన క్యాన్సర్‌లను గుర్తించవచ్చు. ఆకలి మందగించటం, మింగడానికి ఇబ్బందిగా ఉండటం, ముద్ద గొంతు దిగకపోవడం, కొద్దిగా తిన్నా కడుపు నిండినట్టు ఉండటం, కడుపులో పదేపదే నొప్పి రావడం, తక్కువ సమయంలోనే ఎక్కువ బరువును కోల్పోవడం అంటే నెలలో ఐదారు కేజీలు తగ్గడం, ఆరునెలల్లో పది కేజీల బరువు క్షీణించడం, మోషన్‌లో బ్లడ్ రావడం, పదేపదే విరేచనాలు కావడం, మలబద్ధకం వంటి లక్షణాలు ఉంటే దీనికి సంబంధించిన తగిన పరీక్షలు చేయించుకోవాలి.





జీర్ణవ్యవస్థలో తలెత్తే సమస్యలు...

జీర్ణవ్యవస్థలో లివర్, గాల్‌బ్లాడర్, ప్యాంక్రియాస్ గ్రంథి, జీర్ణకోశ వ్యవస్థ (నోటి నుంచి కడుపు వరకు)లో ప్రధానమైనవి. లీవర్‌కు ప్రధానంగా కామెర్ల సమస్య ఉంటుంది. కలుషిత నీరు తాగడం వల్ల హెపటైటిస్ 'ఏ', హెపటైటిస్ 'ఈ' వస్తాయి. హెపటైటిస్ బీ, సీకామెర్లు రక్తం ద్వారా సంభవిస్తాయి. ఇది అత్యంత ప్రమాదకరం. నిడిల్స్ ద్వారా, రక్తం ఒకరి నుంచి ఒకరికి సంక్రమించడం వల్ల వైరస్ కూడా ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుంది. హెపటైటిస్- బీకి చిన్నవయస్సులోనే వ్యాక్సిన్ వేయించుకోవాలి. ఒకవేళ పెద్దవారికి సోకినా వ్యాక్సిన్ వేయాలి.

అతిశుద్ధ...కలుషితం జలం శ్రేయస్కరం కాదు..

కలుషిత నీరు తాగడం ద్వారా లివర్‌కు హెపటైటిస్ ఏ, హెపటైటిస్ ఈ కామెర్లు వస్తాయి. మినరల్ వాటర్ అన్నీ మంచిది కాదు..వీటి ద్వారా లాభం కన్నా నష్టమే ఎక్కువ. ఇప్పుడు వస్తున్న అతిశుద్ధ జలంతోనూ నష్టమే. మానవ శరీరానికి అందాల్సిన లవణాలు కొన్నింటిని కోల్పోతాం. ఆక్వాగార్డు వాటర్ ఒకింత శ్రేయస్కరం. నీటిని కాచి వడబోసి చల్లారక తాగితే ఆరోగ్యానికి మేలు. సీజన్ మారుతున్న సమయంలో వచ్చే జబ్బులు టైఫాయిడ్, కలర, డైయేరియా వంటి వాటిని కాచి చల్లార్చిన నీటితో నియంత్రించవచ్చు.

వైద్యంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు...

ప్రభుత్వం వైద్యానికి తగిన నిధులు కేటాయించట్లేదు. ప్రభుత్వమే వైద్యావసరాలు తీర్చేలా ఉండాలి. ఇప్పటికీ ప్రభుత్వం కేవలం 30-40% ప్రజానీకం మాత్రమే ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటున్నారు. ఈ పరిస్థితి మెరుగుపడాలి. ప్రభుత్వ ఆధీనంలోనే వైద్యం లభించాలి. దీనికి తగినట్టుగా బడ్జెట్ రూపొందించాలి.

తేలికపాటి వ్యాయామం శ్రేయస్కరం



- అధిక ఎక్సర్‌సైజ్‌లతో ముప్పే..
- పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత
- వర్షాకాలంలో జాగ్రత్తగా వాహనాలు నడపాలి..
- ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు మహేంద్రకుమార్


నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

అధిక వ్యాయామం అంతమంచిది కాదని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు కొలికొండ మహేంద్రకుమార్ పేర్కొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. " హెవీ ఎక్సర్‌సైజులు ఎముకలతో పాటు కండరాలకు ముప్పు తెస్తాయి. కండరాలు బలహీనపడటం, ఎముకల్లో సత్తువ తగ్గిపోవడం కనిపిస్తుంది. కరోనా సెకండ్ వేవ్ ప్రారంభ సమయం నుంచి ఇప్పటి వరకు ఇలాంటి కేసులు చాలానే వస్తున్నాయి. ప్రతి ఒక్కరూ విపత్కర పరిస్థితిని అధిగమించి తేలికపాటి వ్యాయామం చేయడం అలవర్చుకోవాలి. హెవీ ఎక్సర్‌సైజ్‌లు చేయకుండా వాకింగ్, జాగింగ్ లాంటివి చేస్తే మంచిది. ప్రస్తుత వర్షాకాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తుంటాయి. కాబట్టి వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహించాలి. ఈ సమాజంలో మనిషి మనుగడ సాధించాలంటే విద్య తప్పనిసరి, నిత్యం ఒత్తిళ్ల జీవితంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే వైద్యం కూడా అంతే అవసరం. అత్యంత ప్రాధాన్యమైన విద్యా, వైద్యాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఫలితంగా ఇవి ప్రభుత్వ పరిధిలో నుంచి తొలగిపోయి పూర్తిగా ప్రైవేట్ చేతుల్లో చేరాయి. ఈ రెండు రంగాల్లో ప్రైవేట్ వ్యక్తుల అజామాయిషీ పెరిగి వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన విద్యా, వైద్యరంగాలపై ప్రైవేట్ వ్యక్తుల పెత్తనాన్ని అరికట్టకపోగా...ప్రోత్సహిస్తుండటం వల్ల సాధారణ, మధ్యతరగతి ప్రజలకు అందే పరిస్థితి లేకుండాపోయాయి. ప్రజలే తమ ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిత్యం వ్యాయామం చేయడం, మంచి ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యపరిరక్షణ సాధ్యమవుతుంది. పరిసరాల అపరిశుభ్రత, ప్రమాదాలు సంభవించినప్పుడు సాధారణ ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలంటే హెల్త్ ఇన్సూరెన్స్ ఒక్కటే మార్గం."

ఇక్కడ వైద్యం..ఎంతో 'సురక్షిత'ం

- ఖమ్మంలో అతిపెద్ద ట్రామా కేర్ సెంటర్
- సురక్ష హాస్పిటల్‌లో అన్ని రకాల సర్జరీల నిపుణులు
- మోకాళ్ల మార్పిడి స్పెషలిస్టు, సర్జికల్ రుమటాలజిస్టు, పీడియాట్రిక్ ఆర్థోపెడిక్స్

నిపుణులు డాక్టర్ వరుణ్ తక్కళ్ళపల్లి



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఒకప్పుడు ముంబయి, హైదరాబాద్ వంటి పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్న పెల్విఎస్టాబ్లర్ సర్జరీని ఖమ్మం జిల్లా కేంద్రానికి అందుబాటులోకి తీసుకొచ్చింది శ్రీవేద హెల్త్‌కేర్ సురక్ష హాస్పిటల్. మల్టీస్పెషాలిటీ, ఎమర్జెన్సీ, అతిపెద్ద ట్రామా కేర్ సెంటర్‌గా జిల్లాలోనే ఇది ఘనతికెక్కింది. సురక్ష హాస్పిటల్ ప్రత్యేకతలు, ఇక్కడ లభిస్తున్న వైద్య సేవల గురించి మోకాళ్ల మార్పిడి స్పెషలిస్టు, సర్జికల్ రుమటాలజిస్టు, పిడియాట్రిక్ ఆర్థోపెడిక్స్ నిపుణులు వరుణ్ తక్కళ్లపల్లి 'డాక్టర్స్ డే' సందర్భంగా ప్రత్యేకంగా వివరించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

సురక్ష హాస్పిటల్ ప్రత్యేకతలు...

సురక్ష హాస్పిటల్ స్థాపనకు ముందు స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వేర్వేరుగా ఉండేవి. ఓ ఎండీ, ఓ ఎంఎస్ మాత్రమే ఉండేవారు. ఆ తర్వాత హయ్యర్ ట్రీట్‌మెంట్‌కు రిఫర్ చేసుకోవాల్సి వచ్చేది. ఎంసీహెచ్, డీఎం వరకు వెళ్లాల్సి వచ్చేది. కాబట్టి సురక్షలో మేము స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీలను ఒకేచోట చేర్చాం. జనరల్ డిపార్టుమెంట్లు జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, గైనకాలజిస్టు, స్పెషాలిటీ డిపార్టుమెంట్లు న్యూరాలజీ, న్యూరోసర్జరీ, యూ రాలజీ ఇవన్నీ ఒకేచోట చేర్చాం. ఒకసారి పేషెంట్ సురక్షకు వస్తే వివిధ పరీక్షల కోసం బయటకు వెళ్లాల్సిన పనిలేకుండా అన్ని రకాల డయాగ్నస్టిక్ సర్వీసెస్ అం దిస్తున్నాం. ఒక ఎంఆర్ఐ స్కాన్ మినహా ల్యాబ్, ఆల్ట్రాసౌండ్ స్కాన్, ఎక్స్‌రే సౌకర్యాలున్నాయి. క్లిష్టమైన పేషెంట్స్ వస్తే అందరు డాక్టర్లు ఒకేచోట ఉండటం వల్ల చర్చించుకుని చికిత్స చేస్తాం.

సురక్ష ఆర్థో ప్రత్యేకతలు...

సురక్షలో టోటల్ ఆర్థో కేర్ ఇస్తున్నాం. ఆర్థోపెడిక్‌లో చాలా భాగాలుంటాయి. ఒకటి కీళ్లమార్పిడి, యాక్సిడెంట్ జరిగి చేతులు, కాళ్లు విరిగితే అదొక విభాగం, పెల్వి ఎస్టాబ్లర్ సర్జరీ (నడుం దగ్గర ఎముకలు విరి గినప్పుడు దాని సమీపంలో ఉండే అవయవాలు దెబ్బ తినకుండా చేసే చికిత్స), కీళ్లవాతం (రుమటాలజిస్టు), స్పైన్ ఇవి ఐదు ఒకేచోట ఉండటాన్ని టోటల్ ఆర్థోపెడిక్ కేర్ అంటాం. ఆర్థోపెడిక్‌లో ఏమి చేసినా ఆ తర్వాత ఫిజియోథెరఫీ అనేది కీలకం. మా హాస్పిటల్‌లోనే స్వాగత్ అనే ఫిజియోథెరపిస్టు సైతం అం దుబాటులో ఉ న్నారు.

కీళ్లమార్పిడిలో అడ్వాన్సెస్...

ఒకప్పుడు కీళ్ల మార్పిడి అనేది అరుదైన సర్జరీ. కానీ ఇప్పుడు సాంకేతికత వృద్ధి చెందడం, నిపుణులు ఎక్కు వవడంతో హైద రాబాద్, ముంబయికే కాకుండా ఇప్పుడు చాలా చోట్ల కీళ్లమార్పిడి చేస్తున్నారు. కీళ్లమార్పిడి మొదట్లో సిమెంటెడ్ ఫిక్సేషన్ చేసేవారు. క్రూసియల్ రిటైనింగ్ (సీఆర్ నీ), మొబైల్ బేరింగ్ (ఎంబీ నీ) ఇప్పుడు కొత్తగా వచ్చాయి. ఇప్పుడు అత్యంత కొత్త విధానం అందుబాటులోకి వచ్చింది అదే సిమెంట్ లెస్ నీ ప్లేస్‌మెంట్. ఇక తొంటి మార్పిడి విషయానికొస్తే ఒకప్పుడు ప్రొసిసిస్‌లు మార్చేవారు. ఆ తర్వాతఅందుబాటులోకి వచ్చిన సిమెంటెడ్ హిప్ రీప్లేస్‌మెంటెడ్, అన్ సిమెంటెడ్ హిప్ రీప్లేస్‌మెంటెడ్ చికిత్సలు కూడా సురక్షలో చేస్తున్నాం. ఒకసారి రీప్లేస్‌మెంట్ అయ్యాక 15 ఏళ్ల తర్వాత అరిగినా రివిజన్ హిప్ రీప్లేస్‌మెంట్ చేస్తున్నాం. ఈ విధానంలో కప్‌కేజ్ సిస్టం, కేజీ కప్ సిస్టం రెండింటినీ ఉపయోగించి పేషెంట్‌ను త్వరగా నడిపించగలుగుతున్నాం.

పెల్విఎస్టాబ్లర్ సర్జరీ...

ఆర్థోపెడిక్స్‌లో అత్యంత క్లిష్టమైన సర్జరీ విభాగం పెల్విఎస్టాబ్లర్ సర్జరీ. రోడ్డుప్రమాదాల వంటివి చోటుచేసుకున్నప్పుడు పేషెంట్ నడుం మీదుగా లారీ, ట్రాక్టర్లు, బస్సుల వంటివి వెళ్తుంటాయి. ఈ క్రమంలో నడుంలో ఉన్న ఎముకలన్నీ విరిగిపోతాయి. ఆ నడుంలో ఉన్న ఎముకలనే పెల్విఎస్టాబ్లర్ అంటాం. వెన్నుపూస నుంచి నడుంకు సపోర్టు ఇచ్చేది పెల్వి, నడుం నుంచి కాళ్లకు సపోర్టు ఇచ్చేది ఎస్టాబ్లం. పెల్విఎస్టాబ్లం సర్జరీ ఎందుకు క్లిష్టమంటే పెల్విఎస్టాబ్లంలోనే మూత్రసంచివి, గర్భసంచి, మలం పైపు వంటివి ఉంటాయి. ఈ సర్జరీ చేసేందుకు యూ రాలజిస్టు, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్ సర్జరీ నిపుణులు ఉన్నారు.

సురక్షలో ఎన్నో ప్రత్యేకతలు..

సురక్ష హాస్పిటల్‌లో ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, న్యూరో సర్జరీ, యూరాలజీ, సైకియాట్రీ, రేడియాలజీ, ఫిజియోథెరఫీ, కార్డియాలజీ, క్రిటికల్ కేర్ సౌకర్యాలు సురక్షలో అందుబాటులో ఉన్నాయి.

సురక్ష ధ్యేయం...

పేషెంట్ ఒక్కసారి హాస్పిటల్‌కు వస్తే అన్నిరకాల సదుపాయాలు ఇక్కడే కల్పించాలనేది మా హాస్పిటల్ ధ్యేయం. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలో అతిపెద్ద ట్రామాసెంటర్ కావాలనేది మా ఆకాంక్ష.

వర్షాకాలంలో పాములతో జాగ్రత్త

- కాటు వేస్తే భయాందోళన వద్దు
- విషానికి విరుగుడు ఇస్తే సరిపోతుంది..
- గంటలోపు ఆస్పత్రికి వస్తే ప్రాణాలు 'సురక్షితం'
- సురక్ష హాస్పిటల్ వైద్యులు రుద్ర గౌతమ్

నరేష్, ఎంబీబీఎస్, ఎండీ (జనరల్ మెడిసిన్)



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

వర్షాకాలంలో పాములు ఎక్కువగా సంచరిస్తుంటాయి..ఇటువంటి సమయంలో రైతులు, వ్యవసాయ కూలీలు, ఇతరత్ర వర్కర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సురక్ష ట్రామా అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ రుద్ర గౌతమ్ నరేష్ పేర్కొన్నారు. పాము కాటు వేస్తే ఎలాంటి భయాందోళనవసరం లేదని సకాలంలో విషానికి విరుగుడు ఇస్తే సరిపోతుందన్నారు. ఇప్పటికీ తాను 500కు పైగా పాముకాటు కేసులకు సక్సెస్‌ఫుల్‌గా వైద్యం చేశామన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా పాముకాటుకు సంబంధించిన జాగ్రత్తలు, వైద్యంపై 'నవతెలంగాణ'తో మాట్లాడారు. పాముకాట్లు రెండు రకాలని చెప్పారు. వీటిలో ఒకటి రక్తానికి, మరొకటి నరాలకు సంబంధించిందన్నారు. రక్తపింజర వంటి పాములు రక్తానికి సంబంధించినవి అన్నారు. ఇవి కాటు వేసినప్పుడు రక్తం గడ్డ కడుతుందని, నరాలు చిట్లుతాయని తెలిపారు. శరీర భాగాల నుంచి బ్లీడింగ్ అవుతుందన్నారు. రెండో రకం నరాలపై ప్రభావం చూపే పాముకాటు విషయానికొస్తే తాచుపాము, కట్లపాము వంటివి కాటువేసినప్పుడు సకాలంలో వైద్యం అందకపోతే కనురెప్పలు ఉబ్బడం, పక్షవాతం లాగా వచ్చి ప్రాణాపాయ స్థితికి మనిషి చేరుకుంటాడని వివరించారు. పాము ఏదైనా కాటు వేసిన 15 నిమిషాల్లో స్థానిక పీహెచ్‌సీలకు వెళ్లి ప్రాథమిక వైద్యం తీసుకుని గంటలోపు తమ వద్దకు వస్తే ప్రాణాపాయం నుంచి బయటపడవేస్తామని తెలిపారు. విరుగుడు ఇంజక్షన్లు ఇవ్వడం, కాటు వేసిన చోట శుభ్రం చేయడం, ఆక్సీజన్ పెట్టడం వంటి వైద్యం అందించాలన్నారు. కాటు వేసిన చోట చీము పట్టే అవకాశం ఉందన్నారు. దీనికి ట్రీట్‌మెంట్ ఇస్తామని..పాము కాటు ప్రభావం పది రోజుల వరకు ఉంటుందన్నారు. వర్షాకాలంలో రాళ్లు, పొదలు, మట్టి పనులు చేసేవారు మోకాళ్ల కిందివరకు ఉండే దుస్తులు, లేదంటే షు ధరించాలన్నారు. చేతులకు కచ్చితంగా గ్లౌస్ వేసుకోవాలన్నారు. తగు జాగ్రత్తలు తీసుకోనప్పుడే ప్రాణాపాయం పొంచివుంటుందని హెచ్చరించారు.

వైద్యపరీక్షలకు పెట్టింది పేరు శ్రీ దివ్య డయాగ్నస్టిక్

- అందుబాటులో అత్యాధునిక సౌకర్యాలు
- హెల్త్‌కార్డ్స్‌పై 30శాతం రాయితీ
- ప్రముఖ పెథాలజిస్టు డాక్టర్ వాసుదేవ్



నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ప్రముఖ పెథాలజిస్టు డాక్టర్ వాసుదేవ్ పర్యవేక్షణలో గత 15 ఏళ్లుగా ఖమ్మంలో నిర్వహిస్తున్న శ్రీ దివ్య డయాగ్నస్టిక్ సెంటర్ అత్యాధునిక సౌకర్యాలతో ముందుకెళ్తోంది. అనేక సౌకర్యాలు ఈ డయాగ్నస్టిక్ సెంటర్‌లో లభిస్తున్నాయి. డాక్టర్స్ డే సందర్భంగా శ్రీ దివ్య డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వహణపై డాక్టర్ వాసుదేవ్ 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే..." అత్యాధునిక పరికరాలతో మైక్రోబయాలజీ, పెథాలజీ, హెమటాలజీ, బయోకెమిస్ట్రీ పరీక్షలు శ్రీ దివ్య డయాగ్నస్టిక్ సెంటర్లో చేస్తున్నాం. అల్ట్రాసౌండ్ స్కానింగ్, సిటీ స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్, రొటీన్ ఎక్స్‌రే, ఓపీజీ ఎక్స్‌రే సౌకర్యాలు కూడా కలవు. క్వాలిఫైడ్ ఫెథాలజిస్టు, రేడియాలజిస్టులతో గత 15 సంవత్సరాలుగా నిర్వహించబడుతున్న సంస్థ. ప్రత్యేకంగా హెల్త్ కార్డు సౌకర్యం ఉంది. హెల్త్‌కార్డు ఉండే 30% రాయితీ లభిస్తుంది. హెల్త్ ప్రొఫైల్స్ 40-50% డిస్కౌంట్ ఇస్తున్నాం."

రక్తం చిక్కబడితే గుండెకు చేటు

- అక్షర గుండె ఆస్పత్రి వైద్యులు, ప్రముఖ కార్డియాలజిస్టు ఆళనే ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ- ఖమ్మంప్రాంతీయ ప్రతినిధి

రక్తం చిక్కబడితే గుండెపోటుకు దారి తీస్తుందని అక్షర గుండె ఆస్పత్రి డాక్టర్ ఆళనే ప్రవీణ్‌కుమార్ అన్నారు. 'డాక్టర్స్ డే' సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. సాధారణంగా రక్తం పలుచగా ఉంటేనే రక్తనాళాల ద్వారా గుండెకు సజావుగా సరఫరా అవుతుందన్నారు. నాళాలు బ్లాక్ కాకుండా ఉంటాయన్నారు. రక్తం ఉండాల్సిన దానికంటే కాస్త చిక్కబడినా రక్తపోటు అత్యంత వేగంగా పెరుగుతుందన్నారు. గుండెకు చేటు తెచ్చి పెడుతుందన్నారు. ఎప్పటికప్పుడు ఈసీజీ, టూడీ ఎకో పరీక్షలు చేయించుకోవాలన్నారు. మధుమేహం ఉన్నవారు మరింత జాగ్రత్త వహించాలన్నారు. కనీసం సంవత్సరానికి ఓ సారి వైద్య పరీక్షలు చేయించుకుంటే మంచిదని సూచించారు.

నిల్వ పదార్థాలతో జబ్బులు

- వర్షాకాలంలో డయేరియా వ్యాప్తి
- దోమల నియంత్రణ చర్యలు తీసుకోవాలి..
- గ్రామీణ వైద్యుడు సుబ్బారావు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

సీజన్ ఏదైనా నిల్వ ఉండే పదార్థాలతో ఎప్పటికీ ముప్పేనని గ్రామీణ వైద్యుడు సుబ్బారావు హెచ్చరించారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. " నిల్వ ఉన్న ఆహారాన్ని అస్సలు తీసుకోకూడదు. మరీ ముఖ్యంగా వర్షాకాలంలో నిల్వ ఉంచిన మాంసం వల్ల చాలా ప్రమాదం ఉంటుంది. నిల్వ పదార్థాలతో వాంతులు, విరేచనాలు అయ్యే ప్రమాదం ఉంది. ఒక్కోసారి ప్రాణాల మీదకు కూడా రావచ్చు. వానకాలంలో పొంచివుండే అతిపెద్ద సమస్య దోమల ఉత్పత్తి. దోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా తదితర జ్వరాలు వస్తాయి. ఇంటి సమీప ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. అలా ఉంటే లార్వ చేరి దోమలు వ్యాప్తి చెందుతాయి. దోమకాటుకు గురి కాకుండా దోమ తెరలు, మార్కెట్లో దొరికే మస్కిటో కాయిల్స్ వంటివి వాడాలి. వర్షాకాలంలో డయేరియా ప్రబలే అవకాశం ఉంది. తినే ఆహారం, తిరిగే పరిసరాలు శుభ్రంగా ఉంటే ఈ ప్రమాదం నుంచి బయటపడవచ్చు. వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించే పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. సీ విటమిన్ ఉండే పండ్లు బత్తాయి, ద్రాక్ష, నిమ్మకాయ వంటి వాటికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి."

రోగ నిర్ధారణలో రేడియాలజీ కీలకం

- స్నేహా డయాగ్నస్టిక్ సెంటర్
- సీనియర్ రేడియాలజిస్టు డా॥ అనిల్‌కుమార్, సీనియర్ పెథాలజిస్టు డా॥ లతీఫ్

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రోగ నిర్ధారణలో రేడియాలజీ అత్యంత కీలకమని ఖమ్మంలోని స్నేహా డయాగ్నస్టిక్ సెంటర్ సీనియర్ రేడియాలజిస్టు డా॥ అనిల్‌కుమార్, సీనియర్ పెథాలజిస్టు డా॥ లతీఫ్ స్పష్టం చేశారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. గత 35 ఏళ్లుగా రేడియాలజీ, పెథాలజీ విభాగంలో ఖమ్మంలో స్నేహ డయాగ్నస్టిక్ సెంటర్ సేవలందిస్తున్నట్లు చెప్పారు. అత్యాధునిక వైద్య పరీక్ష పరికరాలతో ఖమ్మం ప్రజలకు చేరువైనట్లు పేర్కొన్నారు. రేడియాలజీ విభాగంలో రోగ నిర్ధారణ అత్యంత సూక్ష్మంగా గుర్తించే 2డీ, 3డీ, 4డీ స్కానింగ్ మెషిన్‌లను అందుబాటులోకి తెచ్చామన్నారు. మారుతున్న వైద్య అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలను ప్రజలకు అందుబాటులోకి తేవడంలో స్నేహ డయాగ్నస్టిక్ ముందుంటుందన్నారు. ముఖ్యంగా రోగ నిర్ధారణ, ఫెర్టిలిటీ సమస్యకు రేడియాలజీ అత్యంత కీలకమని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నిరంతరం క్వాలిటీ వైద్యం అందిస్తున్నామన్నారు. రోగ నిర్ధారణ పరీక్షల కోసం 9246313646, 7875963433 నెంబర్లను సంప్రదించాల్సిందిగా సూచించారు.

మేటి డెంటిస్ట్స్ 'నాగుబండి'

- క్వాలిటీ, అడ్వాన్స్డ్ దంతవైద్యానికి చిరునామా
- 0% వడ్డీతో ఈఎంఐ సౌకర్యం
- డాక్టర్లు నాగుబండి కిరణ్‌కుమార్, మాధవి



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

అధునాతన దంతవైద్యంలో మేటిగా నాగుబండి లేజర్ అండ్ ఇంప్లాంట్ మల్టీ స్పెషాలిటీ దంతవైద్యశాల నిలుస్తుందని చిగుళ్ల, కృత్రిమ దంత వైద్యనిపుణులు నాగుబండి కిరణ్‌కుమార్, మాధవి పేర్కొన్నారు. పక్క దంతాల సపోర్టు లేకుండా...అరగదీయకుండా ఫిక్స్‌డ్ దంతాలు మూడురోజుల్లో అమర్చుతామని తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. అన్ని దంత చికిత్సలపై 0% వడ్డీతో సులభ వాయిదా పద్ధతుల్లో ఈఎంఐ సౌకర్యం ఉన్నట్లు పేర్కొన్నారు. పోలీస్, ఎక్సైజ్ శాఖల ఉద్యోగులకు ఆరోగ్య భద్రత ద్వారా ఉచిత దంత వైద్యం అందిస్తామన్నారు. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఈహెచ్‌ఎస్ ఉచిత వైద్యం చేసి బిల్ రీయింబర్‌మెంట్ ఇస్తామన్నారు.

చికిత్స ప్రత్యేకతలు...

క్వాలిటీ, అడ్వాన్స్డ్ దంతవైద్యానికి నాగుబండి హాస్పిటల్ చిరునామాగా నిలుస్తుందన్నారు. ఏవిధమైన నొప్పి, ఇంజక్షన్స్, రక్తస్రావం లేకుండా చిగుళ్లకు సంబంధించిన ట్రీట్‌మెంట్ చేస్తామన్నారు. పళ్లు గోరు పోవడం, వేడి, చల్లని పదార్థాలు తిన్నప్పుడు దంతాలు లాగడం, నలుపు కలర్ చిగుర్లను పింక్ కలర్‌లోకి మార్చడం వంటి లేజర్ ట్రీట్‌మెంట్ సౌకర్యం హాస్పిటల్‌కు ఉందన్నారు. పుచ్చిన పళ్లను తీసివేయకుండా రోటరీ ఎండోడాంటిక్స్ ద్వారా అడ్వాన్స్ రూట్‌కెనాల్ చికిత్స, రంగుమారిన పళ్లు, దంతాలు లేనివారికి ఫిక్స్‌డ్ పింగాణి పళ్లు అమర్చడం తమ హాస్పిటల్ ప్రత్యేకతగా పేర్కొన్నారు. పళ్ల అరగదీయకుండా ఫిక్స్‌డ్‌గా పళ్లు అమర్చే ఇంప్లాంట్స్ సౌకర్యం కలదని తెలిపారు. పళ్ల మీద ఫ్యాషన్ టూత్ డైమండ్స్, పళ్ల అందం కోసం స్మైల్ డిజైనింగ్, సెరామిక్ వినీర్స్, టీత్ ఎలైన్‌మెంట్‌లో భాగంగా మెటల్ బ్రేసెస్, టూత్ కలర్డ్ బ్రేసెస్, లింగ్వల్ బ్రేసెస్, ఇన్విజిలైన్ బ్రేసెస్ అమర్చబడుననని వివరించారు. హాస్పిటల్ మెయిన్ బ్రాంచి తిరుమల థియేటర్ సమీపంలో ఉండగా నూతన బ్రాంచీ కొత్తబస్టాండ్ పక్కన సీపీఐ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అనుదినం... జనస్వరం Advt Spl. Feature నవతెలంగాణ ప్రత్యేక అనుబంధం | 01 సోమవారం, జూలై 2024

ప్రజాశ్రేయస్సే యల'మంచి'లీ పాలీ క్లీనిక్ లక్ష్యం

- డాక్టర్ వై.రాధాకృష్ణమూర్తి పేరుతో ప్రతినెలా వైద్య శిబిరం
- రూ.100కే రూ.3000 పైగా విలువైన మందులు
- చైతన్యం నింపేలా వైఆర్‌కే పేరిట సెమినార్లు
- సేవా దృక్పథాన్ని చాటుతున్న డాక్టర్లు రామకోటేశ్వరరావు, రవీంద్రనాథ్, నాగమణి, రమాదేవి






నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం కిన్నెరసాని థియేటర్ అప్‌లోని డాక్టర్ రాధాకృష్ణమూర్తి యలమంచిలి పాలి క్లీనిక్ సరసమైన ఫీజులతో సుదీర్ఘకాలంగా వైద్యసేవలందిస్తోంది. డాక్టర్ రామకోటేశ్వరరావు, ఎంబీబీఎస్, డీవో (ఆప్తమాలజిస్టు), డాక్టర్ వై.నాగమణి, ఎంబీబీఎస్, డీ సీహెచ్ (పిడియాట్రిక్స్), డాక్టర్ వై.రమాదేవి ఎంబీబీఎస్, ఎండీ, డీజీవో (గైనకాలజిస్టు), డాక్టర్ వై. రవీంద్రనాథ్, ఎంబీబీఎస్, ఎంఎస్ (జనరల్ సర్జన్)లు వ్యాపార దృక్పథంతో కాకుండా ప్రజా శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యం ఇస్తూ వైద్య సేవలందిస్తున్నారు. రాజ్యసభ మాజీ ఎంపీ డాక్టర్ యలమంచిలి రాధాకృష్ణమూర్తి పేరిట స్థాపించిన ఈ హాస్పిటల్ ఆయన ఏ ఆశయంతోనైతే దీనిని నెలకొల్పారో దానిని నెరవేర్చడంలో ఆయన వారసులు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని చెబుతుంటారు. పూర్తి శాస్త్రీయ దృక్పథంతో ఆస్పత్రిని ముందుకు తీసుకెళ్తున్నారు.

డాక్టర్ వైఆర్‌కే నెలనెలా వైద్యశిబిరం..

డాక్టర్ వైఆర్‌కే నెలనెలా వైద్యశిబిరం పేరిట ప్రతి రెండో శనివారం గుమస్తాల సంఘం భవనంలో హెల్త్ క్యాంప్‌ను కూడా నిర్వహిస్తుండటం గమనార్హం. యర్రా శ్రీకాంత్, బండారు రమేష్, యాదాల చార్లెస్ సహకారంతో ఇప్పటి వరకు 52 వారాలకు పైగా వైద్య శిబిరాలు నిర్వహించారు. ఇప్పటి వరకు దాదాపు 5వేల మంది ఈ వైద్యశిబిరం ద్వారా వైద్యసేవలు, మందులు పొందారు. దాదాపు రూ.5 లక్షలకు పైగా ఈ విద్యశిబిరం నిర్వహణకు ఖర్చు చేశారు. హెల్త్ క్యాంప్‌లతో పాటు సెమినార్లు కూడా నిర్వహిస్తున్నారు. మూడు సంవత్సరాలకు పైగా ఈ వైద్యశిబిరం నిర్విరామంగా కొనసాగుతోంది.

వైఆర్‌కే వర్ధంతి సందర్భంగా సెమినార్లు..

19 అక్టోబర్‌న డాక్టర్ వైఆర్‌కే వర్ధంతి సందర్భంగా సెమినార్లు నిర్వ హిస్తారు. వీటికి పలువురు చీఫ్ గెస్టులను ఆహ్వా నించడం ఆన వాయితీగా వస్తోంది. ఈ మెడికల్ క్యాంప్‌తో పాటు సెమినార్లకు వైఆర్‌కే కుటుంబంలోని వైద్యులతో పాటు డాక్టర్లు చీకటి భారవి, ఏ. ప్రవీణ్‌కుమార్, కొల్లు అనుదీప్, పి.సుబ్బారావు, కేవీ భాస్కర్‌రావు, పి.వెంకటేశ్వర్లు తదితరులు సైతం సహకరిస్తున్నారు. మొత్తమ్మీద ఈ వైద్య శిబిరం మూలంగా ఎందరో పేద ప్రజలకు లబ్ధి చేకూరుతోంది. రూ.3వేల వరకు విలువ చేసే దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన మందులు కేవలం రూ.100కే లభిస్తుండటం గమనార్హం. యలమంచిలి పాలీ క్లీనిక్‌లోనూ ఫీజుల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వంటివి ఏమాత్రం ఉండవు. సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే ఫీజులతో ఇక్కడ వైద్య సేవలందిస్తుండటం గమనార్హం.

స్వల్ప ఫీజుతో చక్కని వైద్యం ఖమ్మం 'న్యూలైఫ్'

- కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు
- ఎమర్జెన్సీ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ రామకృష్ణ



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

స్వల్ప ఫీజుతో కార్పొరేట్ స్థాయి వైద్యం 'న్యూలైఫ్' హాస్పిటల్‌లో లభిస్తుందని ఆస్పత్రి వైద్యులు టి. రామకృష్ణ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల ప్రజలు కార్పొరేట్ స్థాయి వైద్యం ఖమ్మంలోని న్యూలైఫ్ ఎమర్జెన్సీ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో లభిస్తుందన్నారు. నగరంలోని నిజాంపేటలో తిరుమల థియేటర్ పక్కన ఉన్న న్యూలైఫ్ హాస్పిటల్‌లో పాలిట్రామా, ఆర్థోపెడిక్, క్రిటికల్ కేర్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పల్మానాలజీ విభాగాలలో వైద్యసేవలు లభిస్తున్నాయన్నారు. సాధారణ ప్రజలకు సైతం అందుబాటులో ఉండే ఫీజులతో వైద్యసేవలందిస్తున్నట్లు తెలిపారు. తమ ఆస్పత్రిలో ఎంప్లాయిస్ హెల్త్ స్కీం, జర్నలిస్టు హెల్త్ స్కీం, పోలీసు ఆరోగ్య భద్రత వైద్యసేవలు ఉచితంగా లభిస్తాయని తెలిపారు. అత్యవసర సమయంలో 8008007716 నంబర్‌కు ఫోన్ చేయాల్సిందిగా సూచించారు.

పిల్లల ఆరోగ్యం జాగ్రత్త

- వర్షాకాలంలో వైరల్ ఫీవర్స్‌తో ముప్పు
- ఫ్లూ బారిన పడితే శ్వాస కోశ ఇబ్బందులు
- అంకుర స్త్రీ, పిల్లల ఆస్పత్రి సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ చల్లగుండ్ల రాకేశ్

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

వేసవి వేడి నుంచి ఒక్కసారిగా వర్షాకాలం తేమ వాతావరణంలోకి మారడంతో వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని, ఇటువంటి సమయంలో పిల్లల ఆరోగ్యం విషయంలో అత్యంత శ్రద్ధ తీసుకోవాలని ఖమ్మంలోని అంకుర ఉమన్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ చల్లగుండ్ల రాకేశ్ పేర్కొన్నారు. వైరల్ ఫీవర్‌తో కొన్ని సార్లు దీర్ఘకాలిక అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఫ్లూ, శ్వాసకోశ ఇన్ఫెక్షన్, ఇన్‌ఫ్లూఎంజా వైరస్ వ్యాప్తి తేమ వాతావరణంలో అధికంగా ఉంటుందన్నారు. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) ప్రకారం కోవిడ్-19 సమయం నుంచి తగు జాగ్రత్తలు తీసుకుంటుండటంతో 2020-21లో ఫ్లూ కేసులు కొంతమేర తగ్గాయన్నారు. కరోనా ప్రభావం తగ్గడం, కేసుల సంఖ్య తగ్గినప్పటి నుంచి కొంత ఏమరుపాటుగా ఉంటున్న నేపథ్యంలో వైరస్ వ్యాప్తి అధికమవుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఐదేళ్ల లోపు పిల్లల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచి ంచారు. పిల్లలు రోగాల బారినపడిన వెంటనే హాస్పిటల్‌కు తీసుకు రావాలన్నారు. ఫ్లూ బారిన పడిన పిల్లలు జ్వరం, ఆకలి మందగించడం, చీమిడి కారడం, దగ్గు, గొంతు నొప్పి, అలసట, చెవి నొప్పి, కండరాల నొప్పులతో బాధపడుతుంటారని వివరి ంచారు. కొన్నిసార్లు వాంతులు, విరేచనాలు కూడా అవు తుంటాయన్నారు. సకా లంలో వైద్యం తీసుకోకపోతే మరింత ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ఫ్లూ బారిన పడిన పిల్లల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బ ందులు, చర్మం నీలిరంగులోకి మారడం, ఛాతి ఇన్ఫెక్షన్ (న్యూమోనియా), రోజుల తరబడి జ్వరం రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. న్యూమోనియా బారిన పడితే కచ్చితంగా ఆస్పత్రిలో చేర్పించి వైద్యం చేయించాలని తెలిపారు. వైరస్ కారణంగా ఇబ్బంది ఎదుర్కొంటున్న పిల్లలను పాఠశాలలకు పంపించొద్దన్నారు.



ఇన్‌హెయిలర్స్, స్ప్రేల వంటివి ఉపయోగిస్తే మూసుకుపోయిన శ్వాసనాళాల నుంచి ఉపశమనం పొందవచ్చని తెలిపారు. సెలైన్ స్ప్రేలు మూసుకుపోయిన ముక్కు నుంచి శ్లేష్మం తొలగించడానికి ఉపయోగపడతాయన్నారు. ఫ్లూ అంటువ్యాధి వంటిదని, ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుందని తెలిపారు. కాబట్టి వ్యాధిగ్రస్తులు ఉపయోగించిన వస్తువులు, పాత్రల వంటివాటిని మరొకరు ఉపయోగించవద్దని సూచించారు. చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చేతులను కడుక్కోకుండా ముఖాన్ని తాకడం, సామాజిక దూరాన్ని పాటించకపోవడం వంటివి చేస్తే వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంటుందన్నారు. ఐదేళ్ల కంటే ఎక్కువ వయస్సు పిల్లలు రద్దీ ప్రదేశాల్లో మాస్కులు ఉపయోగించాలని తెలిపారు. టీకాలు, వ్యాక్సినేషన్ ద్వారా వైరస్ వ్యాప్తి నుంచి రక్షణ పొందవచ్చున్నారు. ఆరు నెలలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు ప్రతి సంవత్సరం వ్యాక్సిన్ తీసుకోవడం ఉత్తమమని తెలిపారు.

c
m
y
k

బుగ్గవీటిలో తక్కువ ఫీజుతో వైద్యం

- బుగ్గవీటి ఈఎన్‌టీ హాస్పిటల్ వైద్యులు రాహుల్, హరిప్రసాద్



నవతెలంగాణ - ఖమ్మం

దివంగత బుగ్గవీటి నర్సింహారావు నెలకొల్పిన బుగ్గవీటి ఈఎన్‌టీ ఆస్పత్రి 30 ఏళ్లుగా ప్రజలకు తక్కువ ఫీజు, కొందరు పేదలకు ఉచితంగా వైద్యసేవలందిస్తోంది. బుగ్గవీటి నర్సింహారావు మృతి అనంతరం ఆస్పత్రి నిర్వహణ బాధ్యతలను ఆయన కుమారుడు రాహుల్, డాక్టర్ హరిప్రసాద్ పర్యవేక్షిస్తున్నారు. ఖమ్మం, కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్, నల్లగొండ జిల్లాలతో పాటు ఏపీలోని కృష్ణ, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి కూడా ఇక్కడికి పేషెంట్లు వస్తుంటారు. జర్మన్ మేడ్ పరికరాలతో అన్ని లేజర్ ట్రీట్‌మెంట్ సౌకర్యాలున్న ఈఎన్‌టీ హాస్పిటల్‌గా ఇది ఘనతకెక్కింది. ఈ హాస్పిటల్ ప్రత్యేకతల గురించి 'డాక్టర్స్ డే' సందర్భంగా వైద్యులు హరిప్రసాద్ వివరించారు.

బుగ్గవీటి నర్సింహారావు బాటలోనే...

హాస్పిటల్ వ్యవస్థాపకులు బుగ్గవీటి నర్సింహారావు ఆశయాలను కొనసాగిస్తూ ఆయన తరహాలోనే ఆస్పత్రిలో వైద్యసేవలందిస్తున్నాం. క్యాన్సర్ నిర్ధారణ, చెవి, ముక్కు, గొంతు సమస్యలు పరిష్కరించుకోవడానికి ఇక్కడికి ఆయా జిల్లాల నుంచి పేషెంట్లు వస్తుంటారు. హాస్పిటల్‌లో అన్ని సౌకర్యాలున్నాయి. జర్మన్ మేడ్ పరికరాలు, స్టార్జ్, జీస్ మైక్రోస్కోప్‌తో సర్జరీ చేస్తాం. లేజర్ ఎక్విప్‌మెంట్ కూడా పూర్తిస్థాయిలో ఉంది. ఖమ్మం జిల్లాలో పూర్తిస్థాయి పరికరాలతో ఉన్న ఏకైక ఈఎన్‌టీ హాస్పిటల్‌గా బుగ్గవీటి ఆస్పత్రిని చెప్పవచ్చు.

హాస్పిటల్ ప్రత్యేకతలు...

బుగ్గవీటి ఈఎన్‌టీ ఆస్పత్రిలో థైరాయిడ్ సమస్యలు, ఉమ్మిగ్రంథి, క్యాన్సర్ కణుతులు, చెవిలో చీము రావడం, ముక్కు కండలు పెరగడం, స్వరపేటికపై మాంసం పెరగడం, చిన్నపిల్లలు చెవి, ముక్కులో రాళ్లు, గింజలు, ఏవైనా వస్తువులు పెట్టుకోవడం, మాంసం, చేపల వంటివి తిన్నప్పుడు ముళ్లు గొంతులో ఇరుక్కుపోవడం వంటివి చోటుచేసుకున్నప్పుడు ఎండోస్కోప్ ద్వారా సర్జరీ చేసి తొలగిస్తాం.

చిన్నపిల్లలకు మొర్రి, క్యాన్సర్ కణతులకి అపరేషన్, బ్లాక్ ఫంగస్ వచ్చినవారికి చికిత్స చేశాము, ముక్కు, చెవిలో ప్లాస్టిక్ సర్జరీ, గురుక చికిత్స అందిస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రియింబర్స్‌మెంట్ సౌకర్యం, సింగరేణి ఉద్యోగులకు క్యాష్‌లెస్ సౌకర్యం, ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్, క్యాన్సర్, చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సలు మా ప్రత్యేకతలు

గర్భిణీలు ఈ సూచనలు పాటించండి

- ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ బి.ఎస్.వి.పద్మావతి



నవతెలంగాణ-ఖమ్మం

గర్భవతి సమయంలో ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ప్రశాంత జీవనం సాగించడం ద్వారా కడుపులో పెరిగే శిశువు ఆరోగ్యంగా ఉంటారని ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ బి.ఎస్.వి.పద్మావతి తెలిపారు. డాక్టర్స్‌డే సందర్భంగా చెప్పిన మరిన్ని విషయాలు ఆమె మాటల్లో... మహిళలు నెలతప్పి ఉంటే వెంటనే డాక్టర్‌ను 'సంప్రదించి వైద్య చేయించుకోవాలి. మొదటి ఆరు నెలలు నెలకోసారి.. ఏడు, ఎనిమిది నెలల్లో రెండుసార్లు తొమ్మిదవ నెలలో వారానికి ఒకసారి కనీసం వైద్య పరీక్షలు అవసరం. ప్రసవం ఎలా అవుతుందోనన్న అనవసర భయం నిజంగా ప్రసవాన్ని కష్టతరం చేస్తుంది. అందువల్ల గర్భం, ప్రసవం సృష్టిలో చాలా సర్వసాధారణమైనవన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. వైద్యురాలిపై విశ్వాసం ఉంచి చెప్పినట్లు వైద్య పరీక్షలు చేయించుకుంటూ డాక్టర్ ఇచ్చే సలహాలను పాటిస్తూ ఉండాలి. ఎట్టి పరిస్థితిలోనూ వైద్యుల సూచనలు లేకుండా సొంతంగా ఎలాంటి మందులు వేసుకోకూడదు. ఆరోగ్యమైన శిశువు కోసం విలువైన పౌష్టికాహారం, పాలు, పండ్లు, ఆకు కూరలు, పప్పు, గుడ్లు, మాంసం, చేపలు వంటివి తీసుకోవాలి. గర్భిణీకి మధ్యాహ్నం ఒక గంట విశ్రాంతి, రాత్రి కనీసం 8 గంటల నిద్ర అవసరం. రక్తహీనత గర్భిణీకి ప్రథమ శత్రువులాంటిది. క్రమమైన వైద్యం ద్వారా రక్తహీనతను పూర్తిగా తొలగించవచ్చు. చక్కెర వ్యాధి, రక్తపోటు, మూత్ర పిండాల వ్యాధి, మూర్ఛ రోగం, గుండె జబ్బు ఉన్న వారు నెల తప్పిన వెంటనే డాక్టర్ను క్రమం తప్పకుండా సంప్రదించాలి. ధనుర్వాతం రాకుండా 2 ఇంజెక్షన్లు తీసుకోవాలి. తేలికపాటి వ్యాయామం డాక్టర్ సలహాతో మాత్రమే చేయాలి. బిడ్డకు, బిడ్డకు మధ్య కనీసం రెండు సంవత్సరాలు గ్యాప్ ఉండేలా చూసుకోవడం ఉత్తమం. తల్లి, బిడ్డల ఆరోగ్యానికి ఇది చాలా అవసరం డెలివరీ అయిన ఆరు వారాలకు వైద్యులను సంప్రదించడం ద్వారా సరైన సలహాలు పొందాలి. అన్ని పాల కంటే తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరమన్న సంగతి మర్చిపోవద్దు. సంతానోత్పత్తితోనే కుటుంబ పరిపూర్ణత... సంతానప్రాప్తి దంపతులకు దేవుడిచ్చిన వరం. సంతాన ప్రాప్తితోనే దంపతులకు కుటుంబ పరిపూర్ణత ఏర్పడుతుంది. శాస్త్ర పరిజ్ఞానం ప్రకారం వైద్యం చేయించుకుంటే చాలా మందిలో సంతాన ప్రాప్తి తప్పకుండా కలుగుతుంది. స్త్రీకి 30 ఏండ్లు దాటిన తర్వాత కష్టసాధ్యమైన పని. గర్భం దాల్చిన మహిళలు తరచూ వైద్యం అపడం, వైద్యులను మార్చడం చేయకూడదు.



మింగిన వస్తువులు ఇట్టే తీస్తారు..

- అడ్వాన్స్డ్ పిడియాట్రిక్ ఎండోస్కోపి విధానంతో తొలగిస్తాం..
- జీవనశైలిలో మార్పుతో చిక్కులు
- భయంతో రోగ నిరోధక శక్తి తగ్గుదల
- సాయిరాం గ్యాస్ట్రో హాస్పిటల్ వైద్యులు జంగాల సునీల్‌కుమార్

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

అప్పుడప్పుడు పిల్లలు చిన్నచిన్న వస్తువులు మింగుతుంటారు...పిన్నీసులు, గుండు పిన్నులు, తాళం చెవిలు, తాళం కప్పలు...ఇతరత్ర వస్తువులను మింగుతారు...అటువంటి వాటిని ఎలాంటి ఆపరేషన్ లేకుండా తీయడంలో సాయిరాం గ్యాస్ట్రో హాస్పిటల్ వైద్యులు జంగాల సునీల్‌కుమార్ తనదైన ప్రత్యేకత చాటుతున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవనశైలి తదితర కారణాల వల్ల ఎన్నో వ్యాధులు వస్తున్నాయి. జీర్ణవ్యవస్థకు సంబంధించి ఎలాంటి వ్యాధులు వచ్చినా నయం చేస్తూ రోగుల ఆదరాభిమానాలు చూరగొంటున్నారు. "డాక్టర్స్ డే' సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...మనిషి శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో కాలేయం ఒకటి. ఇది ఏమాత్రం దెబ్బతిన్నా శరీరం అదుపుతుంది. కొన్నేళ్లుగా కాలేయ వ్యాధిగ్రస్తుల సంఖ్య క్రమేణా పెరుగుతున్నట్లు డబ్ల్యూహెచ్‌వో వెల్లడించింది.

అనుచిత మందులు అనర్థదాయకం...

అనుచిత మందులు వాడకుండా కాలేయ జబ్బులున్నవారు ప్రాథమిక దశలో ఆస్పత్రికి వస్తే వ్యాధిని మందులతో నయం చేయవచ్చు. శరీరంలో కాలేయం రెండో అతిపెద్ద అవయవం. జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయాలంటే కాలేయం పనితీరు బాగుండాలి. ఇండియాలో అత్యధిక మంది కాలేయ వ్యాధి బారిన పడుతున్నారని గణాంకాలు తెలుపుతున్నాయి. దీనికి ముఖ్య కారణాలు ఆల్కాహాల్, హెపటైటిస్–బీ, హెపటైటిస్–సీ, అధిక బరువు.

సరైన పోషకాలు కీలకం..

ఆరోగ్యకరమైన, పోషకాలతో కూడిన సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలి. అధిక ప్రోటిన్ ఉండే పాలు, గుడ్లు, చేపలు, బాదం, వాల్‌నట్, పుచ్చపండు గింజలు అధికంగా తీసుకోవాలి. విటమిన్స్ ఉండే ఆహారం స్వీకరించాలి. ఆకుకూరలు, తాజా పండ్లు, పొద్దుతిరుగుడు గింజలు తీసుకోవాలి.



భయంతో రోగనిరోధకశక్తి తగ్గుతుంది...

భయం వల్ల రోగనిరోధక శక్తి 50శాతం తగ్గుతుంది. సాధారణంగా జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని కాలేయం వడపోస్తుంది. ఆ తర్వాత రక్తం శరీరంలోని అన్ని భాగాలకు సరఫరా అవుతుంది. మనం తీసుకున్న ఆహారం వల్ల వచ్చే వ్యర్థాలను తొలగించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఇన్ఫెక్షన్‌లు, కొవ్వులు, షుగర్‌లను కాలేయం నియంత్రిస్తుంది. మారుతున్న ఆహారపు అలవాట్లతో కొన్నేళ్లుగా యువతలో ఎక్కువమంది లివర్ సమస్యలతో బాధపడుతున్నారు. హెపటైటిస్–బి, సీతో బాధపడేవారు ముందుగానే తగు జాగ్రత్తలు తీసుకుని చికిత్స వరకు వెళ్లకుండా తమను తామే కాపాడుకోవాలి. వీటిని ముందుగానే గుర్తించడం కోసం 'జంగాల రాజేశ్వరరావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్' చారిటబుల్ ట్రస్టును స్థాపించాం. ప్రతినెలా మొదటి ఆదివారం ఉచిత హెపటైటిస్– బీ, సీ రక్తపరీక్షలు నిర్వహించాం. ఇప్పటి వరకు దాదాపు 5వేల మందికి ఉచిత హెపటైటిస్–బీ వ్యాక్సిన్ ఇచ్చాం.

వస్తువులు మింగితే...

పిల్లలు అప్పుడప్పుడు చిన్నచిన్న వస్తువులు మింగుతుండటాన్ని చూస్తుంటాం. అలా చేసినప్పుడు చాలా మంది డాక్టర్లు ఆపరేషన్ చేసి తీయాలని సూచిస్తుంటారు. కానీ తమ వద్దకు వస్తే ఎలాంటి ఆపరేషన్ లేకుండా అడ్వాన్స్డ్ పిడియాట్రిక్ ఎండోస్కోపి విధానం ద్వారా వాటిని తీస్తాం. గొంతులో తట్టుకున్న తాళం, తాళం చెవిలు, పిన్నీసులు, చెంప పిన్నులు, ఇతరత్ర చిన్నచిన్న ప్లాస్టిక్ వస్తువులు అనేకం తీశాం. కొద్దిరోజుల క్రితం ఖమ్మానికి చెందిన ఓ చిన్నారి తాళం కప్పను మింగింది. దానిని ఆపరేషన్ లేకుండా... రిస్క్ అవ్వకుండా బెలూన్ సహాయంతో బయటకు తీశాం.

డాక్టర్, పేషెంట్ రిలేషన్‌షిప్ కీలకం

డాక్టర్, రోగికి సంబంధబాంధవ్యాలు కీలకం. నమ్మకంతోనే సగం జబ్బు తగ్గిపోతుంది. ఈ రిలేషన్‌షిప్‌ను చాలా మంది దెబ్బతీస్తున్నారు. ఈ బంధాన్ని పవిత్రంగా కొనసాగించడం మనందరి బాధ్యత.

మరింత మెరుగ్గా ఛాతి వైద్యసేవలు

- తెల్లవారుజామున ఛాతినొప్పితో జాగ్రత్త
- ఛాతినొప్పి..గుండెపోటు వేర్వేరు..
- గోపగాని సురేందర్, బ్రీత్ ఛెస్ట్ అండ్ జనరల్ హాస్పిటల్



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఛాతివైద్య నిపుణులు సామాన్యంగా టీబీ, ఆస్థమా, నిమ్ము, బ్రాంకైటీస్ తదితర జబ్బులను ప్రత్యేకంగా చూస్తారని బ్రీత్ ఛెస్ట్ అండ్ జనరల్ హాస్పిటల్ వైద్యులు గోపగాని సురేందర్ అన్నారు. ఇప్పుడు మరింతగా సేవలు మెరుగు పరిచామని తెలిపారు. తెల్లవారుజామున వచ్చే ఛాతి నొప్పిని ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయవద్దని చెప్పారు. ఛాతి నొప్పి, గుండె నొప్పికి తేడాలు గుర్తించడంలో కొందరు పొరబడుతుంటారని తెలిపారు. ఇవి రెండూ వేర్వేరు అని వివరించారు. 'డాక్టర్స్' డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు.

అధునాతన సౌకర్యాలు...

ఛాతి సంబంధిత వైద్యంలో అధునాతన విధానాలు ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయన్నారు. బ్రాంకోస్కోపి, థొరాకోస్కోపి, గురుక సంబంధిత వ్యాధులకు కూడా సేవలు విస్తరించాయన్నారు. బ్రాంకోస్కోపీ ద్వారా ఛాతి సంబంధిత నిమ్ము ఏ క్రీముల వల్ల వచ్చిందో తెలుసుకుంటామన్నారు. ఊపిరితిత్తుల్లో ఏదైనా పొరపాటున ఇరుక్కుంటే వాటిని తీయడానికి ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు. ఊపిరితిత్తుల క్యాన్సర్ కారక జబ్బుల్లో ఏ రకమైన క్యాన్సర్ జబ్బు వచ్చిందో బ్రాంకోస్కోపీ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. థొరోస్కోపి ద్వారా ఊపిరితిత్తుల పైపొరలో ఉన్న నీరు, చీమును పూర్తిగా తొలగించవచ్చు అన్నారు. గురక (నిద్ర) సంబంధిత వ్యాధులను కనుగొనుటకు ఉపయోగపడుతుందన్నారు. నాల్గో స్టేజీ క్యాన్సర్ జబ్బులకు కూడా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఊపరితిత్తుల మార్పిడి కూడా జరుగుతుండటం శుభపరిణామం అన్నారు.

ఛాతి, గుండెనొప్పిలో తేడాలు...

ఛాతి భాగంలో నొప్పి, కల్లె పచ్చగా పడటం, శ్వాస తీసుకునేటప్పుడు నొప్పి రావడం ఇలాంటివన్నీ న్యుమోనియా లక్షణాలుగా చెప్పుకోవచ్చన్నారు. ఛాతినొప్పి, గుండెనొప్పికి తేడా గుర్తించేందుకు కొన్ని మెలకువలు సూచించారు. గుండెపోటు అనేది షుగర్, బీపీ, స్థూలకాయం, థైరాయిడ్ గ్రంధి సరిగా పనిచేయని వారికి, కొవ్వుశాతం, బ్యాడ్ కొలెస్ట్రాల్ ఉన్నవారికి వచ్చే అవకాశం ఉందన్నారు. మిగతా గుండెనొప్పులు గ్యాస్ట్రిక్ ప్రాబ్లం ఉన్నవారికి వస్తుంటాయన్నారు. సిగరేట్, బీడీ సేవించే వారికి అన్నవాహిక పనిచేయకుండా పోయి తీవ్ర నొప్పి వస్తుందన్నారు. ఊపరితిత్తుల్లో సూక్ష్మక్రీములు చేరడాన్ని ఫ్లూరసీ అంటారని తెలిపారు. ఎన్ని మందులు వాడినా తగ్గదన్నారు. తెల్లవారుజామున వచ్చిన ఛాతి నొప్పులను నిర్లక్ష్యం చేయకుండా ఉండాలన్నారు. వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. మైలిన్ అనే కొవ్వు పొర కరిగి పోవడం వల్ల షుగర్ పేషెంట్లకు నొప్పి తెలియదన్నారు. కొన్ని సందర్భాల్లో గుండెనొప్పి మెడకు కూడా పాకే అవకాశం ఉందన్నారు. ప్రథమచికిత్సగా సార్బిట్రేట్ 10 ఎంఎల్ ట్యాబ్లెట్‌ను నాలుక కిందబెట్టి ఆస్పత్రికి వెళ్లాలన్నారు. ఈ ట్యాబ్లెట్‌తో నొప్పి తగ్గితే గుండెపోటు కాదని, లేదంటే హార్ట్‌ఎటాక్‌గా నిర్ధారించు కోవాలన్నారు.

పరిశుభ్రత కీలకం

- డాక్టర్ రాంప్రసాద్ నారగాని, ఆద్య మల్టీస్పెషాలిటి హాస్పిటల్




నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ప్రస్తుత వానకాలం సీజన్‌లో డెంగీ, మలేరియా వంటి జ్వరాలు ఎక్కువగా వస్తాయని, అపరిశుభ్రతే దీనికి కారణమని డాక్టర్ ఆద్య మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రాంప్రసాద్ తెలిపారు. పరిశుభ్ర వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ చూడాలన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. "నీరు నిల్వ ఉండటం వల్ల దోమల లార్వాలు వృద్ధి చెందుతాయని, ఇవి జ్వరాలకు దారితీస్తాయి. కలుషితమైన నీరు తాగడం, ఆహారం శుభ్రంగా లేకపోవడం వల్ల డయేరియా బారిన పడే అవకాశం ఉందన్నారు. మినరల్, ప్యూరిఫైడ్ వాటర్ తాగడం మంచిదే కాని వీటికంటే కాచి చల్లార్చిన వాటర్ తాగడం బెటర్. లోబీపీకి సవాలక్ష కారణాలున్నాయి. బీపీ కంట్రోల్ అనేది చాలా ముఖ్యం. లోబీపీ చాలా ప్రమాదకరమైనది. ఒక్కోసారి పేషెంట్ నిద్రలోకి జారుకొని కోమాలోకి కూడా వెళ్లిపోవచ్చు. హార్ట్ పనిచేసే మొత్తం అవుట్‌పుట్‌లో 22% కిడ్నీకి చేరాలి. అలా చేరట్లేదంటే మూత్రపిండాలు సరిగా శుభ్రం చేయలేక పోతున్నాయని అర్థం. అటువంటి స్టేజీలో పేషెంట్ కండీషన్ విషమిస్తుంది. కళ్లు తిరుగుతాయి. చేతులు, కాళ్లు చల్లబడుతాయి. శరీరంలో చక్కెర నిల్వలు నియంత్రణలో ఉంచుకోవాలి." అన్నారు.

ఈ లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించండి

డాక్టర్ పి.అసాధారణ్ (న్యూరాలజిస్ట్, కార్తీక్ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్)



నవతెలంగాణ-ఖమ్మం

శరీరంలో అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలని న్యూరాలజిస్ట్, కార్తీక్ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్ వైద్యుడు అసాధారణ్ అన్నారు. నేడు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. శరీరం తిమ్మిర్లు ఎక్కడం, మాట ఆగిపోవడం, కాళ్లు, చేతులు బలహీనపడడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే వైద్యులను సంప్రదించాలి. పక్షవాతం ప్రమాదకరమైన వ్యాధి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. మానసిక ఒత్తిడికి గురి కాకుండా ఉంటే దీన్ని నివారించవచ్చని అన్నారు. ప్రమాదాలలో తల, మెదడు, వెన్నెముక తదితర శరీర భాగాలకు అన్ని రకాల ఆధునిక పద్ధతులలో శస్త్రచికిత్సలు అందించనున్నట్టు తెలిపారు. ఫిట్స్, తల తిరుగుడు, కాళ్ళు, చేతులు, వనకడం, తిమ్మిర్లు, మంటలు, నరాల బలహీనత తదితర వాటికి అత్యాధునిక వైద్యంతో ఆస్పత్రిలో చికిత్స అందించనున్నట్టు తెలిపారు. పై లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.

వర్షాకాలంలో పిల్లలు జాగ్రత్త





- జాబిల్లి తల్లీపిల్లల హాస్పిటల్ వైద్యులు మోపర్తి సురేష్‌బాబు, పూర్ణిమ

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలిని ఖమ్మంలోని ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు మోపర్తి సురేష్‌బాబు స్పష్టం చేశారు. రెయినీ సీజన్‌లో పిల్లల ఆరోగ్యం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను 'నవతెలంగాణ'కు వివరించారు. డాక్టర్ సురేష్‌బాబు మాటల్లోనే..."వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యం మెరుగ్గా ఉండాలంటే ఇంటి పరిసరాల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలి. ఖాళీ స్థలాల్లోనూ నీరు నిల్వ ఉండొద్దు. నీటిని నిల్వ చేసే పాత్రలపై మూతలు పెట్టుకోవాలి. వర్షాకాలంలో ఉష్ణోగ్రతలు హెచ్చుతగ్గులుంటాయి కాబట్టి పిల్లలకు ఫుల్‌ఫ్లేవ్ కాటన్ బట్టలు వేయాలి. ఎప్పటికప్పుడు పిల్లల శరీరం, గది ఉష్ణోగ్రతలు గమనించాలి. సాధ్యమైనంత వరకు బయటి తిండి తినొద్దు. దగ్గు, జలుబు, జ్వరం లాంటివి వచ్చినప్పుడు డాక్టర్‌ను సంప్రదించాలి. ఏమాత్రం పిల్లల్లో కాస్త నలతగా అనిపించినా వెంటనే వైద్యుని దగ్గరకు తీసుకెళ్లాలి. దోమల బారినుంచి రక్షించాలి. దోమల బ్యాట్స్‌ను ఉపయోగించడం మంచిది. పిల్లలను రద్దీ ప్రాంతాల్లోకి తీసుకెళ్తే అంటువ్యాధులు సంభవిస్తాయి. వర్షాకాలంలో గాలిలోనే ఇన్ఫెక్షన్స్ ఉంటాయి కాబట్టి రద్దీ ప్రాంతాల్లోకి పిల్లలను తీసుకెళ్లకుండా ఉండటమే ఉత్తమం. పిల్లలు ఆడుకునే బమ్మలు శుభ్రంగా ఉంచాలి. పిల్లల చేతులు శుభ్రంగా ఉంచాలి. వర్షాకాలంలో కాచి వడపోచిన నీరు తాగడం ఎంతో ఉత్తమం. బయటకెళ్లి తినకుండా ఉంటేనే మంచిది. వేడి ఆహారపదార్థాలు మాత్రమే తినాలి. దోమకాటు నుంచి పిల్లలకు సంరక్షణ చర్యలు తీసుకోవాలి. పిల్లల విషయంలో తీసుకొనే ఆహారం దగ్గర నుంచి పడుకునే బెడ్ వరకూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి."





సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **పీహెచ్సీ వైద్యాధికారి అంకం అరుణాదేవి**

నవతెలంగాణ-ముదిగొండ



వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధుల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముదిగొండ పిహెచ్సి వైద్యాధికారి అంకం అరుణాదేవి అన్నారు.జూలై 1న డాక్టర్స్ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ముదిగొండ పిహెచ్సిలో ఆమె శుక్రవారం నవతెలంగాణతో మాట్లాడారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ,ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాచి వడపోసుకొని నీళ్లను తాగాలన్నారు. ఇండ్ల మధ్య, పాత్రలలో నీళ్ళు నిల్వ ఉంచరాదన్నారు. జ్వరము వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని,లేదా,మెడికల్ ఆఫీసర్ను సంప్రదించి వైద్యం చేయించుకోవాలన్నారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉండకుండా,తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో సీజనల్గా వచ్చే వ్యాధుల పట్ల ఆరోగ్య నియమాలు పాటిస్తూ ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి అరుణాదేవి కోరారు. డెంగ్యూ,మలేరియా,డయేరియా లాంటి రోగాలు వర్షాకాలంలో వెంటాడుతాయని, దోమలు, కుట్టకుండా ప్రజలు దోమతెరలు వాడాలన్నారు. గ్రామాల్లోని ప్రజలు,ప్రధానంగా చిన్నారులు, మహిళలు, పురుషులు, గర్భిణీలు, బాలింతలు వర్షాకాలంలో పలు వ్యాధులు బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.ఇంటి పరిసరాల్లో అపరిశుభ్రత లేకుండా మురికిగుంటలు,గాబుల్లో నీళ్ల నిల్వ ఉంచకుండా బయటికి పంపించి ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ స్వచ్ఛమైన నీటిని వాడుకోవాలన్నారు.త్రాగునీటిని వేడి చేసి చల్లార్చుకొని వడపోసుకొని తాగితే ఆరోగ్యానికి మంచిదన్నారు.సీజనల్గా వచ్చే వ్యాధులను త రి మి ం కొట్టేందుకు,పారిశు ధ్యాన్ని పారదోలి ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించి పచ్చదనాన్ని పెం పొందించాలని వై ద్యాధికారి అరు ణాదేవి పల్లె ప్రజలకు సూ చించారు.

అందరికీ అందుబాటులో జాగృత్ సేవలు

జాగృత్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రాజశేఖర్ గౌడ్

నవతెలంగాణ- ఖమ్మం



జిల్లాలోనే అత్యాధునిక సదుపాయలతో ప్రజలందరికి అందుబాటులో జాగృత్ హాస్పిటల్ నందు సేవలు అందిస్తున్నామని డాక్టర్ రాజశేఖర్ గౌడ్ అన్నారు. డాక్టర్స్‌డే సందర్భంగా డాక్టర్లకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు... తమ హాస్పిటల్‌లో ఎమర్జెన్సీ కేసులు, ఎమ్మెల్సీ కేసులతో పాటు పాముకాటు, తేలుకాటు, పాయిజనింగ్, యాక్సిడెంట్ కేసులు 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండి చికిత్సలు అందిస్తారని, తమ హాస్పిటల్‌లో ఐసియూ, ఎఎంసి, ఇసిజీ, టూడీ ఎకో స్పెషనల్ రూమ్స్ ఇన్‌ఫిషన్ పంప్స్, ఎంటిలేటర్ సౌకర్యం మల్టీపేర మానీటర్స్, సెంట్రల్ ఆక్సీజన్ అత్యాదునిక ఆపరేషన్ థియోటర్, ల్యాబ్, ఫార్మిసీ 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రిలో న్యూరోఫిజిషియన్, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, కిడ్నీ వ్యాధినిపుణులు, అందుబాటులో ఉన్నారని తెలిపారు.

'పల్స్'లో అత్యాధునిక వైద్యసేవలు

డాక్టర్ అన్వర్

నవతెలంగాణ- ఖమ్మం



పల్స్ హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ అన్వర్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు శు భాకాంక్షలు తెలాపారు. ఈసందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ.. వర్షాకాలం సీజన్ కావడంతో వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తమ హాస్పిటల్‌లో మలేరియా, డెంగ్యూ, విషజ్వరాలు, ప్లేట్‌లెట్స్ పడిపోవడం, తలనొప్పి, కళ్లుతిగరడం, మోకాళ్లు, కీళ్ల నొప్పులు, బిపీ, షుగర్, ఆస్తమా, పాయిజన్ అండ్ ఎమర్జెన్సీ టిబీ, కామర్లు అండ్ హైపెటైటీస్, తైరాయిడ్, పక్షవాతం, చాతినొప్పి, కిడ్నీలో రాళ్లు, కిడ్నీ ఫెయిల్యూర్స్, హెచ్ఐవి, ఎయిడ్స్ రోగులకు అత్యాదునిక సధుపాయాలతో వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. తమ హాస్పిటల్‌లో అత్యాదునిక వెంటిలేటర్ సౌకర్యం అత్యాధునిక సామర్థ్యం గల అత్యవసర సంరక్షణ ఐసియూ కేంద్రం సెంట్రల్ ఆక్సీజన్, ఎంయంసీ, క్యాజువాటీ, జనరల్‌వార్డు, 24 గంటలు పార్మసీ, ల్యాబ్ అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉన్నాయిని తెలిపారు. అంతే కాకుండా అపెండిక్స్, పిత్తాశయం, గర్భాశయం, అండాశయాలను ల్యాప్రాస్కోఫి సర్జరీలు, ఉబ్బిన నరాలకు, ఫైల్, ఫిష్టులాలకు లేజర్ సర్జరీలు, వాస్క్యులర్ సర్జరీ, డయబెటీ ఫుడ్‌కేర్, మగవారిలో సంతాన సమస్యలు, కాలిన గాయాలకు ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు.

కలుషిత నీరే కారణం

శ్రీరాం కిడ్నీసెంటర్ డాక్టర్ గురునాథం

నవతెలంగాణ- ఖమ్మం



ఎనభైశాతం వ్యాధులకు కలుషిత నీరు కారణమవుతుందని 'శ్రీరాం' కిడ్నీ సెంటర్ వైద్యులు డాక్టర్ కె. గురునాథరావు తెలిపారు. శు ద్ధమైన నీరు దివ్యౌషధంలా పనిచేస్తుందన్నారు. ప్రతిరోజు ఐదు నుంచి ఆరు లీటర్ల నీరు తాగాలన్నారు. ఇలా చేస్తే శరీరంలోని మలినాలన్నీ బయటకు వెళ్లి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామన్నారు. 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో కిడ్నీలో రాళ్లు రావడం పరిపాటిగా మారిందన్నారు. నీరు సరిగా తాగకపోవడం, కాల్షియం పదార్థాలు. జంక్ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడుతాయన్నారు. కిడ్నీలో రాళ్లను తొలగించేందుకు సాంకేతిక పరిజ్ఞానం అందివచ్చిందన్నారు. రాయి ఉన్న ప్రదేశాన్ని బట్టి దాన్ని తొలగిస్తామన్నారు. లేజర్ ద్వారా కోత, కుట్లు లేకుండా మూత్రపిండంలోని రాళ్లను తొలగించుట.

- మూత్రపిండంలోని రాళ్లను లీథో ట్రిఫీ ద్వారా - ఆపరేషన్ లేకుండా హెరీల్ ద్వారా మూత్రపిండంలోని రాళ్లు తీయడం. మూత్రపిండం, మూత్రనాళంలోని రాళ్లను ఆపరేషన్ లేకుండా తీయడం. మూత్రనాళాలను లైట్ ద్వారా పరీక్షిం అడ్డంకులు తొలగించుట.

వ్యక్తిగత పరిసరాల శుభ్రతతోనే సీజనల్ వ్యాధుల నుండి రక్షణ

- డాక్టర్ కె.రవికుమార్

రేవతి నర్సింగ్ హోమ్ భద్రాచలం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల బారిన చిన్నారులు పడకుండా వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కాపుల రవికుమార్ స్పష్టం చేశారు. డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ రవికుమార్ నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతాలలో దోమలతో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు పిల్లలకు అధికంగా సోకే ప్రమాదం ఉందని, చిన్నపిల్లలు ఉండే నివాస ప్రాంతాల చుట్టుపక్కలలో వర్షపునీలు నిలువ ఉండ కుండా చూసుకోవాలని కోరారు. ఈ సీజన్లో చిన్నారులు బయట ఆహారాలు, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్‌లను వీలైనంతవరకు తగ్గించాలని కోరారు. పిల్లలు భోజనానికి ముందు, తర్వాత సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. వర్షాకాలంలో కచ్చితంగా కాచి చల్లార్చిన నీటినే తీసుకోవాలని అన్నారు. మన ఇంట్లో వైరల్ జ్వరాలతో బాధపడుతున్న వ్యక్తులకు వీలైనంతవరకు చిన్నారులను దూరంగా ఉంచడం మంచిదని చిన్నారులలో సీజనల్‌లో వచ్చే విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండటం ఎంతవరకు సమంజసం కాదని రవికుమార్ స్పష్టం చేశారు. జ్వరాల బారిన పడ్డ చిన్నారులను సొంత వైద్యం చేయకుండా వైద్యుని సంప్రదించి వైద్యుల పర్యవేక్షణలోనే చికిత్సను అందించాలని కోరారు. సుదీర్ఘకాలంగా భద్రాచలం పట్టణంలో సీఎస్ఐ చర్చి ఎదురుగా రేవతి నర్సింగ్ హోమ్‌లో చిన్నారులకు అత్యాధునికమైన వైద్య సదుపాయాన్ని అందిస్తున్నామని సహజంగా ఏజెన్సీ ప్రాంతంలో చిన్నారులు వచ్చే విష జ్వరాలకు అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తూ కావలసిన వైద్య సహకారాన్ని అందిస్తూ చిన్నారులకు శ్రీరామరక్షగా రేవతి నర్సింగ్ హోమ్ నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో సేవలందిస్తున్న తోటి వైద్య మిత్రులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు నవతెలంగాణ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్పొరేట్ వైద్య సేవలతో ద్వితీయ సంవత్సరంలోకి అడుగుపెట్టిన మిమ్స్ హాస్పిటల్

- డాక్టర్ ఆది మోహన్ రావు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్





తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం ఏజెన్సీ ప్రజలకు అన్ని రకాల మెరుగైన కార్పొరేట్ వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో భద్రాచలం పట్టణంలో శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ ఆదిమోహన్రావు నేతృత్వంలో గత సంవత్సరం ప్రారంభించిన మిమ్స్ హాస్పటల్ మొదటి వార్షికోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించి దిగ్విజయంగా అత్యాధునికమైన వైద్య సేవలతో ద్వితీయ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా డాక్టర్ ఆదిమోహన్రావు నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. పట్టణంలోని బస్టాండు వెనుకాల శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్‌లో గత 30 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను అందిస్తున్నామని గుర్తు చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ కార్పొరేట్ వైద్య సేవలను సైతం ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో మిమ్స్ హాస్పటల్ నెలకొల్పామని ఆయన అన్నారు. మొదటి వార్షికోత్సవం పూర్తి చేసుకున్న మిమ్స్ ఆస్పటల్‌లో అనుభజ్ఞులైన నెఫ్రాలజీ, రేయాలజిస్టు, యూరాలజీ, గ్యాస్ట్రో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, లాప్రోస్కోపీ సర్జరీ వంటి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని, అదే విధంగా అధునాతన టెక్నాలజీ కలిగిన సిటీ స్కాన్ 4జి అల్ట్రాసౌండ్ స్కాన్ అనుభవం కలిగిన రేడియాలజిస్ట్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. మిమ్స్ ఆస్పత్రిలో డాక్టర్ ఎం.వి.కోటిరెడ్డి ప్రత్యేక పర్యవేక్షణతో పాటు డాక్టర్ చల్లా హరీష్, డాక్టర్ బల్ల నరసింహుడు, డాక్టర్ ఎం.గురుతేజ, డాక్టర్ గోపి శ్రీకాంత్, నిరంతరం 24 గంటల పాటు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందిస్తున్నారని అన్నారు. మిమ్స్ ఆస్పత్రిలో అన్ని రకాల మందులు కలిగిన ఫార్మసీతో పాటు అంబులెన్స్ సౌకర్యాన్ని కూడా కల్పించడం జరిగిందని మిమ్స్ డయాగ్నసిస్ సెంటర్లో అత్యాధునికమైన రక్త పరీక్ష పరికరాలతో రక్త మూత్ర పరీక్షలను ఈసీజీ ఎక్స్ రే కూడా అందుబాటులో ఉంచామని స్పష్టం చేసారు. గతంలో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం, హైదరాబాద్ వంటి సుదీర్ఘ ప్రాంతాలకు రోగులు అత్యవసర పరిస్థితులలో తరలి వెళ్తూ ప్రాణాలు కోల్పోతున్న తరుణంలో ఈ ప్రాంత ప్రజలకు హైదరాబాద్ ఖమ్మం విజయవాడ మహా నగరాలలో అందే కార్పొరేట్ వైద్యం అందించాలన్న లక్ష్యంతో మిమ్స్ ఆస్పత్రిని భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ సెంటర్లో నెలకొల్పామని, నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం పట్టణంలో అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట అందిస్తున్నామని తెలియజేశారు. అన్ని సౌకర్యాలతో ఐసీయూ, ఆక్సిజన్, ఇంటి లేటర్ సౌకర్యాలను కల్పిస్తున్న మిమ్స్ ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఏరియా ఆసుపత్రి

సూపరింటెండెంట్ కె.సునీల్

నవతెలంగాణ-మణుగూరు

వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు విజృంభిస్తాయని ప్రజల అప్రమత్తంగా ఉండాలని మణుగూరు 100 పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.సునీల్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ.. దోమల కారణంగా డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా తదితర విష జ్వరాలు పొంచి ఉంటాయన్నారు. వర్షాకాలంలో ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పరిసరాలలో నీరు లేకుండా చూసుకోవాలన్నారు. నీటి గుంటలలో, కాళీ కొబ్బరి బోండాలలో, టైర్లలో తదితర ప్రదేశాలలో వీటిని లేకుండా చేయాలన్నారు. లార్వా అభివృద్ధి జరగకుండా చూడాలన్నారు. పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. తప్పనిసరిగా దోమతెరలు వాడాలన్నారు. రాత్రి వేళల్లో దోమలు దరిచేరకుండా జట్ కాయిల్స్, ఆల్ అవుట్ వెలిగించుకోవాలన్నారు. ఇవి కాకుండా డయేరియా వలన చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. ఒక్కొక్కసారి ప్రమాదకరంగా కూడా మారుతుందని అన్నారు. నివసించే ప్రాంతాలలో ఈగలు దరిచేరకుండా చూడాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలలో బ్లీచింగ్ చేయించుకోవాలన్నారు. గృహాలను రోజువారి శుభ్రం చేసుకోవాలన్నారు. ఆహార పదార్థాలను పరిశుభ్రమైన ప్రదేశంలో భద్రపరచుకోవాలన్నారు. కాచి వడభూషిన నీటిని తాగాలన్నారు. వేడి ఆహార పదార్థాలను భుజించాలన్నారు.

సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో రక్త పరీక్షలు

- శ్రీ ఆదిత్య డయాగ్నస్టిక్ సెంటర్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్




రక్త పరీక్ష కేంద్రాలు అంటేనే రక్తాన్ని పీల్చే సెంటర్లుగా మారిపోయిన ఈ రోజులలో ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో ఈ ప్రాంత ప్రజలకు అతి తక్కువ ధరలకే అన్ని రకాల రక్త పరీక్షలను శ్రీ ఆదిత్య డయాగ్నస్టిక్ సెంటర్ వారు అందిస్తున్నారు. భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఎదురుగా ఉన్నటువంటి శ్రీ ఆదిత్య డయాగ్నోస్టిక్ సెంటర్‌లో రూ.1500 నిర్వహించే సీబీపీ, మలేరియా, వైరల్ డెంగ్యూ పరీక్షలు కేవలం రూ.1000లకే నిర్వహిస్తున్నారు. 2500లకు నిర్వహించే వైద్య పరీక్షలు సీబీపీ మలేరియా, వైరల్ డెంగ్యూ, చికెన్ గునియా, ఈఎస్ఆర్ యూరిన్, ఎనలసిస్ మొదలగు వైద్య పరీక్షలు కేవలం రూ.1500 కే నిర్వహించడమే కాక డయాబెటిక్ ప్రొఫైల్ కేవలం రూ.900 కే నిర్వహించి ఈ ప్రాంత ప్రజలకు రక్త పరీక్షలను అందుబాటులో ఉంచుతున్నారు. అంతేకాకుండా థైరాయిడ్ పరీక్షలు రూ.350, డెంగ్యూ కేవలం రూ.600, లిపిడ్ ప్రొఫైల్ రూ.400లకే నిర్వహించడమే కాక సిబ్బంది రోగుల ఇంటి వద్దకే వచ్చి రక్తనమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతానికి జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో వచ్చే సీజనల్ జ్వరాలతో వేల రూపాయలు రక్త పరీక్షలకే పోతున్న తరుణంలో ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అతి తక్కువ రేట్లకు శ్రీ ఆదిత్య డయాగ్నోస్టిక్ సెంటర్ వారు అందిస్తున్న రక్తపరీక్ష సేవలు ఏజెన్సీ ప్రాంత ప్రజలతో పాటు ఆంధ్రాలోని ముంపు మండలాలు చత్తీస్గఢ్, ఒరిస్సా రాష్ట్ర ప్రజలు సైతం సద్వినియోగం చేసుకుంటున్నారు. అంతేకాకుండా శ్రీ ఆదిత్య డయాగ్నోస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రత్యేక రోజులలో ప్రత్యేక రాయితీలతో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించి దాదాపు 6,500లకు నిర్వహించే హెల్త్ ప్రొఫైల్ పరీక్షలు కేవలం రూ.1500 కే నిర్వహిస్తూ ఈ ప్రాంత ప్రజల ప్రశంసలను పొందుతున్నారు.

మెడిలైఫ్ హాస్పిటల్స్‌లో గ్యాస్ట్రో అడ్వాన్సుడ్ లాప్రోస్కోపీ సేవలు

- డాక్టర్ బి.వి.సీతారామరాజు, ఎండీ

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



సుదీర్ఘకాలంగా భద్రాచలం పట్టణంలో షుగర్, బీపీ, గుండె జబ్బులతో పాటు అన్ని రకాల జ్వరాలకు వైద్య సేవలను అందిస్తున్న మెడిలైఫ్ హాస్పిటల్స్‌లో గ్యాస్ట్రో అడ్వాన్సుడ్ లాప్రోస్కోపీ సెంటర్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని మెడిలైఫ్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ బి.వి.సీతారామరాజు నవతెలంగాణకు తెలిపారు. డాక్టర్ వి.కృష్ణంరాజు సర్జికల్ గ్యాస్ట్రో అప్రాలజిస్ట్ నేతృత్వంలో దీర్ఘకాలిక జీర్ణకోశ సమస్యలకు పేగు పూత, కాలేయ సమస్యలకు చికిత్సను అందించడంతో పాటు అత్యాధునిక హెూల్ సర్జరీ (లాప్రోస్కోపీ) అదేవిధంగా పిత్తాశయంలో రాళ్ల సమస్యకు చికిత్స అందిస్తూ పాంక్రియేటైటెస్‌తో ఇబ్బంది పడుతున్న రోగులకు చికిత్సను అందిస్తున్నారని సీతారామరాజు స్పష్టం చేశారు. ప్రతి మంగళ, శనివారం హాస్పిటల్స్‌లో డాక్టర్ వి.కృష్ణంరాజు అందుబాటులో ఉంటూ గ్యాస్ట్రో సంబంధిత వ్యాధులకు చికిత్స అందించే అవకాశాన్ని కల్పిస్తున్నామని అదేవిధంగా ప్రతి నెల మొదటి ఆదివారం డాక్టర్ పి.రాహుల్ నెఫ్రాలజిస్ట్, డాక్టర్ ఎస్.రాహుల్ న్యూరో ఫిజీషియన్, డాక్టర్ బి.బాబురావు చెస్ట్ ఫిజీషియన్, వారిచే ఈ ప్రాంత ప్రజలకు చెస్ట్ నరాలు, కిడ్నీ, ఊపిరితిత్తులు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు. అంతేకాకుండా డాక్టర్ ఎల్.సురేష్ కుమార్ నేతృత్వంలో ప్రతిరోజు ఈ ఎన్‌టీ సేవలను కూడా మెడి లైఫ్ హాస్పిటల్లో అందుబాటులో ఉన్నాయన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలం పట్టణంలో మొట్టమొదటిసారిగా గ్యాస్ట్రో వైద్య సేవలను మెడి లైఫ్ హాస్పిటల్‌లో అందుబాటులో ఉండడంతో పాటు అత్యాధునిక పరికరాలతో రక్త మూత్ర పరీక్షలు నిర్వహించడంతో పాటు ఈసీజీ అన్ని రకాల మందులతో కూడిన ఫార్మసీ సౌకర్యంతో పాటు సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న బీపీ, షుగర్, గుండె జబ్బులతో పాటు విష జ్వరాలకు సంబంధించిన వైద్య సేవలు నిరంతరాయంగా 24 గంటలపాటు మెడి లైఫ్ హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉంటున్నాయని డాక్టర్ బి.వి సీతారామరాజు నవతెలంగాణకు వివరించారు.



వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఇండస్ హాస్పిటల్ వైద్యులు అల్లంపాటి రమేష్‌రెడ్డి, ఎండీ జనరల్ మెడిసిన్

నవతెలంగాణ- ఖమ్మం

సీజనల్ వైరల్ ఫీవర్స్ పొంచివున్నాయి కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇండస్ హాస్పిటల్ వైద్యులు అల్లంపాటి రమేష్‌రెడ్డి సూచించారు. తన తోటి వైద్యులకు 'డాక్టర్స్ డే' శుభాకాంక్షలు తెలుపుతూ డెంగ్యూ, మలేరియా వంటి ఎపిడమిక్ డిసీజ్‌లు, రికెట్సియల్ జ్వరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా దోమల లార్వా వృద్ధి చెందకుండా చూసుకోవాలన్నారు. జ్వరం వచ్చినప్పుడు దగ్గు, ఆయాసం వంటివి ఉంటే పరీక్షలు చేయించుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల విషయంలో ప్రతిఒక్కరూ జాగ్రత్తగా ఉండటం మంచిదన్నారు. అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని, సొంత వైద్యం చేసుకోరాదన్నారు.

అనుదినం... జనస్వరం
Advt Spl. Feature
నవతెలంగాణ
ప్రత్యేక అనుబంధం 01 సోమవారం, జూలై 2024

బహుముఖ వైద్య సేవలను అందిస్తున్న

'నీరజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్'

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

స్థాపించిన అనతి కాలంలోనే మన్నే ప్రజల ప్రశంసలు అందుకుంటున్న నీరజ మల్టీస్పెషల్టి హాస్పిటల్‌లో బహుముఖ వైద్య సేవలను అందిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఔట్ గేట్ ఎదురుగా ఉన్నటువంటి నీరజ మల్టీస్పెషల్ ఆస్పత్రిలో టీబీ, గుండె జబ్బులు, నరాల వ్యాధులు, పక్షవాతం, కిడ్నీ వ్యాధులు, కామెర్లు, కీళ్ల నొప్పులతో పాటు చర్మ, మానసిక రుగ్మతులకు చికిత్సలను అందిస్తున్నారు. అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతాలలో వచ్చే సీజనల్ జ్వరాలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర విష జ్వరాలకు అత్యున్నతమైన చికిత్స అందిస్తున్నారు. వీటితోపాటు ప్రధానంగా పాము కాటు తేలుకాటు, కుక్క కాటుకి వైద్య సేవలను అందిస్తున్నారు.



డా.నీరజా రెడ్డి



డా.శ్రీకాంత్ రెడ్డి



డా.సబితా రెడ్డి

చిన్నపిల్లలకు ప్రత్యేక వైద్య నిపుణులుగా శ్రీకాంత్ రెడ్డి సేవలు

నీరజ మల్టీస్పెషల్టి ఆసుపత్రిలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి చిన్నపిల్లలు, పురిటి పిల్లలకు ప్రత్యేక వైద్య సేవలను అందిస్తూ పిల్లలకు సంబంధించిన అన్ని వ్యాధులను చూడటంతో పాటు కామెర్లకు ఫోటో తెరపి చికిత్సను అందిస్తున్నారు. చిన్నపిల్లలలో వచ్చే ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులకు అధునాతన పరికరాలతో వైద్య సేవలను అందిస్తూ ఎన్ఐసియు సదుపాయం కూడా అందుబాటులో ఉంచారు.

షుగర్ వ్యాధి బాధితులకు నీరజారెడ్డి ప్రత్యేక సేవలు

బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి సమస్యలతో బాధపడుతున్న రోగులకు నీరజ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్ నీరజారెడ్డి జనరల్ మెడిసిన్ ప్రత్యేక సేవలను అందిస్తున్నారు. బీపీ, షుగర్, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక జబ్బులకు ఎంతో అనుభవంతో కూడిన వైద్య సేవలను డాక్టర్ నీరజారెడ్డి అందించడమే కాక థైరాయిడ్ సమస్యలకు ప్రత్యేక వైద్యాన్ని అందిస్తున్నారు. సీజనల్‌లో వచ్చే విష జ్వరాలకు చికిత్స అందించడమే కాక మైగ్రేన్ తోపాటు నరాలకు సంబంధించిన అన్ని రకాల సమస్యలకు డాక్టర్ నీరజా రెడ్డి చికిత్స అందించి ఏజెన్సీ ప్రాంతంలో ప్రశంసలు పొందుతున్నారు.

సబితా రెడ్డి జనరల్ సర్జన్ సేవలు

నీరజ మల్టీస్పెషల్ ఆస్పత్రిలో డాక్టర్ సబితా రెడ్డి జనరల్ సర్జన్ ప్రత్యేక సేవలను అందిస్తున్నారు. సబితా రెడ్డి నేతృత్వంలో స్త్రీ, పురుషులకు అన్ని రకాల శాస్త్ర చికిత్సలను అందిస్తున్నారు. ప్రత్యేకంగా స్త్రీలకు ట్యూబెక్టమీ, హిస్టారెక్టమి, హెర్నియా, హ్యాపెండిక్స్, ఫైల్స్‌తో పాటు అన్ని రకాల గడ్డలకు ఆపరేషన్లు చేయడంతో పాటు పురుషులకు హెర్నియా, వరిబీజం, అపెండిక్స్, ఫైల్స్‌కి ఆపరేషన్ సదుపాయాన్ని కల్పించారు.

ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో ఒకే ఆస్పత్రిలో ఇన్ని బహుముఖ వైద్య సేవలు అందడంతో ఇటు తెలంగాణ, ఆంధ్రతో పాటు ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా రాష్ట్రాల ప్రజలకు అనారోగ్య సమస్యలతో సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా నీరజ మల్టీస్పెషల్టి ఆసుపత్రి వైద్య సేవలను అందిస్తుంది. 24 గంటలు వైద్య సేవలు అందించడంతో పాటు ఐసీయూ, ల్యాబ్ సౌకర్యంతో పాటు అంబులెన్స్ సౌకర్యాన్ని కూడా నీరజ హాస్పిటల్ యాజమాన్యం ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంచింది.

గర్భిణులు జంక్ ఫుడ్స్‌కి

దూరంగా ఉండాలి

- గర్భిణులకు మానసిక ప్రశాంతత అవసరం
- డాక్టర్ సంఘమిత్ర (గైనకాలజిస్ట్) స్ప్రింగ్ హాస్పిటల్



నవతెలంగాణ-మణుగూరు

గర్భిణీలు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సంఘమిత్ర డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణకు వివరించారు. గర్భిణీలు గర్భం దాల్చిన దగ్గరనుంచి ఆహారపు అలవాట్లు చిన్నతనం నుంచి తల్లిదండ్రులు గారాబంగా పెంచడం జంక్ ఫుడ్ తినడం వల్ల అదే అలవాటు గర్భవతి అయిన తర్వాత కూడా కొనసాగిస్తూ ఉంటున్నారు. కానీ అది తల్లికి, బిడ్డకు చాలా ప్రమాదకరం అన్నారు. రక్తహీనత గర్భిణీకి ప్రధమ శత్రువు లాంటిదని అన్నారు. క్రమమైన వైద్యం ద్వారా రక్తహీనతను పూర్తిగా తొలగించవచ్చు అన్నారు. తాజా కూరగాయలు, పండ్లు, పాలు, తాజా ఆకుకూరలు, గుడ్లు, చేపలు గర్భిణీలను ఆరోగ్యవంతంగా ఉంచుతాయి అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గర్భం దాల్చిన దగ్గర్నుంచి బెడ్ రెస్ట్ పేరుతో విశ్రాంతి తీసుకోవడం వంటివి చేస్తూ ఉంటారు. తల్లిదండ్రులు, భర్త వారిని అమితంగా ఆహారం తీసుకోవాలని ప్రోత్సహిస్తుంటారు. ఇది కూడా మంచిది కాదన్నారు. ఎక్కువగా కూర్చోవడం వల్ల కండరాలు పట్టుకుపోయి, ఇబ్బందులు వస్తాయి అన్నారు. చక్కర వ్యాధి రక్త పోటు వచ్చే అవకాశం ఉందన్నారు. శారీరక శ్రమతోనే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఎక్సర్ సైజ్ చేస్తూ డాక్టర్ సలహాలు పాటించాలన్నారు. పౌష్టికాహారం తగు మోతాదులు తీసుకోవాలని అన్నారు. అమితంగా ఆహారం తీసుకోవడంతో ఉపయోగం లేదన్నారు. గర్భిణీలకు మానసిక ప్రశాంతత అవసరమన్నారు. గర్భవతి సమయంలో ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ప్రశాంత జీవనం కోసం రోజువారి పనులు సహజంగా ఇంటి పనులు చేసుకుంటూ పోవాలి అన్నారు. తద్వారా కడుపులో పెరిగే శిశువు ఆరోగ్యంగా ఉంటాడని తెలిపారు. తమ ఆసుపత్రి వచ్చేవారికి ఎలాంటి ఆహారం తీసుకుంటే తల్లి పిల్లలు సుఖంగా ఉంటారో గర్భిణీలకు కౌన్సిలింగ్ ఇస్తామని అన్నారు. సుఖ ప్రసవంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. స్ప్రింగ్ హాస్టల్ ప్రారంభం కాకముందు 10 సంవత్సరాలు సింగరేణిలో వైద్య సేవలు అందించానని తెలిపారు. ప్రజలకు సేవలందించేందుకు స్వతహాగా ప్రసూతి ఆసుపత్రిని ప్రారంభించారు. స్ప్రింగ్ ప్రసూతి ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు అందిస్తూ, నర్సింగ్ పూర్తి చేసిన మహిళలకు, ప్రత్యక్షంగా పరోక్షంగా అనేక మందికి ఉపాధి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు విస్తృత సేవలు అందిస్తూ తమకంటూ ప్రత్యేక స్థానం నిలబెట్టుకున్నారు. స్ప్రింగ్ ఆస్పత్రిలో పనిచేసే వారితో కుటుంబ సభ్యులుగా ఉంటూ ప్రొఫెషనల్‌గా వైద్య ప్రస్థానాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు.



డాక్టర్ రమాకాంత్ ఏజెన్సీలో కంటి వైద్య నిపుణులుగా సుపరిచితులు ఎందరికో అభాగ్యులకు వెలుగునిచ్చారు. సుమారు 20 సంవత్సరాల నుండి రావుస్ కంటి హాస్పిటల్ ద్వారా వైద్య సేవలను అందిస్తున్నారు. డాక్టర్ సంఘమిత్ర, డాక్టర్ రమాకాంత్‌లకు వేణు మెడికల్, ఆప్టికల్ ద్వారా హృదయపూర్వక డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

జాగృతి ఆర్థోపెడిక్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు బేష్



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతంగా ఉన్నటువంటి భద్రాచలం పట్టణంలో సుదీర్ఘ కాలంగా ఆర్థోపెడిక్ వైద్య సేవలు అందిస్తున్న జాగృతి ఆసుపత్రిలో పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ సేవలు వరం లాగా లభిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆరోగ్యశ్రీ సేవలతో పాటు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆరోగ్యశ్రీ సేవలు కూడా జాగృతి ఆసుపత్రిలో అందుబాటులో ఉండటంతో ఈ ప్రాంత ప్రజలు ఆర్థోపెడిక్ సమస్యలపై సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అయింది. గతంలో ఎముకలకు సంబంధించిన శాస్త్ర చికిత్సల కోసం పూర్వపు భద్రాచలం డివిజన్లోని ముంపు మండలాలైన విఆర్ పురం, కూనవరం, చింతూరు, ఎట్టపాక మండల ప్రజలు విజయవాడ, గుంటూరు వంటి సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడేది. జాగృతి ఆసుపత్రిలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో వచ్చిన నాటి నుండి ఈ ప్రాంత ప్రజలు అతి సమీపంలో భద్రాచలం పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి జాగృతి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు పొందుతున్నారు. వీటితోపాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు అందించే ఆరోగ్యశ్రీ సేవలు సైతం జాగృతి ఆస్పత్రిలో అందుబాటులో ఉండడంతో వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెంతో పాటు పినపాక, అశ్వరావుపేట నియోజకవర్గం ప్రజలు ఖమ్మం, హైదరాబాద్ వంటి మహానగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా భద్రాచలం కేంద్రంలోని ఆరోగ్యశ్రీ సేవలు పొందుతున్నారు. డాక్టర్ దేవరాజు ఆర్థోపెడిక్ ప్రత్యేక వైద్య నిపుణుల ఆధ్వర్యంలో అందుతున్న వైద్య సేవలు ఈ ప్రాంత ప్రజలకు ఒక వరంలాగా లభిస్తుంది అనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పాలి. ఎముకలకు సంబంధించిన అన్ని రకాల చికిత్సలతో పాటు వెన్నుపూస మోకాలు కీళ్ల తదితర సమస్యలకు జాగృతి ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య సేవలను అందిస్తున్న జాగృతి ఆసుపత్రి యాజమాన్యం తరపున వైద్య దినోత్సవ శుభాకాంక్షలు నవతెలంగాణ తెలియజేస్తుంది.

ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటున్న 100 పడకల ఆసుపత్రి

ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం





నవతెలంగాణ-మణుగూరు

పినపాక నియోజకవర్గం కేంద్రమైన మణుగూరు సబ్ డివిజన్ కేంద్రంగా వంద పడకల ఆసుపత్రిలో 24 గంటల వైద్య సౌకర్యం అందుబాటులో ఉంటుంది. మెరుగైన సేవలతో ప్రజల ఆదరాభిమానాలు పేద ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం అందిస్తున్నామని ఏరియా 100 పడకల ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కె.సునీల్ ఆధ్వర్యంలో అందిస్తున్నారు. 2009లో ఆనాటి రాష్ట్ర వైద్య శాఖ ఆరోగ్య మంత్రి సంభాని చంద్రశేఖర్ 30 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. దీనినే అనంతరం 2014లో మూడు కోట్ల 15 లక్షలతో 30 పడకల నుండి 100 పడకల వైద్యశాలగా రూపాంతరం చెంది, నేడు ప్రజల మన్ననలు పొందుతున్నది. 2017 నాటినుండి సుమారు ఐదు సంవత్సరాలపాటు సరైన సిబ్బంది వైద్య సౌకర్యాలు లేక నిరుపయోగముగా ఉన్నది. దీని కారణంగా ఈ ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్యం అందుబాటులోనికి రాకుండా పోయింది. ఆసుపత్రి అందుబాటులో ఉన్న చిన్న చిన్న రోగాలకు ప్రమాదాలకు, ప్రజలు మరణించేవారు. గతంలో అధికారపక్షం, ప్రతిపక్షం పోటీపడి వంద పడకల ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఆధునిక వైద్య పరికరాల కోసం అనేక పోరాటాలు నిర్వహించారు. స్థానిక శాసనసభ్యుల కృషి కారణంగా నేడు వంద పడకల ఆసుపత్రికి 24 గంటల వైద్య సౌకర్యం, వైద్యుల అందుబాటులో ఉంటున్నారు. ప్రభుత్వ దవాఖానకు వెళితే జబ్బు నయం అవుతుందని ప్రజల్లో నమ్మకం ఏర్పడింది. మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఏరియా సూపర్డెంట్ కె.సునీల్‌తో నవతెలంగాణ ముఖాముఖి

1.రోజువారి ఓపీ సంఖ్య ఎంత?

డాక్టర్ : మణుగూరు 100 పడకల ఆస్పత్రిలో సాధార ణంగా ప్రతిరోజు 300 నుండి 400 వరకు సాధారణ ఓపీ నమోదు అవుతున్నది. సీజనల్ సమయంలో 600 పైగానే ప్రజలు వైద్యం కోసం వస్తూ ఉంటారు. 60కి పైగా ఇన్ పేషెంట్లు ఉంటున్నారు.

2.వంద పడకల ఆసుపత్రిలో సరైన సిబ్బంది ఉన్నారా?

డాక్టర్ : వంద పడకల ఆస్పత్రి పూర్తిగా నిర్వహణ కొనసాగాలంటే 15 మంది డాక్టర్లు అవసరం ఉన్నది. ప్రస్తుతం ఐదుగురు ఎంబిబిఎస్ డాక్టర్లు, ఒక జనరల్ సర్జన్, గైనకాలజిస్ట్, ఏనస్థటీస్ట్ డెంటల్ డాక్టర్లు మాత్రమే ఉన్నారు. మణుగూరు పారిశ్రామిక ప్రాంతం కాబట్టి తరచూ ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. కావునా తప్పనిసరిగా ఆర్థోపెడిక్ డాక్టర్ అవసరం ఉన్నది.

3.స్పెషలిస్ట్ నర్సులు ఎంతమంది ఉన్నారు?

డాక్టర్ : వృత్తి నైపుణ్యత శిక్షణ పొందిన నర్సులు ఉన్నారు. ప్రతి నెల సుమారు 55 నుండి 60 మందికి పైగా కాన్పులు నిర్వహిస్తున్నారు. ఉత్తమమైన సేవలను అందిస్తున్నారు మా డాక్టర్ల బృందం నర్సులు.

4.కేసుల వివరాలను తెలుపగలరు?

డాక్టర్: ఇప్పటివరకు 31 మందికి పైగా కిడ్నీ వ్యాధి బాధితులకు డయాలసిస్ నిర్వహించాము. ఆరోగ్యశ్రీ కేసులు మైనర్, మేజర్ ఆపరేషన్లు నిర్వహించాము. వర్షాకాలం సీజనల్ ప్రాణాంతక వ్యాధులు కేసులు పెరుగుతున్నాయి. మణుగూరు, కరకగూడెం, పినపాక మండలాల నుండి ఎక్కువగా సీజనల్ వ్యాధులు వస్తున్నాయి.

5.ఇంకా ఏమేమి సౌకర్యాలు అవసరం?

డాక్టర్ : ప్రస్తుతం హాస్పిటల్లో ఐసీయూ లేని కారణంగా ప్రతి క్రిటికల్ కేసును భద్రాచలం తరలించాల్సి వస్తుంది. ఐసీయూని ఏర్పాటు చేసినట్లయితే భద్రాచలం వెళ్లకుండా ఇక్కడే ప్రాణాలు కాపాడే అవకాశాలు ఉన్నాయి. వెంటనే ఐసీయూ కావాలి. బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్ అతి ముఖ్యమైన అవసరం. ఆర్తో ఎక్విప్మెంట్, ఎక్సరే తదితర పరికరాలు అవసరం ఉన్నది. డాక్టర్స్ డే సందర్భంగా వైద్య వృత్తిలో పనిచేస్తున్న డాక్టర్ లందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



డాక్టర్ రమేష్ కంటి & మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో

డెంటల్ వైద్య సేవలు ప్రారంభం

• డాక్టర్ రమేష్ చంద్ర

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డు ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్నటువంటి డాక్టర్ రమేష్ కంటి అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నూతనంగా డెంటల్ వైద్య సేవలను ప్రారంభించామని డాక్టర్ రమేష్ చంద్ర నవతెలంగాణకు తెలియజేశారు. డాక్టర్స్ డే సందర్భంగా రమేష్ కంటి మల్టీస్పెషల్టి హాస్పిటల్‌లో అందుతున్న వైద్య సేవలు గురించి రమేష్ చంద్ర నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. తమ హాస్పిటల్‌లో బీపీ, షుగర్, గుండెపోటు, ఉబ్బసం, ఊపిరితిత్తుల్లోని నిమ్ము, ఫిట్స్, పక్షవాతం, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విష జ్వరాలకు అత్యాధునికమైన చికిత్సను అందిస్తున్నామని, 24 గంటలు ఐసియు, ఎమర్జెన్సీ సేవలను అందిస్తూ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులో ఉంచామని తెలిపారు. అదేవిధంగా డాక్టర్ కే.నీలిమ నేతృత్వంలో కంటి, ఫ్యాకో సర్జన్ సేవలను అందిస్తూ కంటి శుక్లాలకు కుట్టు లేని శాస్త్ర చికిత్సతో పాటు అద్దాలు అమర్చుతున్నారని తెలిపారు. అంతేకాకుండా అడ్వాన్సుడ్ స్లిట్ ల్యాబ్, అప్లనేషన్ టోనో మెట్రి, ఆక్యులర్ కంప్యూటర్ రైజుడ్ టోపోగ్రఫీ, కొయ్య కండ, నీటి కాసులు, మెల్లకన్ను, తెల్ల గుడ్డు, నల్ల గుడ్డు సమస్యలకు ఆపరేషన్లు రమేష్ కంటి మల్టీస్పెషల్టి హాస్పిటల్‌లోనే చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే అందుతున్న అన్ని రకాల వైద్య సేవలతో పాటు డాక్టర్ రేపాక వాసవి డెంటల్ సర్జన్ వైద్య నిపుణులచే దంత వైద్య సేవలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చామని డాక్టర్ రమేష్ చంద్ర స్పష్టం చేశారు. దంత సమస్యలతో బాధపడుతున్న ఈ ప్రాంత ప్రజలకు డెంటల్ సర్జన్‌లో అనుభవం కలిగిన రేపాక వాసవి సేవలు ఎంతో ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు. దంత వైద్య సేవలో భాగంగా స్మైల్ డిజైనింగ్, డెంటల్ ఇంప్లాంట్స్, లేజర్ సర్జరీ, రూట్ కెనాల్ ట్రీట్మెంట్‌తో పాటు ఎత్తు, వంకర పళ్లకు చికిత్స చేసి సరి చేసే అవకాశాన్ని డాక్టర్ రేపాక వాసవి నేతృత్వంలో కల్పిస్తున్నామని అంతేకాకుండా పళ్ళు లేని వారికి శాషిత పరిష్కారం క్లోరోసిస్ పళ్లకు కాస్మెటిక్ చికిత్స అందిస్తూ చిగుళ్ల వ్యాధులకు ప్రత్యేక చికిత్సను కూడా అందిస్తున్నామని డాక్టర్ రమేష్ చంద్ర తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అన్ని వైద్య సేవలు ఒకే చోట లభించాలన్న ఉద్దేశంతో 24 గంటల పాటు అత్యవసర వైద్య సేవలను అందిస్తూ ప్రత్యేక వైద్య నిపుణులను సైతం ప్రత్యేక సమయాలలో తమ ఆస్పిటల్ విజిట్ చేసే అవకాశాన్ని కల్పిస్తున్నామని ఏజెన్సీ ప్రాంత ప్రజలు డాక్టర్ రమేష్ కంటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అందుతున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో తనతో పాటు వైద్య సేవలను అందిస్తున్న సహచర వైద్య బృందానికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు డాక్టర్ రమేష్ చంద్ర నవతెలంగాణ ద్వారా తెలియజేశారు.

గర్భిణులకు మానసిక ప్రశాంతత ముఖ్యం

• డాక్టర్ చల్లగుల్ల స్పందన, జీవన్ హాస్పటల్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



కడుపులో బిడ్డ ఆరోగ్యంగా పెరగాలంటే గర్భిణీలు మానసికంగ ప్రశాంతంగా ఉండాలని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ చల్లగుల్ల స్పందన అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ స్పందన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల కడుపులో పెరిగే శిశువుకి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. గర్భిణీలు కచ్చితంగా పోష్టిక ఆహారాన్ని తీసుకోవాలని మానసికంగా ప్రశాంతంగా ఉండాలని ఆమె కోరారు. స్త్రీలు గర్భం దాల్చిన నాటి నుండి వైద్యుల పర్యవేక్షణలో వైద్యులు సూచించిన మందులను కచ్చితంగా వాడాలని కోరారు. చిన్నపిల్ల తల్లులు జులై, ఆగస్టు మాసాలలో వర్షాల సీజన్ కారణంతో దోమల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి విష జ్వరాల బారిన పడితే తల్లిపిల్లకు ఇద్దరికీ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో చిన్నపిల్ల తల్లులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో మారుమూల గ్రామ మహిళలు పౌష్టికాహార లోపంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రత్యేకించి గర్భిణీలు రక్తహీనతతో బాధపడుతూ ప్రశవ సమయాలలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ఆరోగ్యకరమైన పౌష్టికాహారమే తల్లి పిల్లలకు క్షేమమని డాక్టర్ స్పందన స్పష్టం చేశారు. సుదీర్ఘకాలంగా ఏజెన్సీ ప్రాంతంలో స్త్రీలకు వైద్య సేవలు అందిస్తున్న జీవన్ హాస్పిటల్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే రికార్డ్ స్థాయిలో కోత లేకుండా సాధారణ కాన్పులు చేసిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు. తమ జీవన్ హాస్పిటల్‌లో స్త్రీలకు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలతో పాటు అత్యాధునికమైన లేబరేటరీ ద్వారా అన్ని రకాల రక్త పరీక్షలను నిర్వహిస్తున్నామని భద్రాచలం కేంద్రంతో పాటు చత్తీస్గడ్, ఒరిస్సా రాష్ట్రాల మారుమూల పల్లెల మహిళలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆమె ఈ సందర్భంగా నవతెలంగాణకు వివరించారు.

ఛాతినొప్పి... నిర్లక్ష్యం తగదు

- ప్రసూన కార్డియాక్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, ఇంటర్నేషనల్ కార్డియాలజిస్టు శ్రీకర్ మిర్యాల

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నవయస్సులోనే గుండెపోటు వస్తున్న దృష్ట్యా ఛాతినొప్పి విషయంలో నిర్లక్ష్యం తగదని ఇంటర్నేషనల్ కార్డియాలజిస్టు (ఉస్మానియా), ఖమ్మంలోని ప్రసూన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రీకర్ మిర్యాల సూచించారు. గుండెపోటు వచ్చినప్పుడు ఎంత త్వరగా వైద్యం అందితే మరణానికి ఆమడదూరం వెళ్లవచ్చు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. హృదయ సంబంధ వ్యాధులు ప్రపంచంలోనే అత్యధిక మరణాలకు కారణమవుతున్నాయన్నారు. వీటిలో మయోకార్డియల్ ఇన్ఫెక్షన్ (గుండెపోటు, కార్డియో మయోపతి) అనగా గుండె కండరాల వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది. భారతదేశంలో గుండెపోటు వచ్చేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. గుండెపోటుకు గురయ్యేవారి వయస్సు తగ్గుతోంది. చిన్నవయస్సు వారు కూడా గుండెపోటు బారిన పడుతున్నారు.

- ప్రసూన ప్రత్యేకతలు:

కరోనరీ యాంజియోగ్రామ్ (సీఏజీ), ప్లెయిన్ ఓల్డ్ బెలూన్ యాంజియోప్లాస్టీ (పీవోబీఏ), పెర్క్యుటేనియస్ ట్రాన్స్‌లూమినల్ కరోనరీ యాంజియోప్లాస్టీ (పీటీసీఏ), పీటీసీఏ ప్రాథమిక సౌకర్యం, త్రంబస్ ఆస్పిరేషన్, పీబీఎంవీ, పీబీఏవీ, పీబీపీవీ, కుడి, ఎడమ గుండెల పరిశీలన, పీపీఐ, టీపీఐ, ఏఎస్‌డీ మూసివేత, వీఎస్‌డీ మూసివేత, పరిధియ ఆంజియో + యాంజి యోప్లాస్టీ, ఆర్ఏజీ (మూత్ర పిండాల యాంజి యోగ్రామ్) వంటివి అందు బాటులో ఉన్నట్లు వివరిం చారు.

వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

- కూరపాటి పిల్లల హాస్పిటల్
డా॥ప్రదీప్ కుమార్ కూరపాటి



నవతెలంగణ ఖమ్మం

వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డా.ప్రదీప్ కుమార్ కూరపాటి అన్నారు. డాక్టర్స్‌డే సందర్భంగా డాక్టర్లకు శు భాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. మలేరియా ఇతర ఇన్‌ఫెక్షన్ల కన్నా మలేరియా జ్వరాన్ని త్వరగానే గుర్తించవచ్చు. చలితో కూడిన తీవ్రమైన జ్వరం 103 డిగ్రీల ఫారన్‌హీట్ ఉంటే మలేరియా గానే పరిగణించాలి. అయితే కొన్ని సార్లు సాధారణ జ్వరం వచ్చినపుడు కూడా చలిగా ఉంటుంది. కాని మలేరియా జ్వరంలో చలి వస్తూపోతు ఉంటుంది. జ్వరంలో తరచుగా హెచ్చుతగ్గులు కనిపిస్తూ నాలుగైదు రోజులైనా బాధ తగ్గకపోతే మలేరియా గానే పరిగణించాలి. జ్వరంతో పాటు తీవ్రమైన తలనొప్పి, ఒంటి నొప్పులు బాధిస్తాయి.

ఆరోగ్య ప్రదాత వైద్యులు

నేడు వైద్యుల దినోత్సవం

నవతెలంగాణ-పాల్వంచ

మన దేశంలో వైద్యరంగంలో విశేష కృషి చేసిన గొప్ప మానవతాధి డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్ జయంతి, వర్ధంతి జులై 1న జాతీయ వైద్యుల రోజుగా నిర్వహిస్తున్నారు. వైద్య వృత్తిని పవిత్రంగా భావిస్తూ రోగులకు సేవ చేసేలా డాక్టర్లను ప్రోత్సహించేందుకు ఆధునిక జీవనంలో పెరుగుతున్న వ్యాధుల నివారణ చర్యలు మరోసారి చర్చించుకునే విధంగా ప్రభుత్వం డాక్టర్స్ అసోసియేషన్, స్వచ్ఛంద సంస్థలు అనేక కార్యక్రమాలను, వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు

మన దేశంలో 1962 నుంచి డాక్టర్స్ డేను నిర్వహిస్తున్నారు. కొన్ని దేశాల్లో అంతకు పూర్వమే ప్రారంభించారు. జార్జియాలోని విండర్లో 1933 మార్చి 30న మొదటిసారి డాక్టర్స్ డే ని డాక్టర్ చార్లెస్ బి హాల్మాండ్, బ్రౌన్ హాల్మాండ్ గౌరవ్ నిర్వహించారు డాక్టర్లకు గ్రీటింగ్ కార్డులు ఇవ్వడం, చనిపోయిన వైద్యులకు నివాళులర్పిస్తూ తొలి డాక్టర్స్ డే ను జరిపారు. ఆ తర్వాత యునైటెడ్ స్టేట్స్‌లో ప్రతినిధుల సభ డాక్టర్స్ డే పాటిస్తూ 1958 మార్చ్ 30న తీర్మానం చేశారు. క్యూబాలో డిసెంబర్ 3న ఇరాన్‌లో ఆగస్టు 23 నిర్వహిస్తున్నారు.

మనదేశంలో 1962 నుంచి ప్రతి ఏటా జూలై 1వ నేషనల్ డాక్టర్స్ డే గా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రముఖ వైద్యుడు డాక్టర్ బి.సి రాయి గౌరవార్థంగా దీన్ని నిర్వహించాలని నిర్ణయించారు. 1982 జులై 1న జన్మించిన ఆయన 1962 జూలై 1న మరణించారు. జనన, మరణాలు ఒకేరోజు పొందిన ఆయన జనన మరణాల మధ్య జీవించిన 80 ఏళ్ల లో అత్యధికంగా వైద్య రంగానికి ఎనలేని సేవలు అందించారు. స్వతంత్ర సమరయోధుడిగా, వైద్యుడిగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా ప్రజల కోసం దేశం కోసం పాటుపడ్డారు.

వైద్య రంగానికి విశేష సేవలు

బీహార్‌లోని బాక్యంపూర్‌లో జన్మించిన బీసీ రాయి పూర్తి పేరు బిదాన్ చంద్ర రాయ్ కోల్కతాలోని ప్రెసిడెంట్ కాలేజీలోనూ పాట్నా కాలేజీలో విద్యాభ్యాసం పూర్తి చేసి ఇంగ్లాండ్ వెళ్లి అక్కడ సెంటు బెత్ లోమో కాలేజీలో ఎంఆర్‌సీపీఎఫ్ ఆర్‌సిఎస్ పూర్తి చేశారు. 1911లో స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత కోల్‌కత్తా మెడికల్ జనరల్‌కు సంపాదకత్వ బాధ్యతలు నిర్వహించారు. ప్రత్యేకంగా మహిళలు, పిల్లల కోసం చిత్తరంజన్ సేవా సదన్ వైద్యశాలను మహిళలకు నర్సింగ్ శిక్షణ సంస్థను ఏర్పాటు చేశారు. 1925లో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన భారత్ పూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేసి గ్రౌండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ బెంగాల్‌గా పేరుందిన సురేంద్రనాథ్ బెనర్జీని ఓడించారు. 1928లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా 1933లో కోల్కత్తా విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షునిగా నియమింపబడ్డారు. విద్యా, వైద్య రంగంలో ఆయన చేసిన సేవలకు గాను 1944లో గౌరవ డాక్టర్ ప్రదానం చేయబడింది. 1948 జనవరి 13న పశ్చిమ బెంగాల్లో ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. రాజకీయ, వైద్య రంగంలో చేసిన సేవలు 1961లో భారతరత్న అందుకున్నారు. వివాహితుడైన బీసీ రాయి పాట్నాల్లో ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవలకు తన మొత్తం ఆస్తి ఇచ్చేశారు. జీవనోపాధి కోసం కాకుండా జీవితాలను నిలబెట్టడానికి డాక్టర్ పని చేయాలి.

(మొదటిపేజీ తరువాయి)

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం


పాత్రల్లో నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని, ఎక్కువ నీటి నిల్వలు ఉండటం వల్ల డెంగ్యూ సంబంధిత దోమలు పుట్టే అవకాశం ఉంటుందని చెప్పారు. డెంగ్యూ, మలేరియా విష జ్వరాలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో ఫ్రై డే డ్రై డే సేవలు చేపట్టాలన్నారు. ఏజెన్సీ ప్రాంతం కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

రిజిస్ట్రేషన్ తప్పనిసరి

చెప్పారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతుల మేరకు ఐవీఎఫ్ సెంటర్లలో చికిత్సలు అందించాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారి రిజిస్ట్రేషన్లు రద్దు చేస్తామని తెలిపారు. అర్హత కలిగిన సిబ్బంది నియామకం, రోగి చెల్లించిన బిల్లులను భద్రపరచడం వంటి విషయాలను విధిగా పాటించాలన్నారు.

అనుదినం.. జనస్వరం | Advt Spl. Feature | నవతెలంగాణ | ప్రత్యేక అనుబంధం | 01 సోమవారం, జూలై 2024

నీళ్లల్లో ఫ్లోరైడ్ శాతాన్ని పరీక్షించుకోవాలి...



దంత వైద్యనిపుణులు ఉదయ్‌కుమార్

నవతెలంగాణ-ఖమ్మం



తాగునీరు 90శాతం ఆరోగ్య సమస్యలకు కారణ మవుతుందని మురారి డెంటల్ హాస్పిటల్ వైద్యులు, ప్రముఖ దంత వైద్యనిపుణులు డాక్టర్ ఉదయకుమార్ అన్నారు. 'డాక్టర్స్ డే' సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. తాగునీటిలో ఫ్లోరైడ్ వల్ల దంత క్షయం వస్తుందన్నారు. బోరు నీరు తాగేవారు ఫ్లోరైడ్ శాతాన్ని పరీక్షించుకున్న తర్వాతే తాగాలన్నారు. ప్రాంతాన్ని బట్టి బోరు నీళ్లలో లవణాలు మారుతాయన్నారు. తాగేందుకు అనువైనవని నిర్ధారించుకున్నాకే బోరు నీళ్లు తాగాలన్నారు. ఆహారంలో పోషకాల లోపాల వల్ల కూడా దంత సమస్యలు ఏర్పడుతాయన్నారు. చిన్నపిల్లలకు కొత్తగా దంతాలు వచ్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మనం ఆహారం తిన్నప్పుడు పళ్ల మధ్యలో కొంత ఇరుక్కుపోవడం, చాక్లెట్లు, బిస్కెట్లు, ఐస్క్రీమ్లు, కూల్డ్రింక్స్ వంటి వాటి ప్రభావం వల్ల కూడా దంతాలు పుచ్చిపోతాయన్నారు. పిప్పళ్ల ఏర్పడుతాయన్నారు.



రోగాలకు కారణం ఒత్తిడే...

శ్రీనిర్వాణ ఆస్పత్రి వైద్యులు వీరేందర్ చిట్టే

నవతెలంగాణ - ఖమ్మం

ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా పనుల ఒత్తిడి వల్ల మానసిక ఆందోళనకు గురై రోగాలకు కారణమవుతున్నాయని డాక్టర్ వీరెందర్ చిట్టే తెలిపారు. ముగ్గురిలో ఒకరికి మానసిక సమస్యలు తలెత్తుతున్నాయని, మానసిక సమస్యల్లో భయం, దడ, ఆందోళన, చనిపోతానేమోనని అనిపిం చడం, నిద్ర సమస్యలు, అతిగా ఆలోచనలు, దు:ఖం ఎక్కువ, చేతులు కడుక్కోవడం, అతిశుభ్రత వంటివి ఎక్కువగా కనిపిస్తున్నాయని వివరించారు. ఒత్తిడి ఎక్కువగా ఉండటం వల్ల మత్తు పదార్థాలు, పొగాకు, ఆల్కాహాల్, గంజాయికి బానిసలవుతున్నారని తెలిపారు. సెక్స్ కోరికలు తగ్గిపోవడం, అంగస్తంభన లేకపోవడం, శీఘ్రస్కలనం, సెక్స్ సమస్యలకు సైడ్ ఎఫెక్ట్ లేకుండా తమ హాస్పిటల్ నందు అత్యాధునిక లేజర్ ట్రీట్‌మెంట్ సౌకర్యం ఉందని తెలిపారు. మంచి ఆహారం, నిద్ర, వ్యాయామం, ఎక్కువ సమయం కుటుంబసభ్యులు, ఫ్రెండ్స్‌తో గడపడం వంటివి చేయాలన్నారు. ఒత్తిడిని జయించాలంటే ఎనిమిది గంటల పనిదినాలు, ఎక్కువసేపు నిద్రించడం, వారంలో 150 నిమిషాలు ఎక్సర్‌సైజ్ చేయడం, రెండురోజులు సెలవు తీసుకొని కుటుంబ సభ్యలతో కలిసిఉండడం వలన ఒత్తిడికి దూరమై మనిషి ఎటువంటి రోగాలు దరిచేరకుండా ఆరోగ్యవంతులుగా ఉంటారు. ఎంత పనిఉన్నా ఒత్తిడికి గురికావద్దని తెలిపారు











అనువిదం... జనపక్షం నవతెలంగాణ Advt Spl. Feature ప్రత్యేక అనుబంధం | 01 సోమవారం, జూలై 2024



జోయాలో ఫెర్టిలిటీ సౌకర్యం...

- సంతాన సాఫల్య కేంద్రం
- నైమా సుల్తానా, వింగ్స్ జోయా నర్సింగ్ హోమ్



నవతెలంగాణ - ఖమ్మం

గర్భిణులు, సంతానం లేని వారికి ప్రత్యేక వైద్యం చేస్తున్నామని వింగ్స్ జోయా నర్సింగ్‌హోమ్ డాక్టర్ నైమా సుల్తానా తెలిపారు. సామాన్యులకు సైతం సంతాన సాఫల్యం చేసుకునేందుకు వింగ్స్ జోయా ఐవీఎఫ్ కేంద్రాన్ని స్థాపించామన్నారు. ఇప్పటి వరకు టాబ్లెట్స్, ఇంజక్షన్స్, ఐవీఎఫ్ పద్ధతి ద్వారా సంతానం సాఫల్యం చేస్తున్నట్లు వివరించారు. 'డాక్టర్స్ డే' సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. తమ హాస్పిటల్‌కు ఖమ్మం, కొత్తగూడెం, వరంగల్, సూర్యాపేట, కృష్ణ తదితర జిల్లాల నుంచి పేషెంట్లు వస్తున్నారని తెలిపారు. ఇటీవల పిల్లలు లేనివారు అధికమయ్యారన్నారు. తాము ప్రారంభించిన ఐవీఎఫ్ కేంద్రం ద్వారా ఎంతోమంది నిరుపేద దంపతులు సైతం సంతాన లేమి నుంచి బయటపడుతున్నారన్నారు. ఇండియాలోనే టాప్ ఇనిస్టిట్యూట్ నుంచి శిక్షణ తీసుకుని సంతాన సాఫల్యకేంద్రం అందుబాటులో ఉంది. అదే వింగ్స్ జోయా ఐవీఎఫ్ అని తెలిపారు. ఐవీఎఫ్, ఇక్సీ వంటి అధునాతన పద్ధతుల్లో ముందుకు వస్తున్నామన్నారు. గర్భసంచి గడ్డలు, ల్యాప్రోస్కోపి, హిస్టిరోస్కోపి సౌకర్యం కూడా ఉందన్నారు. గర్భిణుల అభీష్టం మేరకు సాధారణ డెలవరీలు సైతం చేస్తున్నామన్నారు. క్లిష్టమైన కేసులను సైతం తీసుకుని పరిష్కరిస్తున్నామన్నారు. లాభాపేక్ష లేకుండా వైద్యం చేస్తున్నామన్నారు.



దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఉచిత ఓపీ

- కొల్లి అనుదీప్, ఎంబీబీఎస్, ఎండీ

(జనరల్ మెడిసిన్, క్రిటికల్ కేర్), ఆయు హాస్పిటల్




నవతెలంగాణ- ఖమ్మం

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వైద్య వృత్తి అనేది ఒక సేవా దృక్పథమైన వృత్తి అని ఆయు హాస్పిటల్ డాక్టర్ కొల్లి అనుదీప్ తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రెండు, నాల్గో శనివారాల్లో ఉచిత ఓపీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 'డాక్టర్స్ డే'ను పురస్కరించుకుని 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. దీర్ఘకాలిక వ్యాధులు రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో ఉన్నాయన్నారు. సీజనల్ వ్యాధులకు సాధారణ జబ్బులకు తేడా తెలియకుండా పోయిందన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇల్లు, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. చెత్తాచెదారం, మురుగు లేకుండా చూసుకుంటే దోమల సంతతి వృద్ధి చెందదన్నారు. తద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి జ్వరాలు రాకుండా ఉంటాయన్నారు. జనరల్ వార్డు, ఐసీయూ, వెంటలేటర్ సౌకర్యం ఉందన్నారు. ఇద్దరు స్పెషలిస్టు డాక్టర్లు, ఒక అనస్థసిస్టు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. 24 గంటల ఎమర్జెన్సీ సౌకర్యం కల్పించామన్నారు.
















గుండె పదిలం



- ఛాతిలో నొప్పి, ఆయాసం, కళ్లు తిరగడం లక్షణాలు కనిపిస్తే డాక్టర్‌ను సంప్రదించాలి..
- శ్రీ వెంకటేశ్వర గుండె హాస్పిటల్ వైద్యులు హర్షతేజ పేర్ల

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

గుండె పదిలంగా ఉంటేనే మానవ మనుగడ సాధ్యమని, గుండె సంబంధిత వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఖమ్మంలోని శ్రీ వెంకటేశ్వర గుండె హాస్పిటల్ వైద్యులు హర్షతేజ పేర్ల తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా గుండె సంబంధిత వ్యాధుల లక్షణాలను ఆయన 'నవతెలంగాణ'కు వివరించారు. " గుండె అనారోగ్యంగా ఉందంటే నడిచేటప్పుడు ఛాతిలో నొప్పి వస్తుంది. మెట్లు ఎక్కేటప్పుడు ఆయాసం రావడం, గుండె దడ రావడం, కళ్ల తిరిగి మైకం వచ్చి పడిపోవడం వంటివి గుండె అనారోగ్యంగా ఉందని తెలిపే లక్షణాలు. ఇవి డైలీ రొటీన్ లైఫ్‌లో ఈ లక్షణాలు ఇబ్బంది పెడు తుండే కచ్చి తంగా కార్డియా లజిస్టును కలవాల్సి ఉం టుంది. షుగర్ వ్యాధి, హైపర్‌టెన్షన్, లైఫ్‌స్టైల్స్ వంటివి గుండె జబ్బులు రావడానికి కారణం. లైఫ్‌స్టైల్ అంటే మద్యపానం, ధూమపానం వంటివి తాగడం, గుట్కా, పాన్‌మసాలాలు తినడం వంటివి గుండె జబ్బుకు కారకాలు. హార్ట్ ఎటాక్ రావడానికి ముందు ఛాతిలో బరువనిపించడం, బాగా చెమటలు పట్టడం, కొన్ని సందర్భాల్లో ఉన్నచోట పడిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. ఒక్కోసారి ఎలాంటి లక్షణాలు కూడా లేకుండా హార్ట్‌ప్రాబ్లం రావచ్చు. కొంతమందిలో వాంతులు, విరేచనాలు వంటివి అవుతూ కూడా హార్ట్ ప్రాబ్లం రావచ్చు. ఈ లక్షణాలేవి ఉన్నా వెంటనే గుండె సంబంధిత వ్యాధి నిపుణులను సంప్రదించాలి."

అన్ని యాక్సిడెంట్ కేసులకు వైద్యం



- ఆస్తమాతో అవస్థపడుతున్నారా..?
- మైగ్రెన్‌తో ఇబ్బందా..?
- శ్రీ లక్ష్మీమాధవ హాస్పిటల్‌ను సంప్రదిస్తే పోలా..
- వైద్యులు వరికూటి సుబ్బారావు, డా॥ విమల అంబటి

నవతెలంగాణ- ఖమ్మం

అన్ని రకాల యాక్సిడెంట్ కేసులకు తమ వద్ద వైద్యం లభించునని శ్రీ లక్ష్మీ మాధవ న్యూరో, ఛెస్ట్ అండ్ జనరల్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వరికూటి సుబ్బారావు, డాక్టర్ విమల అంబటి తెలిపారు. 'డాక్టర్స్ డే' సందర్భంగా తమ ఆస్పత్రిలో లభించే వైద్యసేవల గురించి వివరించారు. ఆస్తమా, ఎలర్జీ, టీబీ, హెచ్ఐవీ, బీపీ, షుగర్, జ్వరం, శ్వాసకోశ వ్యాధులు, జనరల్ ఫిజిషియన్ అందించే సేవలను తమ ఆస్పత్రిలో లభిస్తాయని సుబ్బారావు తెలిపారు. దగ్గులో రక్తం పడటం, బ్రాంకైటిస్, క్షయ వ్యాధి, ఇసినోఫియా, ఊపిరితిత్తుల్లో నిమ్ము, న్యూమోనియా, ఊపరితిత్తుల క్యాన్సర్, సీవోపీడీ, ఛాతి నొప్పి, గురక సమస్యలు, ఊపిరితిత్తుల్లో చీము, నీరు పట్టడం, ఇతర శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు వైద్యం లభిస్తుందన్నారు. అన్ని రకాల తలనొప్పులు, మైగ్రెన్‌కు వైద్యసేవలు అందిస్తున్నట్లు డాక్టర్ విమల తెలిపారు. మెడనొప్పి, వెన్నునొప్పి, సయాటిక, తలకు గాయాలు, మెడ, వెన్నుముఖ గాయాలు, యాక్సిడెంట్ కేసులు, మెదడులో గడ్డలు, వెన్నుపాములో గడ్డలు, నరాల బలహీనత, కాళ్ల, చేతల తిమ్మిర్లు, మూర్ఛ, పక్షవాతం, కళ్ల తిరగడం, వాంతాలు, మెదడు, వెన్నుముఖ, టీబీ వ్యాధులు చూడబడునని వివరించారు. హెడ్ ట్రామా, బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ, ల్యామినెక్టమి, డిస్కిక్టమి, స్పైన్ ఫిక్సేషన్, ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీ తదితర సర్జరీలు తమ ప్రత్యేకతగా వివరించారు.

ఎముకలు గట్టిపడాలంటే..

- హెల్తీపై హాస్పిటల్ వైద్యులు చంద్రకాని హరికృష్ణ, డా॥ అపర్ణ

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఎముకలు గట్టిపడాలంటే ఎలాంటి జాగ్రత్తలు, ఆహార పదార్థాలు తీసుకోవాలో హెల్తీపై ఎముకలు, కీళ్ల, వెన్నుముఖ, చేతుల శస్త్రచికిత్స నిపుణులు చంద్రకాని హరికృష్ణ వివరించారు. ఖమ్మంలోని తమ హాస్పిటల్‌లో ట్రామా, ఇలిజారో, ఆర్థోస్కోపి, జాయింట్ రిప్లేస్‌మెంట్ సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఎముకలు గట్టి పడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ హరికృష్ణ వివరించారు. 'మహిళల్లో 30 ఏళ్ల దాటిన తర్వాత ఎముకలు బలహీన మవుతాయి. ఈ సమయంలో విటమిన్ డీతో పాటు కాల్షియం తీసుకోవడం అవసరం. మహిళలకు రోజుకు వెయ్యి మి.గ్రాముల కాల్షియం అవసరం. ఎముకలను దృఢంగా ఉంచుకోవడానికి కాల్షియం సమృద్ధిగా ఉండే పాలు, పెరుగు, చీజ్, చీయా గింజలు, కాటేజ్ చీజ్, బ్రోకలీ, బాదం ఆహారంలో చేర్చుకోవాలి. సీతాఫలం, సపోట వంటి పండ్లలో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. పెరుగు, జున్ను లాంటి పాల ఉత్పత్తులతో పాటు బాదం, పిస్తా, నువ్వులు, పప్పులు, చిరుధాన్యాలు తీసుకోవాలి. వారానికి రెండుసార్లు చేపలు తినాలి. రోజుకు రెండు ఉడక పెట్టిన కోడిగుడ్లు తినాలి. పాలకూర తరచూ తీసుకోవాలి." మంచి ఆహారం తీసుకుంటే ఎముకలు గట్టిపడతాయి.

థైరాయిడ్‌తో ఆందోళన వద్దు..

కావ్య హాస్పిటల్ వైద్యులు కావ్యచంద్ యాలముడి

నవతెలంగాణ- ఖమ్మం



డయాబెటిస్, థైరాయిడ్‌తో ఆందోళన చెందాల్సిన పనిలేదని సంబంధిత వ్యాధి నిపుణులు డాక్టర్ కావ్యచంద్ యాలమూడి స్పష్టం చేశారు. కావ్య ఎమర్జెన్సీ, మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా అనేక రకాల వ్యాధులకు వైద్యం చేస్తున్నట్లు వివరించారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. హాస్పిటల్ ప్రత్యేకతలను ఆమె వివరించారు. థైరాయిడ్ సమస్యలు, బరువు, ఎత్తు, పెరుగదల లోపాలు, నెలసరి ఇబ్బందులు, సంతానలేమి సమస్యలు, గర్భాశయంలో నీటిబుడగలు, ఎముకల బలహీనత, అవాంఛిత రోమాలు, డయాబెటిక్ న్యూరోపతి, కొలెస్ట్రాల్ రుగ్మతలు, పిట్యూటరీ డిజార్డర్స్, మగవారిలో స్థనాల పెరుగుదల, ఇతర హార్మోన్ సమస్యలకు తమ ఆస్పత్రిలో వైద్యసేవలు లభిస్తాయని వివరించారు. తమ హాస్పిటల్‌లో జనరల్ మెడిసిన్, డయాబెటాలజీ, ఎండోక్రిమినాలజీ, 24/7 ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్, ఐసీయూ, పల్లిఏటివ్‌కేర్, పల్మనాలజీ తదితర విభాగాల వారీగా వైద్యసేవలు లభిస్తాయన్నారు.

వర్షాల్లో పిల్లలు స్కూల్‌కు వెళ్తున్నారా..

- జీవనరేఖ హాస్పిటల్ వైద్యులు జంగాల గోపీకృష్ణ, పిల్లల వైద్య నిపుణులు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



వర్షాకాలంలో స్కూల్‌కు వెళ్లే పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని జీవనరేఖ హాస్పిటల్ వైద్యులు జంగాల గోపీకృష్ణ సూచించారు. అయితే పిల్లల వయస్సును బట్టి ఈ జాగ్రత్తల్లో తేడా ఉంటుందన్నారు. 'డాక్టర్స్ డే' సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. " ప్రాథమిక పాఠశాల స్థాయి పిల్లలకు సకాలంలో వ్యాక్సినేషన్ చేయించాలి. మిడిల్, హైస్కూల్ పిల్లలు టైంకి భోజనం చేయడం, భోజనంలో చిన్నపాటి మార్పులు చేస్తూ ఉండాలి. అరగని పదార్థాలు కాకుండా తేలికగా అరిగే పదార్థాలను ఇవ్వాలి. తాగే నీరు పరిశుభ్రంగా ఉండాలి. కాచి చల్లార్చిన నీటినే ఇవ్వాలి. రాత్రి త్వరగా పడుకొని, ఉదయం త్వరగా మేల్కొనాలి. దోమల బారిన పడకుండా చూడాలి. దోమ తెరలు, మస్కిటో కాయిల్స్, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలి. ఎలర్జీ ఉండి జలుబు, దగ్గు వంటివి వచ్చేవారు చల్లని పదార్థాలు, జిగురు పదార్థాలు తీసుకోకుండా ఉండాలి. ఇలాంటి జాగ్రత్తలతో పాటు పిల్లలకేమైనా జబ్బులు ఉంటే వాటికి సంబంధించిన మెడిసిన్స్, జాగ్రత్తలు కూడా తీసుకోవాలి."

రిజిస్ట్రేషన్ భూమిని ఆక్రమించేందుకు యత్నం

- కోర్టులో వారు ఓడిపోయినా కావాలనే దాడులు
- మాకు ఎవరి సహకారమూ లేదు
- చట్టం ప్రకారం ముందుకెళ్తాం
- బాధితుడు వాసిరెడ్డి శ్రీనివాస్‌రావు

నవతెలంగాణ- ఖమ్మం

తమకు చెందిన రిజిస్ట్రేషన్ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని, తమపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వాసిరెడ్డి శ్రీనివాసురావు ఒక ప్రకటనలో ఆరోపించారు. 1997లో వెలుగుమట్ల సర్వే నెంబర్ 494లో రెండు ఎకరాల భూమిని 'మా నాన్న వాసిరెడ్డి నాగేశ్వరరావు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు' అని తెలిపారు. ఫోర్జరీ పత్రాలు సృష్టించి చేపూరి పద్మా సంధ్యారాణి తమ భూమిపై అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. కోర్టులో వారు ఓడిపోయినా కావాలని దాడులు, దౌర్జన్యాలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తునానరు. గతంలో కూడా తాము పలుమార్లు మీడియాకు తమ డాక్యుమెంట్‌లు చూపించామని తెలిపారు. శనివారం తమ భూమిని చదును చేసుకుంటుండగా వారు అక్రమంగా తమపై దాడి చేయడానికి ప్రయత్నం చేశారని ఆరోపించారు. అక్రమంగా జేసీబీలపై దాడి చేసి వాటి అద్దాలను పగల కొట్టారని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో వారిపై ఫిర్యాదు చేశామన్నారు. తమకు ఏ పార్టీ నాయకులు కానీ, ఏ సంఘం నాయకులు కానీ సహకారం ఇవ్వలేదని తెలిపారు. చట్టం ప్రకారం తాము ముందుకు వెళ్తాం అని స్పష్టం చేశారు.



మానవాళి అభివృద్ధికి సోషలిజమే స్థిరమైన మార్గం

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్

నవతెలంగాణ- ఖమ్మం

దేశంలో పేదలు, కష్టజీవులు మధ్యతరగతి వర్గాల ప్రజల జీవన ఆర్థిక విధానం చిన్నాభిన్నం అవుతుందని, ప్రజల మానవాళి సమస్యల పరిష్కారం సోషలిస్టు వ్యవస్థలోనే ఉంటుందని, ఆ ప్రభుత్వ సాధన కోసం ప్రతి ఒక్కరు ఈ దోపిడీ పాలకవర్గాలపై పోరాటం నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అన్నారు. రెండో రోజు ఖమ్మం త్రీ టౌన్ సిపిఎం కార్యకర్తల రాజకీయ శిక్షణా తరగతులు పార్టీ త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. పార్టీ ప్రజాసంఘాల నిర్మాణం అనే అంశంపై క్లాస్ యర్రా శ్రీకాంత్ బోధించారు. పెట్టుబడుదారి పాలన విధానాల కారణంగా కార్పొరేట్ శక్తులు, భూస్వామ్యశక్తులు ఆర్థికంగా బలపడుతున్నాయని, దేశంలో ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, సరళీకరణ ఆర్థిక విధానాలు ఫలితంగా నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఫలితంగా ప్రభుత్వరంగం దెబ్బతిని ప్రజల జీవన విధానంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందని, ఈ తప్పుడు విధానాలు కార్పొరేట్ శక్తులకు, మతోన్మాదశక్తులకు ఉపయోగపడే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వివరిస్తున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశంలో ప్రజలందరినీ ఐక్యం చేసి జనతా ప్రజాస్వామిక విప్లవం ద్వారా దేశంలో అన్ని వర్గ ప్రజల్ని చైతన్యం చేస్తూ ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ఈ దోపిడీ రాజ్యాంగ నుండి సోషలిస్టు రాజ్యాంగ కోసం కృషి చేయాలని అన్నారు. సోషలిస్టు వ్యవస్థలో నిరుద్యోగం ఉండదని, దరిద్రం ఉండదని, అందరికీ అన్ని సౌకర్యం కల్పించే సోషలిస్టు వ్యవస్థ కోసం ఉద్యమించాలని అన్నారు. రెండో క్లాసు ఆర్థిక విధానాలు ప్రజలపై ప్రభావం అనే అంశంపై జిల్లా అకాడమిక్ కన్వీనర్ బండారు రమేష్ బోధించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, పార్టీ త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాస్‌రావు, బండారు యాకయ్య, 35వ డివిజన్ కార్పొరేటర్ వెల్లంపల్లి వెంకట్రావు, బండారు వీరబాబు, ఎస్‌కే సైదులు, పత్తిపాక నాగ సులోచన, శీలం వీరబాబు, ఎస్.కె ఇమామ్. త్రీ టౌన్ కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




పట్టణ ప్రాంతాల్లో మహిళలకు 'ఉపాధి' చూపాలి

- పొదుపు సంఘాలకు వడ్డీలేని రుణాలివ్వాలి
- ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి
- మహిళల సమస్యలపై 'ఐద్వా' సర్వే

నవతెలంగాణ-సత్తుపల్లి

పట్టణ ప్రాంతాల్లో ఉపాధి దొరక్క కుటుంబ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా) జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐద్వా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహిళా సమస్యలపై భారతి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా సత్తుపల్లి పట్టణంలోని పలు ప్రాంతాల్లో సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సర్వే కార్యక్రమంలో భాగంగా ఆమె ఐద్వాలో మహిళలను సభ్యులుగా చేర్చుకుంటూ సభ్యత్వాలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ పొదుపు సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు ప్రభుత్వం వడ్డీలేని రుణాలను అందించాలన్నారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు కల్పించడాన్ని ఆమె అభినందిస్తూ బస్సు సర్వీసులను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం వచ్చింది గనక తక్షణమే వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు చెరుకు కుమారి, ప్రభావతి, చావ కవిత పాల్గొన్నారు.



దేశాన్ని ఆర్థికంగా దెబ్బ తీసే మోడీ విధానాలు

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్

నవతెలంగాణ- ఖమ్మం

నూతన ఆర్థిక విధానాలు ఫలితంగానే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకాయని సీపీఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ అన్నారు. ఆదివారం ఖమ్మం సుందరయ్య భవన్‌లో పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రెండు రోజుల రాజకీయ శిక్షణా తరగతుల్లో భాగంగా నూతన ఆర్థిక విధానాలు- ప్రజలపై భారాలు అనే అంశంపై క్లాస్ బోధించారు. ప్రపంచ బ్యాంకు సంస్కరణలను వేగవంతంగా మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందని, ఈ నూతన సంస్కరణలు ఫలితంగా ప్రజలపై ఆర్థిక భారాలు పెరుగుతాయన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఇతర వస్తువుల ధరలు విపరీతంగా బిజెపి పాలనలో పెరిగాయని, భారతదేశంలో మూడవ సారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఇక ప్రజా సమస్యలు పరిష్కారం చెయ్యకుండా నిత్యం మతాల మధ్య చిచ్చు పెట్టే పనిలో ఉండటం వల్ల, మతోన్మాదం పెరిగి దేశం అంతా అల్లకల్లోలం కావడం ఖాయమని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరగబోయే ప్రజా ఆందోళనలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, నాయకులు డి.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను ప్రజలే కాపాడుకోవాలి

- ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు
- నిబద్ధత కలిగిన ఉద్యోగిగా పని చేశారు
- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి

నవతెలంగాణ-ఎర్రుపాలెం

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల హాజరు శాతం తగ్గుతుందని, భవిష్యత్తులో ఈ పరిస్థితి కొనసాగితే ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువ ప్రాంతాలలో కనుమరుగవుతాయని ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపైన ఉందని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన ఉ పాధ్యాయులు టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు బండారుపల్లి రాజారావు పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని పాఠశాల సహ ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు అధ్యక్షతన చొప్పకట్లపాలెం గ్రామంలో గల పాఠశాల నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చావ రవి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని అన్నారు. రాజారావు 23 సంవత్సరాలు పైబడి ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధత కలిగిన ఉద్యోగిగా



పని చేశారని అన్నారు. ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదగడానికి కృషి చేశారని అన్నారు. యుటిఎఫ్ సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా ఉపాధ్యాయ సమస్యలపై వివిధ సందర్భాలలో జరిగిన పోరాటాలలో చురుకుగా పాల్గొని ఉపాధ్యాయులలో చైతన్యం నింపారని అన్నారు. రాజారావు సేవలు భవిష్యత్తులో ఉపాధ్యాయ సంఘానికి ప్రజలకు ఉపయోగపడాలని పేదల జీవితాలలో వెలుగులు నింపాలని కష్ట జీవులకు అండగా ఉండాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో నానాటికి పిల్లల సంఖ్య తగ్గిపోతుంది అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కేజీ తరగతులు ఈ విద్యా సంవత్సరంలోని ప్రారంభించాలని కోరారు. స్కావెంజర్లను ప్రభుత్వం నియమించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులు ప్రమోషన్, బదిలీలపై వెళ్లిన ఖాళీలను వెంటనే పూర్తి చేయాలని, ఉపాధ్యాయులను నియమించి ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తుని చక్కదిద్దాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నాగూర్ వలి, మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్, మండల అధ్యక్ష కార్యదర్శులు అనుమోలు కోటేశ్వరరావు, బండారు నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, కోశాధికారి లంకా నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు రాజేష్, మహేంద్ర కుమార్, సురేష్, నీలం అజయ్ కుమార్, సైదారావు, మధిర మండల అధ్యక్ష కార్యదర్శులు వినోద్‌రావు, వీరయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు ఆంజనేయులు, మీరాఖాన్, సాంబయ్య, హెచ్ఎస్ శర్మ, మాజీ జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, కస్తూరిబాయి, రాజారావు, కుటుంబ సభ్యులు రామారావు, రమణయ్య, కోటేశ్వరరావు, కృష్ణారావు, మణికుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విస్తృత సేవలందిస్తున్న సత్తుపల్లి 'లయన్స్‌క్లబ్'

- 220 రోజుల పాటు వీల్స్ ఆన్ మీల్స్ కార్యక్రమం
- నేత్రాలను సేకరించి 200 మందికి కంటిచూపు
- లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శివప్రసాద్

నవతెలంగాణ-సత్తుపల్లి

ప్రపంచ వ్యాప్తంగా విస్తృత సేవలందిస్తున్న లయన్స్‌క్లబ్ సత్తుపల్లిలో కూడా అనేక సేవా కార్యక్రమాలకు సమాజానికి అందిస్తోందని ఆ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సి.హెచ్. శివకుమార్ అన్నారు. ఆదివారం స్థానిక కళాభారతిలో క్లబ్ సత్తుపల్లి బాధ్యుడు దొడ్డా కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన 31వ చార్టర్ నైట్ వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే వీల్స్ ఆన్ మీల్స్ కార్యక్రమాన్ని 220 రోజుల పాటు నిర్వహించి పేద వర్గాలకు ఉచిత అల్పాహారం అందించారన్నారు. పట్టణంలో పలువురి పేదల కోరిక వీల్స్ ఆన్ మీల్స్ కార్యక్రమం కొనసాగిస్తున్నామన్నారు. ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్‌గా పాల్గొన్న క్లబ్ పీడీజీ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ యేడాది కాల వ్యవధిలో నేత్రదానాల ద్వారా 112మంది మృతుల నుంచి సేకరించిన నేత్రాలను 200మందికి అమర్చి కంటిచూపును లయన్స్‌క్లబ్ ద్వారా ప్రసాదించడం మహాద్భాగ్యమన్నారు.

వనమహోత్సవాన్ని విజయవంతం చేయండి
: డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ



కార్యక్రమాలను స్వచ్ఛంద సంస్థలు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కోరారు. లయన్స్‌క్లబ్ వేడుకల్లో ఆయన విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనేక సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్‌క్లబ్‌కు తాము కూడా అండగా ఉంటామని దయానంద్ విజయకుమార్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దయానంద్ లయన్స్‌క్లబ్ సేవలను అభినందించారు.

లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

2024-25 యేడాదికి సంబంధించి సత్తుపల్లి లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం డిస్ట్రిక్ట్ గవర్నర్ సమక్షంలో ఎన్నుకునానరు. అధ్యక్ష, ప్రధాన, ఆర్థిక కార్యదర్శులుగా పెనుగొండ రమేశ్, దాసరి ఉమామహేశ్వరరెడ్డి, రవి ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ బాధ్యులను సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ బాధ్యులు కొత్తూరు ప్రభాకరరావు, దారా కృష్ణారావు, గంద్ర సోమిరెడ్డి, కొఠారు చలపతిరావు, మందపాటి ప్రభాకరరెడ్డి, కొత్తూరు సత్యనారాయణ, జంగా సత్యనారాయణ, వెల్ది జగన్మోనరావు, దారా సరస్వతి, దొడ్డా రమ, గంద్ర జయ పాల్గొన్నారు.

గాయపడిన విద్యార్థికి అధ్యాపకుల సాయం

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లికి రామగిరి సంపత్ కారేపల్లి ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. నాలుగు రోజుల క్రితం లారీ ఢీకొని తలకు గాయమై మెదడు దెబ్బతగలటంతో ఆసుపత్రిలో జీవచ్ఛవంగా పడి ఉన్నాడు. వైద్యం చేయించటానికి తండ్రి లేడు, తల్లికి ఆర్థిక స్థోమత లేక తల్లడిల్లుతుందని తెలుసుకున్న కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు తమ విద్యార్థి వైద్యం కోసం సాయం చేయటానికి ముందుకొచ్చారు. ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం ఆధ్వర్యంలో ఇప్పటి వరకు రూ.62,531లను అధ్యాపకులు బాధిత కుటుంబానికి అందజేశారు. తమ కళాశాల ఆధ్యాపకులతో పాటు విద్యార్థులు కూడా తమ తోటి మిత్రుడిని కాపాడుకోవటానికి ఆర్థిక సాయం చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఆర్థికసాయం చేసిన వారిలో కేఎస్.రామారావు, అనిత, నాగేశ్వరరావు, చీన్యా, రాజకుమారి, సాగర్, కలాం ప్రసాద్ తదితరులు ఉన్నారు.

గీత కార్మికునికి గాయాలు

నవతెలంగాణ-ముదిగొండ

మండలపరిధిలోని వనంవారి కిష్టాపురం గ్రామానికి చెందిన సోమగాని శంకర్ గౌడ్ అనే కల్లుగీత కార్మికుడు సమీప గ్రామమైన ముత్తారంలో కల్లు కోసం తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు జారిపడి కిందపడటంతో రెండు కాళ్లు విరిగి తీవ్ర గాయాలైనాయి. క్షతగాత్రుడు శంకర్‌గౌడ్‌ను కుటుంబసభ్యులు 108 అంబులెన్స్‌లో చికిత్స కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

సీజనల్ వ్యాధులు... పిల్లల ఆరోగ్యం

వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యంపై దృష్టి ఉండాలి

లంకాసాగర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ కిరణ్‌కుమార్

నవతెలంగాణ-సత్తుపల్లి



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు వారి ఆరోగ్య విషయాలపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపాలని లంకాసాగర్ ప్రాథమిక వైద్యశాల మెడికల్ ఆఫీసర్ సిహెచ్.కిరణ్ కుమార్ అన్నారు. డాక్టర్ డే సందర్భంగా డాక్టర్ కిరణ్‌కుమార్ 'నవతెలంగాణ' ప్రతినిధితో పిల్లల ఆరోగ్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితరాంశాలపై ముచ్చటించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల ప్రభావం చిన్నపిల్లలపై ఎక్కువగా ప్రభావం చూపుతాయన్నారు. ఈ సీజన్‌లో పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. తరచుగా తడవడం మూలంగా ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు సోకుతాయన్నారు. వీటితో పాటు సీజనల్‌గా వచ్చే వ్యాధులు జ్వరం, శ్వాసకోశ, స్టమక్ అలర్జీ సమస్యలు వస్తూ ఉంటాయన్నారు. పిల్లలకు పరిశుభ్రత విషయాలపై అవగాహన కలిగించాల్సి ఉంటుందన్నారు. వర్షాకాలంలో పిల్లలకు గోరువెచ్చని శుద్ధజలాన్ని తాగించాలని డాక్టర్ కిరణ్‌కుమార్ స్పష్టం చేశారు. డెంగీ, మలేరియా తదితర వ్యాధులు సోకకుండా దోమల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ఎక్కువ శాతం దోమల కారణంగా, ఆహారం కలుషితం ద్వారా సంక్రమిస్తాయన్నారు. నివసిస్తున్న పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలం పిల్లలకు ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు సోకకుండా ఉండటానికి తడిబట్టలు వేయరాదన్నారు. తడిలేకుండా పొడిగా ఉండటానికి ఆరుబయట ఆరబెట్టాలన్నారు. కాళ్లు, చేతులు సబ్బుతో శుభ్రంగా కడుకున్న తరువాతే భోజనం పెట్టాలన్నారు. ఫాస్ట్, జంక్ ఫుడ్స్ ఇవ్వకూడదన్నారు. పసిపిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంటుందన్నారు. వాళ్లకి కడుపునొప్పి వచ్చినా, ఇతరత్రా శరీరంలో ఉన్న ఇబ్బందులను చెప్పుకోలేని పరిస్థితిలో ఉంటారు కాబట్టి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని, ఆలస్యం అయినకొద్దీ పిల్లల ఆరోగ్య పరిస్థితి జఠిలమవుతుందని డాక్టర్ కిరణ్‌కుమార్ స్పష్టం చేశారు.

దుకాణ సముదాయం విషయమై వివాదం

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో వ్యాపార సముదాయం(దుకాణం గది) విషయమై వివాదంతో మహిళ కిరోసిన్ డబ్బతో వ్యాపార కాంప్లెక్స్ ముందు అందోళనకు దిగిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. దానికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లోని సాయిలు మాస్టర్ కాంప్లెక్స్ లో ఒక గది అందోళన చేసిన మహిళకు సంబంధించినది. ఆ గదిని దాని పక్కనే ఉన్న వ్యాపారికి కొన్ని సంవత్సరాల క్రితం తాకట్టు పెట్టి పైకం తీసుకున్నారు. అప్పు పైకం చెల్లించక పోవటంతో వ్యాపారి ఆ గదిని పూర్తిగా స్వాధీనం చేసుకోని మార్పులు చేర్పులు చేసుకున్నాడు. గదిని తాకట్టుపెట్టిన వారు తాము అప్పుచెల్లిస్తామని తమ గదిని తమకు అప్పగించాలని చెప్పినా వ్యాపారి గదిని అప్పగించకుండా బెదిరిస్తున్నాడంటూ తాకట్టుపెట్టిన వారు ఆందోళనకు దిగారు. తమకు తాకట్టుపెట్టిన షాపు ను కొనుగోలు చేయటం జరిగిందని, దీనిపై కోర్టులో కూడా కేసు నడుస్తుందని వ్యాపారి సంబంధికులు తెలిపారు. కారేపల్లిలో ప్లాట్ల రేట్లు పెరగటంతో షాపు తాకట్టుపెట్టి తర్వాత అమ్మి ఇప్పుడు దానిపై వివాదం చేస్తున్నారని వ్యాపారి సంబంధికులు ఆరోపించారు. వివాదం నడుస్తుండటంతో పోలీసులు అప్రాంతానికి చేరుకోని ఇరువర్గాలను సముదాయిస్తూ సివిల్ మేటర్ కోర్టు ద్వారా తేల్చుకోవాలని అప్పటి వరకు వివాదం చేయవద్దని సూచించారు.

ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు కృషి

- బిఆర్ఎస్ బలహీనత బిజెపికి బలమైంది
- నిరంతరంగా రాజకీయ సైద్ధాంతిక శిక్షణ
- బొగ్గు బ్లాకుల వేలం పై ఐదు నుంచి ఆందోళనలు
- విలేకరుల సమావేశంలో కూనంనేని

నవతెలంగాణ-ఖమ్మం

తెలంగాణలో రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు సిపిఐ ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతుందని, అందుకు తగిన కార్యాచరణ రూపొందించనున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఆదివారం ఖమ్మంలోని సిపిఐ రాష్ట్ర సమితి సమావేశ నిర్ణయాలను ఆదివారం సప్తపది ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీ అంతర్భాగంగా ఉందని చైతన్యవంతమైన ఈ రాష్ట్రంలో బిజెపికి అవకాశం దక్కదన్నారు. నిర్మాణం లేకుండా సెంటిమెంట్‌పై ఆధారపడిన బిఆర్ఎస్ అధికారంలో లేకుండా బతకడం కష్టమని సాంబశివరావు తెలిపారు. కాంగ్రెస్ లేదా ఇతర రాజకీయ పక్షాలకు ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు సిపిఐకి అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఉమ్మడి 10 జిల్లాల్లోను కమ్యూనిస్టు పార్టీకి నిర్మాణం ఉందని, దానిని మరింత విస్తృత పరిస్తే ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు అవకాశం ఉందన్నారు. పొత్తులు అనివార్యమవుతున్నాయని కాని ఇదే సమయంలో ఇతరులపై ఆధారపడే అవకాశం రాకుండా భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో పార్లమెంటు



ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే కమ్యూనిస్టులు బలంగా ఉన్నచోట కాంగ్రెస్ భారీ మెజార్టీతో విజయం సాధించిందని, కమ్యూనిస్టులు బలహీనంగా ఉన్నచోట బిజెపి గెలిచిందన్నారు. కాంగ్రెస్ సైతం ఈ వాస్తవాన్ని గుర్తించాలని, పలుకుబడి కలిగి ప్రజల్లో సానుకూల భావనతో ఉన్న కమ్యూనిస్టులను గుర్తించాలని, డిఎంకె మాదిరి మిత్రపక్షాలకు కూడా సరైన అవకాశాలు కల్పించాలని సూచించారు. కమ్యూనిస్టుల కార్యాచరణ, బిజెపి వ్యతిరేక ప్రచారం నిర్వహించడం వల్లనే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి బలం గణనీయంగా తగ్గిందని తెలిపారు. బిజెపి మతోన్మాద ప్రచారాన్ని తిప్పికొడుతూ దేశ వ్యాప్తంగా ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అంశాల వారీగా మద్దతునిస్తూనే ప్రజా సమస్యలు ముఖ్యంగా సంఘటిత, అసంఘటిత కార్మిక - వర్గం, రైతులు, కూలీలు, మధ్య తరగతి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడతామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపియేతర రాజకీయ శూన్యతను భర్తీ చేసేందుకు సిపిఐ సిద్ధమవుతుందన్నారు. ఇందుకోసం ఒక పక్క ఆందోళనలు మరో పక్క సైద్ధాంతిక శిక్షణ ప్రచారాలను ముమ్మరం చేస్తామని ఆయన తెలిపారు. బొగ్గు బ్లాకుల విషయంలో బిజెపి, బిఆర్ఎస్‌ది ఒక్కటే వైఖరి అని, బిజెపి ఎంఎండిఆర్ చట్టాన్ని తీసుకువస్తుంటే బిఆర్ఎస్ మద్దతునిచ్చిందని తెలిపారు. బొగ్గు బ్లాకుల వేలం రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే మొదలైందని, కోయగూడెం అరవిందో కంపెనీకి మరో చోట అవంతి కంపెనీకి కట్టబెట్టి ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని ఆయన తెలిపారు. బొగ్గు బావుల విషయంలో బిజెపికి చెందిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అబద్ధాలు చెప్పడంలో మోడీనే మించి పోయారన్నారు. ఇతర రాష్ట్రాల్లో స్థానిక ప్రభుత్వాలకు బొగ్గు ఉత్పత్తిని అప్పగించినప్పుడు తెలంగాణలో ఎందుకు ఇవ్వరని ఆయన ప్రశ్నించారు. చట్ట విరుద్ధమైన బొగ్గు బ్లాకుల వేలాన్ని అడ్డుకుంటామన్నారు. వేలాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల ఐదు నుంచి ఆందోళనలు చేస్తామని తెలిపారు. జూలై ఐదున కలెక్టరేట్లను దిగ్బంధిస్తామని, సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో ఆందోళనలు చేస్తామని, బొగ్గు బ్లాకుల వేలాన్ని ఉపసంహరించుకునేంత వరకు తమ ఆందోళన కొనసాగుతుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు ఒకటిన కలెక్టరేట్లను ముట్టడించాలని సిపిఐ నిర్ణయించిందన్నారు. సమావేశంలో తీసుకున్న కార్యాచరణను అమలు చేస్తూ హన్మకొండలో పార్టీ నిర్మాణ కౌన్సిల్లు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి, కార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు, పర్స పద్మ తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, బాల మల్లేష్, బాల నర్సింహా, కె. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మెదడుకు రక్తప్రసరణ ఆగితే స్ట్రోక్

- స్పర్శ న్యూరో, ఎమర్జెన్సీ హాస్పిటల్ వైద్యులు
- డా. అప్పారావు అనుమోలు, న్యూరో ఫిజిషియన్

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



బ్రెయిన్ అటాక్ అందరూ అనుకొన్నట్లు గుండె పోటు కాదని.. బ్రెయిన్ అటాక్ అనేది మెదడుకు రక్తప్రసరణ తగ్గడం లేదా రక్తనాళం చిట్లిపోవడం ద్వారా సంభవిస్తుందని ఖమ్మంలోని స్పర్శ న్యూరో, ఎమర్జెన్సీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అప్పారావు అనుమోలు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. తలనొప్పి, ఫిట్స్, పక్షవాతం, మెదడు, వెన్నెముక, నరాల సమస్యలకు తమ ఆస్పత్రిలో వైద్యం లభిస్తుందన్నారు. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే.. మెదడుకు రక్త ప్రసరణ ఆగిపోవడం వలన కణాలు, ఆక్సిజన్ (ప్రాణ వాయువు) అందక చని పోతుంటాయి. ఈ కణా లు పనిచే యకపోవటం వలన రోగికి ఇబ్బందులు వస్తాయి. 8 శాతం మందిలో రక్తనాళాలు మూ సుకుపోయి, రక్తప్రసరణ ఆగిపోవటం వలన మెదడు పోటు వస్తుంది. 20 శాతం మందిలో మాత్రం రక్తనాళాలు చిట్లిపోయి వస్తుంది. ఇలా రక్తనాళాలు చిట్లిపోయిన వారికి ప్రాణానికి ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

ఏ రకంగా అవయవాలకు ముప్పు..

మెదడు పోటు వలన కాలు, చేయి పడిపోవడం, శరీరంలో ఒకపక్క స్పర్శ పోవటం, మాట్లాడలేకపోవటం, గుర్తులేక పోవటం, మరపురావటం, తూలిపడిపోతుండటం, కళ్ళు తిరగడం. ఆహారం మింగలేకపోవటం, చూపుపోవటం లాంటి అనర్థాలు జరగవచ్చు.

ఎవరిలో వచ్చే అవకాశాలున్నాయి...?

అధిక రక్తపోటు (హై బ్లడ్ ప్లజర్) మధుమేహం, (షుగర్ వ్యాధి) అధిక కొవ్వు శాతం, గుండె జబ్బు ఉన్నవారితో పాటు ధూమపానం (స్మోకింగ్), మద్యపానం (ఆల్కహాల్) అలవాటు ఉన్నవారిలో బ్రెయిన్ అటాక్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన 4 గంఎఎల లోపు హాస్పిటల్ కు వస్తే ఈ మధ్యకాలంలో బ్రెయిన్ అటాక్ కు కొత్తమందులు వచ్చాయి. కొన్ని మందులు మొదటి నాలుగు గంటలలోపు ఇవ్వవలసి వుంటుంది. దీని వలన నష్టాన్ని చాలా వరకు నివారించవచ్చును. ప్రపంచవ్యాప్తంగా జరిపిన పరీక్షల్లో, మొదటి గంటలో వైద్యం మొదలు పెడితే 30-40 శాతం మందిలో పూర్తిగా ఐజబ్బు తగ్గినట్లు నిర్ధారించారు. ఫిజియో థెరఫీ చాలా అవసరం. ఒకసారి బ్రెయిన్ అటాక్ వస్తే, అటువంటి రోగికి మరలా వచ్చే అవకాశం ఉంది. తిరిగి రా కుండా ఉండాలంటే, మందులు తప్పనిసరిగా ప్రతిరోజు వాడాలి. మొదటిసారి స్ట్రోక్ వస్తే కోలుకొన్నంతగా రెండోసారి కోలుకోకపోవచ్చు. కాబట్టి వైద్యుని సలహా పాటించండి.

లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆస్పత్రికి చేర్చాలి..

శరీరంలో ఒక పక్క తిమ్మిరిగా వుండటం, ఏదైనా వస్తువును సరిగ్గా పట్టుకోలేకపోవటం, నడకలో ఇబ్బందిగా వుండటం, మాట తడబడటం లాంటివి వస్తే వెంటనే వైద్యుని సంప్రదించాలి. ఒక్కోసారి రోగికి తెలియకపోవచ్చు. ప్రక్కన ఉన్నవారు ఎవరైనా గుర్తిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలి.

ఇతర లక్షణాలు..

ఎదుటి వారు చెప్పేది అర్థం చేసుకోలేకపోవటం. రెండు కళ్ళలో చూపు తగ్గిపోవటం, తూలిపోవడం, పడిపోతుం డటం అకస్మాత్తుగా తీవ్రమైన తలనొప్పి రావటం, ఆహారం మింగలేకపోవడం తదితర లక్షణాలు కూడా బ్రెయిన్ అటాక్ అవ్వచ్చును. వెంటనే వైద్యుని సంప్రదించవలెను.

వెంటనే సంప్రదించాలి..

బ్రెయిన్ అటాక్ వైద్యపరంగా అత్యవసర స్థితి (ఎమర్జెన్సీ), ప్రతి క్షణం చాలా విలువైనది. ఎక్కువసేపు రక్తప్రసరణ జరగకపోతే ఎక్కువ శాతం మెదడు దెబ్బతింటుంది. వైద్యం వెంటనే ప్రారంబిస్తే ప్రాణాల్ని రక్షించటమే కాకుండా, అనేక నష్టాల్ని/అవాంతరాల్ని నివారించవచ్చును. అందువలన వెంటనే సంప్రదించాలి.



ఘనంగా జాతీయ సంఖ్యాకశాస్త్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

మండలంలోని కోదాడ క్రాస్ రోడ్డు వద్ద గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల నందు జాతీయ సంఖ్యాకశాస్త్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంట్రిబ్యూషన్ ఆఫ్ ది ఇండియన్ స్టాటిస్టిక్స్ అనే అంశాన్ని ఆన్లైన్ ద్వారా నిర్వహించారు. ఈ వెబ్‌నార్‌కు ముఖ్యఅతిథిగా సతీష్ కుమార్ స్టాటిస్టిక్స్ యూనివర్సిటీ ఆఫ్ కేరళ వారు పాల్గొని విద్యార్థులకు అనేక అంశాలు వివరించారు. ఈ వేబినార్‌లో పాల్గొన్న విద్యార్థులు అనేక రంగాల్లో అనేక అవకాశాలను అందుకొని ముందంజలో ఉంటారని తెలిపారు. విద్యార్థులకు ఉపయోగపడే ఇలాంటి సెమినార్లను మిగతా డిపార్ట్మెంట్ వారు కూడా నిర్వహించాలని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.చంద్రబాబు, కె.రాజు, ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి, ఐ.గీత, జి.స్వప్న, కే.సులోచన రాణి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
సోమవారం | జులై 01, 2024 | www.navatelangana.com



రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి

నవతెలంగాణ-కల్లూరు

పట్టణంలో మహేష్, వంశీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నక్షత్ర డిలైట్ ఫుడ్ ఫ్యామిలీ ఫన్ నూతన రెస్టారెంట్‌ను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయ దయానంద్ ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు పసుమర్తి చంద్రరావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, భాగం ప్రభాకర్‌చౌదరి, ఆలకుంట నరసింహారావు, పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశానికై ఆహ్వానం

- రెండో తేదీన జిల్లా స్థాయి సెలక్షన్స్

నవతెలంగాణ-కల్లూరు

జిల్లాలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో 4 వ తరగతి చదువుతున్న ఆసక్తి గల విద్యార్థులకు రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశం పొందటానికి జిల్లాస్థాయి సెలక్షన్స్ ఈనెల 2 న ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియం లో ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్టు పసుపులేటి వీరరాఘవయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా నుంచి 20 మంది బాలురు, 20 మంది బాలికలు రాష్ట్రస్థాయి సెలక్షన్స్‌కు ఎంపిక చేయబడతారని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ సమాచారాన్ని తమ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు. సెలక్షన్స్‌కు హాజరయ్యే ఆసక్తి గల విద్యార్థులు తమ ఆధార్ కార్డు, పుట్టిన తేదీ సర్టిఫికెట్ లేదా బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, మూడవ తరగతి ప్రోగ్రెస్ కార్డ్‌తో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలు, ఒక పాస్‌పోర్ట్ ఫోటో తీసుకొని రావాలని పేర్కొన్నారు. జూన్ 28, 29 న జరిగిన సెలెక్షన్స్‌లో పాల్గొని ఎంపిక కాలేకపోయిన వారు కూడా ఈ సెలెక్షన్స్‌కు హాజరుకావచ్చు. పేర్కొన్నారు.

బిల్డింగ్ తాపీ మేస్త్రి యూనియన్ సమావేశం

నవతెలంగాణ-మధిర



పట్టణంలో బిల్డింగ్ తాపీ మేస్త్రి యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ తాపీ మేస్త్రీలను యూనియన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు కాళేశ్వరరావు మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇన్సూరెన్స్ వంటి పథకాలు ప్రవేశపెట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసాపై అభిప్రాయాల సేకరణ

నవతెలంగాణ-కల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని రైతు భరోసా పై మండలంలోని కల్లూరు, చిన్న కోరుకొండి, సహకార సంఘాలలో ఆదివారం రైతుల అభిప్రాయాలు సేకరించారు. కల్లూరు సొసైటీ ప్రత్యేక మహాజనభ సొసైటీ అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావు, అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. సమావేశంలో జిల్లా రిజిస్టర్ నీరజ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీదేవి, కళ్యాణి, శంకర్, పాల్గొని రైతుల నుండి అభిప్రాయం సేకరించారు. తొలత ఈ కార్యక్రమం గురించి వ్యవసాయ అధికారి ఎం.రూప, రైతులకు వివరించారు. రైతు నుండి అభిప్రాయం సేకరించి తీర్మానం చేశారు. తీర్మానం ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కొండలరావు, సీఈవో బీ. శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

చిన్న కోరుకొండలో...

చిన్నకోరుకండి సొసైటీ ప్రత్యేక మహాజనసభ అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వరంగల్ డిప్యూటీ రిజిస్టర్ వాచానాయక్, ఖమ్మం అసిస్టెంట్ రిజిస్టర్ సందీప్, సీనియర్ ఇన్స్‌పెక్టర్ మౌలానా, పాల్గొన్ని రైతు భరోసా పథకంపై రైతు నుండి అభిప్రాయాలు సేకరించి సొసైటీ తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ యాలాద్రి, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

చెన్నూరులో వరల్డ్ కప్ విజయోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-కల్లూరు

భారత జట్టు టీ20 వరల్డ్ కప్ విజేతలుగా నిలిచిన సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలోని క్రికెట్ అభిమానులు ఆనందోత్సాహాలతో ర్యాలీ నిర్వహించి, సంబరాలు నిర్వహించారు. స్థానిక ఉపాధ్యాయుడు దంతాల సుధాకర్ రూపొందించిన టీ20 వరల్డ్ కప్ నమూనాతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టి క్రికెట్ పట్ల తమ అభిమానాన్ని ప్రదర్శించి భారత జట్టుకు శుభాకాంక్షలు తెలియజేశారు. చెన్నూరు చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు కొడవటి నాగేశ్వరావు మాట్లాడుతూ ఇండియా వరల్డ్ కప్ గెలవడం చాలా ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్రికెట్ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ ముత్తారం గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ముదిగొండ

మండలపరిధిలోని ముత్తారం గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు నూకల నాగేశ్వరావు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో జిల్లా, మండల, గ్రామ కమిటీలు పునర్నిర్మాణం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వ్యవస్థాపకాధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీలు నిర్మాణం చేస్తున్నామన్నారు. ఈ నెల 7న వరంగల్ కేంద్రంగా జరిగే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కార్యకర్తల కవాతును జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నారపొంగు నరేందర్, ఉపాధ్యక్షులు అమరగాని రామారావుగౌడ్, ప్రధాన, సహాయ కార్యదర్శులుగా కే. నాగరాజుమాదిగ, ఎల్.గోపి మాదిగ, ప్రచార కార్యదర్శి పీ.సుధాకర్ మాదిగ, గౌరవ అధ్యక్షులుగా నారపొంగు శ్రీను, నారపొంగు జాని, గౌరవ సలహాదారులుగా ఎల్.వెంకటేశ్వర్లు, నారపొంగు కిరణ్, అడపా నాగేంద్రబాబు మాదిగ, ఎల్.ప్రసాద్, తోపాటు మరో 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల నాయకులు పడిశాల నాగేశ్వరరావు, ఎల్.వీరభద్రం, బొడ్డు అనిల్ మాదిగ, నవీన్, ఉపేందర్, నాగరాజు, శివ, ప్రకాష్, విజయ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

పంటలకు ప్రాణం పోసిన వర్షం

- ఆనందంలో అన్నదాతలు

నవతెలంగాణ-ముదిగొండ



మండలంలోని గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వానాకాలం పంటల సీజన్లో అన్నదాతలు సాగు చేసిన పత్తి, పెసర పంటలకు వాన ప్రాణం పోసింది. దీంతో అన్నదాతలు సంతోషంతో హర్షం వెల్లబుచ్చారు. ఈఏడాది వానాకాలం పంటల సీజన్లో అడపాదడపా పడిన తొలకరి జల్లులకు రైతులు పత్తి, పెసర పంటలు సాగు చేసారు. పత్తి విత్తు విత్తిన నాటినుండి వానలు వెనక పట్టు పట్టడంతో విత్తన పత్తి, విత్తు కొంత మొలకెత్తి, మరి కొంత మొలకెత్తపోవడంతో రైతులు కొంత నిరాశ చెంది దిగులుపడ్డారు. మొలకెత్తి ఎత్తని పత్తి మొక్కకు పదును లేక, పత్తి సాగు సాగదేమో,అని రైతులు ఆందోళన చెందుతున్న తరుణంలో గత రెండు రోజుల నుంచి మండలంలో పడుతున్న వర్షాలకు పత్తి సాగుకు అన్నదాతల్లో ఆశ మొదలైంది.

రాష్ట్ర సమగ్రాభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి

నవతెలంగాణ-మధిర



రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఖమ్మం పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించిన అనంతరం మధిర నియోజకవర్గంలోని చింతకాని, మధిర మండలంలోని పలు గ్రామాల్లో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భట్టి మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్ర సంపద రాష్ట్ర ప్రజలకు చెందాలని తమ ప్రభుత్వం ఈ గ్యారెంటీలను తీసుకువచ్చిందన్నారు. గత దశాబ్ద పాలనలో అప్పుల పాలైన తెలంగాణను ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కిస్తున్నామని చెప్పారు. సంపదను సృష్టించి, సృష్టించిన సంపదను ప్రజలకు పంచుతామన్నారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు పోతుందని చెప్పారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. ఆర్థికంగా ఎదగడానికి క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతను అప్పగించామన్నారు. తెలంగాణలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయబోతున్న మీ సేవ సెంటర్ల నిర్వహణ కూడా మహిళలకు అప్ప చెప్తామని చెప్పారు. మహిళలు ఆర్థిక స్వావలంబన కొరకై తమ ప్రభుత్వం మహిళ స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తుందని వివరించారు. ఆసుపత్రి ప్రారంభం, అభివృద్ధి పనులకు శంకుస్థాపన హైద్రాబాద్ ప్రజాభవన్ నుంచి ఉదయం 7గంటలకు రోడ్డు మార్గాన ఖమ్మంకు చేరుకున్న డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా అధికార యంత్రాగం, పార్టీ జిల్లా నాయకులు, శ్రేణులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి చింతకాని మండలం గాంధినగర్ కు చేరుకొని రూ.175లక్షలతో గాంధినగర్ నుంచి బొప్పారం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తరువాత మధిర మండలం వంగవీడు గ్రామానికి చేరుకొని రూ. 30 కోట్లతో బోనకల్లు- అల్లపాడు- వంగవీడు గ్రామాల వరకు బిటి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. చిలుకూరు గ్రామాంలోని శివాలయం వద్ద రూ.70 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు, రూ.285 లక్షలతో చిలుకూరు నుంచి దొడ్డదేవరపాడు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మధిర మండలం మర్లపాడు గ్రామానికి చేరుకొని. రూ.275 లక్షలతో మర్లపాడు నుంచి పెనుగొలను-సిద్దినేని గూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్తాపన చేశారు. ఆ తరువాత మాటూరు గ్రామానికి చేరుకొని రూ.500 లక్షలతో మాటూరు నుంచి ముస్లీం కాలనీ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దారి పొడవున ఆయా గ్రామాల ప్రజలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘనంగా స్వాగతం పలికారు.

వివాహిత అనుమానాస్పద మృతి

- అల్లుడే హత్య చేశాడంటూ బంధువుల ఫిర్యాదు
- స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన
- న్యాయం చేయాలంటూ డిమాండ్

నవతెలంగాణ-నేలకొండపల్లి



మండలంలోని సదాశివపురం గ్రామంలో వివాహిత మహిళ అనుమానాస్పదంగా మృతి చెందడంతో మహిళ తల్లిదండ్రులు, బంధువుల స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగిన ఘటన ఆదివారం జరిగింది. తల్లిదండ్రులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జిల్లపల్లి అవినాష్‌కు సూర్యాపేట జిల్లా మునగాల మండలం తాడ్వాయి గ్రామానికి చెందిన విజయ(25)తో గత పదేళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో తరచూ గొడవలు జరిగేవన్నారు. కుల పెద్దల సమక్షంలో కూడా సమస్య పరిష్కారం కోసం మాట్లాడి విజయను భర్త వద్దకు కాపురానికి పంపినట్లు మృతురాలి తల్లిదండ్రులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం తమ కుమార్తె విజయ గుండెపోటుతో చనిపోయిందని చెప్పి తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి విజయ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్భాటంగా తీసుకొచ్చారని తల్లిదండ్రులు ఆరోపించారు. తమ కుమార్తె విజయను తమ అల్లుడే హత్య చేసి ఏమీ తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. తమ కుమార్తె విజయను హత్య చేసిన అల్లుడు అవినాష్‌ను వెంటనే అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని వారు పోలీసులను కోరారు. ఈ మేరకు మృతురాలు విజయ తల్లిదండ్రులు నేలకొండపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఆర్ఎంపీలకు అండగా సీఐటీయూ

- జిల్లా నాయకులు విఠల్
- దాడులు ఆపకపోతే ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తాం
- ఆర్ఎంపీడబ్ల్యూఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

నవతెలంగాణ-పెనుబల్లి



జిల్లాలో ఉన్న ఆర్ఎంపీ, పీఎంపీలకు అండగా జాతీయ కార్మిక సంఘం సీఐటీయూ అండగా ఉంటుందని ఆ సంఘం జిల్లా నాయకులు చలమాల విఠల్ తెలిపారు. మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యలయంలో ఆదివారం కల్లూరు, పెనుబల్లి, వేంసూరు మండలాల ముఖ్య నాయకులతో పెనుబల్లి, వేంసూరు మండలాధ్యక్షుడు ఎం.రమేష్, క్రిష్ణమోహన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో ప్రజల ప్రాణాలను కంటికి రెప్పలా కాపాడుతున్న ఆర్ఎంపీల సమస్యలు పరిష్కరం కోసం సీఐటీయూ పోరాడుతుందన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థ ఏమాత్రం బాగోలేదని, ప్రజలకు ప్రత్యామ్నాయం మార్గాలు చూపకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే గ్రామీణ వైద్యులను నిర్మూలించాలి అనుకోవడం సరియైందకాదన్నారు. ఆశాలు, అంగన్వాడీలు, పంచాయతీ కార్మికుల, ఇతరత అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు యూనియన్‌లు ఉన్నప్పుడు గ్రామీణ వైద్యులకు కూడా యూనియన్ ఉండాలన్నారు. ప్రభుత్వం శిక్షణ ఇచ్చి ప్రభుత్వ వైద్య రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ వైద్యా సంఘాలన్నీ ఏకతాటిపైకి వస్తే ధైర్యంగా ఎటువంటి సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కోవచ్చునని తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ఎంసి టిఎస్ఎంఎసిలు సంయుక్తంగా గ్రామీణ వైద్యులపై చేస్తున్న దాడులను ఆపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ వైద్యులంతా కలిసి ఐక్య ఉద్యమాలు చేపడతామని ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మినేని కొండలరావు, బోయినపల్లి శ్రీనివాస్‌రావులు అన్నారు. బ్రూణహత్యలు, అబార్షన్‌లు లాంటి తప్పుడు వ్యవహారాలకు మనమంతా దూరంగా ఉండాలని సూచించారు. ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని, ఎమర్జెన్సీ కేసులు ఉంటే ఖమ్మం హైయ్యర్ సెంటర్‌లకు రిఫర్ చేయాలన్నారు. ఎన్ఎంసీ, టిఎస్ఎంఎసిలు క్లినిక్ లపై దాడులు చేయడం దురదృష్టకరమని, తమకు ప్రజల మద్దతు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా కమిటీ సభ్యులు షేక్ నాగుల్ మీరా, మల్లు మురహరి, కాంతారావు, కనకరావు, లక్ష్మయ్య, సురేష్, రమేష్, రాములు, వెంకటేశ్వర్లు, వ్యకాస జిల్లా నాయకులు తిరపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదం ప్రమాదకరం





- సీపీఐ(ఎం) విద్యా విభాగం సబ్ కమిటీ సభ్యులు బోడపట్ల రవీందర్

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

మతోన్మాదం చాలా ప్రమాదకరమని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా విద్యా విభాగం సబ్ కమిటీ సభ్యులు బోడపట్ల రవీందర్ అన్నారు. ఖమ్మం నగరంలోని మంచికంటి హాల్లో జరుగుతున్న సీపీఐ(ఎం) మండల శిక్షణ తరగతులు రెండవ రోజు మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. మతోన్మాదం అనే అంశంపై మొదటి క్లాసును బోడపట్ల రవీందర్ బోధించారు. దేశంలో మతోన్మాదం పెరిగిపోయిందని ఇది చాలా ప్రమాదమన్నారు. ప్రజల మధ్యన విభేదాలు సృష్టించి, అమాయక ప్రజలను రెచ్చగొడుతూ మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తున్న పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. మతం అనే విషం తలకెక్కితే ప్రజల్లో సోదరభావం దెబ్బతిని వాళ్ళ మెదడులలో విష పూరితమైన ఆలోచనలు వస్తాయన్నారు. కులం, మతం, ప్రాంతీయత చాలా ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ మతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండాలని సూచించారు. మతం వలన అనేక ప్రాంతాల్లో, దేశాల్లో జరిగిన నష్టాలను వివరించారు.

పార్టీ నిర్మాణం-పద్ధతులు

అనే అంశంపై ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ క్లాస్ బోధించారు. కమ్యూనిస్టు కార్యకర్తలు నిత్య విద్యార్థుల్లా ఉండాలని, నిరంతరం అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు అనేక రూపాల్లో ఎండగట్టాలని సూచించారు. కమ్యూనిస్టులంతా సోదరభావంతో మెలగాలని, ఐక్యంగా ఉండాలని, దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని తెలిపారు. పార్టీ నిర్మాణ పద్ధతుల్లోనే ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలిపారు. నిరంతర పని, అధ్యయనమే కమ్యూనిస్టులను ప్రజలకు దగ్గర చేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు, సిద్దినేని కోటయ్య, నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి, పి.మోహన్‌రావు, పి.సంగయ్య, పెండ్యాల సుమతీ, నందిగామ కృష్ణ, పొన్నం వెంకటరమణ, ఏటుకూరి ప్రసాదరావు, పల్లె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలు ప్రమాదకరం

- లౌకిక వాదానికి మోడీ తూట్లు
- కాంగ్రెస్ సంక్షేమ కార్యక్రమాల వేగం పెంచాలి
- సీపీఐ కౌన్సిల్ సమావేశంలో జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా

నవతెలంగాణ-ఖమ్మం



బీజేపీ విధానాలు దేశానికి ప్రమాదకరమని, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా ఆరోపించారు. అతి కొద్ది కార్పొరేట్ల కోసమే బీజేపీ తన విధానాలను అమలు చేస్తుందని, దేశ సంపదను దోచిపెట్టడమేగాక ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరించే పనిలో దుస్సహాసానికి పాల్పడుతుందని తెలిపారు. ఆదివారం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నిర్వహించిన సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీకి వ్యతిరేకత మొదలైందని, కాని ఓడించే స్థితికి చేరుకో లేదని బలమైన ప్రతిపక్షంతో బీజేపీ తన విధానాలను మార్చుకోక తప్పని స్థితి అని తెలిపారు. మతోన్మాద చర్యల నుంచి తిరోగమన బాట పట్టక తప్పదని ఇప్పటికైనా రాజ్యాంగాన్ని గౌరవిస్తూ లౌకిక వాదాన్ని కాపాడాలన్నారు. బీజేపీ వ్యతిరేక ప్రచారంలో కమ్యూనిస్టులు ముందు వరుసలో నిలిచారని దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టులకు బలమైన కేంద్రాల్లో మోడీ, ఎన్డీఏకు గట్టి ఎదురు దెబ్బ తగిలిందన్నారు. కాంగ్రెస్ మరింత విశాల దృక్పథంతో మిత్ర పక్షాలను కలుపుకునిపోయి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఎన్నో ఆశలు ఉన్నాయని ఆ ఆశలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం అమలులో వేగాన్ని పెంచాలని అజీజ్ పాషా సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలను ప్రజలు విశ్వసించారని, ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా హామీల అమలుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా కమ్యూనిస్టు పార్టీని విస్తరించేందుకు సమిష్టి కృషి జరగాలన్నారు. ప్రజా - సమస్యలను గుర్తించి ఆందోళనలకు కార్యకర్తలను సమాయత్తం చేయాలని అజీజ్ పాషా పిలుపునిచ్చారు. పాలకులు ఎవరైనా ప్రజలే ముఖ్యమని, ప్రజా సమస్యల పరిష్కారమే కమ్యూనిస్టుల ఎజెండా కావాలని ఆయన సూచించారు. పోటు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె. సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సరిలేరు మీకెవ్వరూ...!





- కార్పొరేట్ వైద్యంకు ధీటుగా ప్రభుత్వ వైద్యం
- వైద్యసేవలందిస్తున్న డాక్టర్లు నెల్లూరి చందన, శిరీష
- ప్రసూతి సేవలందించడంలో భేష్

నవతెలంగాణ-కామేపల్లి



డ్యూటీ అయిపోయిన సమయంతో పనిలేదు రాత్రి పగలు అని చూడరు.. వైద్యం కోసం, ప్రసూతి కోసం ఒక్కపోన్ చేస్తే వెంటనే స్పందించి ప్రభుత్వ ఆస్పత్రికి రాండీ మేముఉన్నాము అధైర్యపడవలసిన అవసరంలేదు ఏమి కాదు అని భరోసా ఇచ్చి వైద్యసేవలు అందిస్తున్నారు. కామేపల్లి మండలంలో ప్రభుత్వ వైద్యంపై నమ్మకం, వైద్యసేవలు ఉపయేగించుకునేందుకు గ్రామాల్లో అవగాహనలు కల్పిస్తున్నారు. దీంతో ఓపీ పెరిగింది. వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారు. జిల్లాలో వైద్యసేవలందించడంలో భేస్ కావడంతో జిల్లా కలెక్టర్లు ఆర్వీ.కర్ణన్, వీపీ.గౌతమ్ ఇరువురు కలెక్టర్ల చేతుల మీద రెండు సార్లు అవార్డులు ప్రసంస పత్రాలు అందుకున్నారు. చందనాను ఆదర్శంగా తీసుకోని ప్రతిఒక్కరు పనిచేయాలని కలెక్టర్లు అన్నారు. వైద్యసేవలు అందించడంలో అలసట ఉండదు...కోపం ఉండదు.. చిరాకు ఉండదు. కష్టంగా ఉన్నా ఇష్టంతో చిరునవ్వుతో వైద్యం అందిస్తారు. సమయపాలన ఖచ్చితంగా పాటించి ప్రభుత్వ వైద్యసేవలు ప్రజలకు అందించడంలో నిర్లక్ష్యం చేయవద్దని, వైద్యసేవలు అందించడం అదృష్టంగా భావించాలని సూచించుచున్నారు. ఒక్క రాత్రిలోనే ముగ్గురుకి ప్రసవాలు చేసిన రోజులు ఉన్నాయి. డాక్టర్ చందన, డాక్టర్ శిరీషాను నమ్ముకోని ప్రభుత్వ వైద్యశాల వైపు ప్రజలు బాట పట్టి వైద్యం పొందుతున్నారు. సొంతపనిని సైతం వదులుకోని ప్రజలకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేయరు. దీంతో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు చందన, శిరీష సేవలను గుర్తిస్తు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చందన, డాక్టర్ శిరీష మాట్లాడుతూ ప్రభత్వ వైద్యశాఖలో ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు చేసే అవకాశం మాకు వచ్చినందుకు అదృష్టంగా భావిస్తున్నామున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం అన్నారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.



సీతారామ ప్రాజెక్టు కాలువ వద్ద రైతులు జలదీక్ష

నవతెలంగాణ-జూలూరుపాడు

సీతారామ ప్రాజెక్టు నుంచి వచ్చే కాలువ నుండి గుండెపుడి పంచాయతీ రైతులకు లిఫ్ట్ ఏర్పాటు చేయాలని ప్రాజెక్ట్ వద్ద రైతులు ఆదివారం జలదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు. ఈ ప్రాంత రైతులు ఎంతో విలువైన పంట భూములను ప్రభుత్వం అడిగిన వెంటనే సీతారామ ప్రాజెక్టుకు ఇవ్వగా గుండెపుడి పంచాయతీ రైతులకు చుక్కనీరు ఇవ్వకుండా వేరే జిల్లాలకు నీళ్ళను పంపించాలని ప్రభుత్వ అధికారులు ప్రతిపాదనలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. మా రైతు బాధలను మన ముఖ్యమంత్రి దయవుంచి గుండెపుడి పంచాయతీ రైతులకు లిఫ్ట్ ఏర్పాటు చేసి, పంట భూములకు నీళ్ళు ఇచ్చి రైతులను ఆదుకోవాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు కొమ్మినేని కృష్ణమూర్తి, తూముకోటయ్య, గాదె నాగేశ్వరరావు, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, గాదె సత్యనారాయణ, వేల్పుల గోపాలకృష్ణ, కంచర్ల శేఖర్, దుద్దుకూరి నరేష్, గాదె కృష్ణయ్య, వలమల సామేలు, దుద్దుకూరు శ్రీను, సత్యనారాయణ, మద్దెబోయిన నరసింహారావు, బాదావత్ రమేష్, నల్లమోతు కృష్ణయ్య, గాదె సురేష్, కళ్యాణపు నరేష్, గోగుల సత్యనారాయణ కోరారు.



ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఆదర్శవంతమైనది

నవతెలంగాణ-మణుగూరు

ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఆదర్శవంతమైనదని టీఎస్ యూటీఎఫ్ మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి షేక్ వీరా హుస్సేన్ అన్నారు. ఆదివారం మండలంలో యూటీఎఫ్ నాయకులు కట్టా రాజ్ కుమార్ పదవి విరమణ అనంతరం జరిగిన సన్మాన సభలో పాల్గొని మాట్లాడారు. అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది అన్నారు. మణుగూరులో కట్ట రాజకుమార్, జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ సోషల్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కట్టా రాజ్ కుమార్ 26 ఏండ్లుగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయునిగా ఎన్నో విశిష్ట సేవలు అందించారన్నారు. ఇటీవల పదోన్నతిపై స్కూల్ అసిస్టెంట్ సోషల్‌గా జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేరారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలలో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి ఇంద్రసేనారెడ్డి, తోట విజయలక్ష్మి, కే.వరలక్ష్మి, రమా శ్రీదేవి, వరలక్ష్మి, కోటేశ్వరరావు, రామ్ రెడ్డి, హేమాద్రి, శ్రీనివాస్, బంధుమిత్రులు పాల్గొన్నారు.

కేసీఆర్ వల్లనే సీతారామ ప్రాజెక్టు కల సాకారం

- సీతారామ సక్సెస్ పట్ల జడ్పీటీసీ హర్షం

నవతెలంగాణ-ములకలపల్లి



మాజీ సీఎం కేసీఆర్ వల్లనే సీతారామ ప్రాజెక్టు కల సాకారం అయిందని జడ్పీటీసీ సున్నం నాగమణి అన్నారు. ఆదివారం మాదారం గ్రామం తన నివాసంలో సున్నం నాగమణి మాట్లాడారు. కేసీఆర్ అహర్నిశలు కృషి, భగీరథ అద్భుత ప్రయత్నంతో సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతమై, ఉమ్మడి ఖమ్మం జిల్ల ప్రజల చిరకాల జల సంకల్పం నెరవేరిందని అన్నారు. ఈ ప్రాజెక్టు నీటితో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షలాది ఎకరాలు సస్యశ్యామలమై, అన్నదాతల కలలు సకారం అవుతుందని ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ మొదటి దశ పంప్ హౌస్ ద్వారా గోదావరి జలాలు ఊరూరా పరుగులిడి లక్షలాది ఎకరాలకు చేరుతాయని తెలిపారు. ఇంతటి ఘన విజయంలో మండలం ఎంతో ప్రత్యేకతతో కూడుకున్నదని రెండు పంప్ హౌస్‌లు ములకలపల్లి మండలంలో ఉన్నాయని భవిష్యత్తులో సీతారాం ప్రాజెక్టు ద్వారా ములకలపల్లి మండలం అన్ని చెరువులకు ప్రాజెక్టులకు మీరు ఇచ్చి సస్యశ్యామలం చేయాలని ఆమె అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ సక్సెస్ విజయంలో భాగస్వాములైన నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బందిని కూడా అభినందిస్తున్నట్టు సున్నం నాగమణి తెలియజేశారు.

ఐఎన్‌టీయూసీని బదనం చేస్తే సహించేది లేదు

నవతెలంగాణ-మణుగూరు



సింగరేణి కాలరీస్ కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్‌టీయూసీని బదనం చేస్తే సహించేది లేదని మణుగూరు ఏరియా ప్రాతినిధ్య సంఘ నాయకులు బ్రాంచ్ ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, ఐఎన్‌టీయూసీ అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్, ఓబి వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా అధ్యక్షులు సిల్వేరు గట్టయ్య యాదవ్‌లు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. అధికారిక కమిటీ ఐఎన్‌టీయూసీతో సంబంధం లేని వ్యక్తులు రిటైర్మెంట్ అయినా పదవులపై మోజు తగ్గక దుష్ప్రచారం చేస్తున్న వారికి ఐఎన్‌టీయూసీకి ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఓబి వర్కర్లు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కేంద్ర అధికారిక సెంట్రల్ కమిటీతో, కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేకుండా మణుగూరు ఏరియాలో కొంతమంది నాయకులు తాము ఐఎన్‌టీయూసీ నాయకులమని, కాంగ్రెస్ నాయకులమని యూనియన్‌లో కాంగ్రెస్ పార్టీలో ఏ పదవులు లేకపోయినా తమ మాటే ఎమ్మెల్యే వద్ద సింగరేణి అధికారుల వద్ద చెల్లుబాటు అవుతుందని సింగరేణి పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికుల వద్ద ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు. తమ సంఘ కార్యకలాపాలోనే కాకుండా ఇతర సంఘాల కార్యకలాపాలలో కూడా జోక్యం చేసుకుంటూ కాలు, వేలు పెడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే పేరు చెబుతూ పైరవీలే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూరపాక రాములు, బండారి జయరాజు, మిద్దెపాక శ్రీనివాస్, పిట్ సెక్రటరీలు తాళ్లూరి రాము, రామకృష్ణ, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

టీ-20 వరల్డ్ కప్ గెలిచిన భారత్

- సంబురాలు జరుపుకున్న యూత్

నవతెలంగాణ-కొత్తగూడెం



టీ-20 వరల్డ్ కప్ భారత్ గెలిచిన సందర్భంగా పట్టణంలో సంబురాలు జరుపుకున్నారు. గాంధీ పదం ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో భారత్ వరల్డ్ కప్ గెలిచిన సందర్భంగా సంబరాలు చేసుకున్నారు. 17 సంవత్సరముల తర్వాత టీ-20 కప్‌ను భారత సాధించింది. ఈ సందర్భంగా స్థానిక క్రికెట్ అభిమానులు, యువకులు, క్రికెట్ వీరులకు అభినందనలు తెలిపారు. ప్రతి క్రికెట్ వీరుడు మన భారత ప్రాతిష్టను ప్రపంచ దేశాలకు తేలియజేసిన రోహిత్ శర్మ విరాట్ కోహ్లి, భరత్ క్రికెట్ జట్టు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ పదం గాంధీ జిల్లా కన్వీనర్ చింతల చెరువు గెర్షోము, జ్ఞాన వినోధిని, జిల్లా కన్వనర్ కృపాకర్, ఆనీత, బుజ్జి, ఎలిజబెత్, లీనా, సభ్యులు ఉన్నారు.

భద్రాచలం ఏజెన్సీకి 'గోదావరి వరదల భయం'

- సహాయక చర్యలపై ముందస్తుగానే సమీక్షలు, సమావేశాలు
- శాశ్వత పరిష్కారం చూపాలంటున్న ఏజెన్సీ వాసులు

నవతెలంగాణ-దుమ్ముగూడెం



ఫైల్

వర్షాకాలం వచ్చిందంటే చాలు ఏజెన్సీ ప్రాంత ప్రజలు పొంగిపొర్లుతున్న వాగులు, వంకలతో పాటు గ్రామాలను ముంచెత్తుతున్న గోదావరి వరదలతో జనజీవనం అతలాకుతలం అవుతోంది. గోదావరి నది పరివాహక ప్రాంతాల ప్రజలు అనుక్షణం భయం భయంగా జీవనం సాగిస్తుంటారు. జూన్ నెల ముగిసి జూలై నెల ప్రారంభంతో లోతట్టు ప్రాంతం ప్రజల్లో ఆందోళన మొదలైంది.

ఈ ఏడాది ముందుగానే వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో భద్రాచలం ఏజెన్సీలోని గోదావరి నది పరివాహక వాసులకు గత చేదు అనుభవాలు మళ్లీ చవి చూడాల్సి వస్తుందేమో అనే భయం ప్రజలను వెంటాడుతోంది. గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలకు ప్రతి ఏటా వరదల భయం ఉంటూనే ఉంటుంది. జులై, ఆగస్టు, సెప్టెంబర్ ఈ మూడు నెలలు ఈ ప్రాంత వాసులు పడే కష్టాలు వర్ణనాతీతం. కనీసం తినడానికి తిండి కూడా దొరకని పరిస్థితుల్లో గడపాల్సిన పరిస్థితులు నెలకొంటాయి. ఈ మూడు నెలల వరదల సమయం ఎంతో కీలకమని చెప్పక తప్పదు. ఏ మాత్రం అజాగ్రత్త వహించినా భారీ విపత్తు జరిగే అవకాశాలు మెండుగా ఉంటాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం అధికార యంత్రాంగం రాబోయే మూడు నెలలు వరదలకు ఎంతో కీలకం కావడంతో పూర్తిస్థాయి అప్రమత్తత ఎంతో అవసరం. దీనిపై అధికార యంత్రాంగం సైతం ఇప్పటికే బఫర్ స్టాక్, వరద సహాయక లాంచీలను సిద్ధం చేయాల్సి ఉండగా ఇప్పటివరకు వరద సహాయక లాంచీలు భద్రాచలం వద్ద కాన రావడం లేదు. గత నాలుగు రోజుల క్రితం గోదావరి వరదలపై రాష్ట్ర మంత్రులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాజాగా భద్రాచలంలోని లోతట్టు ప్రాంతాలతో పాటు, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో పర్యటించి అధికారులను అప్రమత్తం చేశారు. అయినా ఈ ప్రాంత వాసులకు ఏదో జరగబోతుందేమో అనే భయం మాత్రం వీడట్లేదు.

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కొత్తగా రూ.38 కోట్లతో భద్రాచలం వద్ద కరకట్ట పొడిగించే పనిని గత నెల రోజుల క్రితం ప్రారంభించారు. కానీ ఇప్పటికే కొద్దిపాటి వర్షాలు ప్రారంభం కావడంతో కొత్త కరకట్ట నిర్మాణ పనులు కూడా అంతంతమాత్రంగానే సాగుతున్నాయి. గత కొన్ని దశాబ్దాలుగా వరదలు అత్యధికంగా ఆగస్టు నెలలోనే రావడం ఉండేది. కానీ ఇటీవల కాలంలో వరదలు జులై నెలలోనే వస్తుండడంతో నది పరివాహక ప్రాంతావాసుల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. 1953, 1986లో అత్యధికంగా గోదావరి వరదలు రాగా అదే తరహాలో 1990లో 70.8 అడుగులు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం నమోదు అయింది. తిరిగి 32 ఏళ్ళకు 2022 జులై 16న 71.3 అడుగులకు చేరుకొని భద్రాద్రి ఏజెన్సీ జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. ఆ సమయంలో డివిజన్ వ్యాప్తంగా 79 గ్రామాలు వరద ముంపుకు గురికాగా 15,465 కుటుంబాలకు చెందిన 21 వేల మంది నిర్వాసితులు 77 పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్నారు. వరద ప్రభావిత గ్రామాలు వ్యవసాయపరంగా 99 గుర్తించగా 10,831 ఎకరాల్లో పంటనష్టం చోటుచేసుకుంది. 5,047 మంది రైతులు వరద కారణంగా నష్టపోయారని అధికారులే గుర్తించారు.

2023 జులై 30న భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 56.1 అడుగులు నమోదైంది. ఈ సమయంలో భద్రాచలం వద్ద 15,96,899 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలైంది. దీంతో 82 గ్రామాలపై ఈ ప్రభావం పడగా 3,056 మంది సురక్షిత ప్రాంతాలకు ముందస్తుగా తరలించారు. రాబోయే మూడు నెలలు గోదావరి నది పరివాహ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎంతో కీలకమైన సమయం. ప్రస్తుతం ఎడారిగా దర్శనమిస్తున్న గోదావరి జూలై నుంచి సెప్టెంబర్ వరకు ఉగ్రరూపంతో ప్రవహించే అవకాశాలు ఉంటాయి. కావునా ఈ సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఉన్నతాధికారులు మధ్య సమన్వయం అత్యంత కీలకం ఇందుకోసం జూన్ ఆరంభంలోనే జిల్లా యంత్రాంగం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, కసరత్తు చేపట్టాల్సి ఉండగా కొత్తగా వచ్చిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్ బాధ్యతలు తీసుకున్న రెండవ రోజే వరదలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే మూడు నెలలు వరదలు, వ్యాధులపరగా ఎంతో కీలకం అని అధికార యంత్రాంగం ఆ దిశగా ముందు నుంచి కసరత్తు చేపట్టాల్సి ఉంది. అలాగే ముంపుకు గురయ్యే ప్రాంతాల్లో సురక్షిత ప్రాంతాలను గుర్తించి అక్కడ బియ్యం పప్పులు నూనె తదితర నిత్యావసర సరుకులు బఫర్ స్టార్‌గా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

గోదావరి వరద వచ్చిందంటే చాలు విస్తా కాంప్లెక్స్ వద్ద స్లూయిజ్ మూసివేస్తారు. దీంతో దుకాణాల్లోకి ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు అప్పటికి అప్పుడే తట్ట బుట్ట చదువుకుని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ప్రతి ఏటా విస్తా కాంప్లెక్స్‌కు స్లూయిజ్ సమీపంలో ఉన్న రామాలయ పరిసరాలు దేవస్థానంకు చెందిన ఉచిత నిత్యాన్నదాన సత్రం, చప్టాకు దిగువన ఉండే అశోక్ నగర్, కొత్తకాలనీలలో స్లూయిజ్‌లకు సమీపంలో నివాసం ఉంటున్న కాలనీవాసులు ముంపుకు గురవుతున్నారు. దశాబ్దకాలంగా అప్పటి ప్రభుత్వం సరైన రీతిలో వ్యవహరించకపోవడంతో ముంపు సమస్య వెంటాడిందినే విమర్శలు పట్టణ వాసుల నుండి వినిపిస్తున్నాయి. ఈసారి ఏ సమస్య రాకుండా ముందస్తుగానే చర్యలు చేపట్టేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. స్లూయిజ్ గేట్లకు ఆయిలింగ్ గ్రిజింగ్ పనులు చేపడుతున్నట్టు నీటిపారుదులశాఖ అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా పట్టణంలో ఉన్న లోతట్టు ప్రాంతాల్లో బ్యాక్ వాటర్‌ను ఎత్తిపోసేందుకు యుద్ధ ప్రాతిపదికన అధిక సామర్థ్యం ఉన్న మోటార్లను కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. భద్రాచలం శివారు ప్రాంతంలో 700 మీటర్ల కరకట్ట మిగులు నిర్మాణ పనులు సాగుతున్నాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. మొత్తం రూ.38,045 కోట్ల అంచనా విలువతో చేపట్టిన పనులు నూతన ప్రభుత్వం ఏర్పడిన అనంతరం చేపడుతున్నారు. మొత్తం 11 మీటర్ల ఎత్తుతో ఈ కర కట్ట నిర్మిస్తుండగా ప్రస్తుతం 6 మీటర్ల ఎత్తు నిర్మాణం పూర్తయిందని అధికారులు తెలుపుతున్నప్పటికీ వరదల సమయం నాటికి మిగిలిన పనులు పూర్తి కానిపక్షంలో పాత జ్ఞాపకాలు పునరావృతం అవుతాయా అనే సందేహాలు భద్రాచలం పట్టణ వాసుల్లో వ్యక్తం అవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తున్న గోదారి వరదల ముంపు ప్రాంత ప్రజల కోసం పాలక ప్రభుత్వాలు శాశ్వత పరిష్కార మార్గాలు చూపాలని ఈ ప్రాంత ప్రజలు వేడుకుంటున్నారు.



ఎమ్మెల్యే సారూ... మా పాఠశాలకు రండి

- రావికంపాడు పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-చంద్రుగొండ

మండలంలోని రావికంపాడు గ్రామంలో జూన్ 12వ తారీకు నుంచి ప్రభుత్వ స్కూల్లు మొదలైనా మధ్యాహ్న భోజన పథకం మాత్రం మా రావికంపాడు పాఠశాలలో మొదులు కాలేదని విద్యార్థులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. మేము అందరం ఇంటి దగ్గర నుంచే భోజనం తీసుకొని వస్తున్నామని, మా అమ్మానాన్న ఉదయాన్నే కూలి పనులకు వెళ్లడంతో భోజనం రెడీ కాలేదని చెప్పడంతో కొంత మంది పాఠశాలకు కూడా రాకుండా ఇంటి దగ్గరే ఉంటున్నామని విద్యార్థులు తెలుపుతున్నారు. 20 రోజులు కావస్తున్నా మాకు భోజనం పెట్టేవారే లేరా మీరు ఒక్కసారి మా గ్రామానికి వచ్చి మా పాఠశాలని సందర్శిస్తే మాకు ఒక్క పూటైనా భోజనం పెడతారని పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్యే సార్‌ని వేడుకుంటున్నారు.

మొక్కజొన్న సాగులో మొలకెత్తని విత్తనాలు

- ఆదుకోవాలని రైతులు ఆవేదన

నవతెలంగాణ-ఆళ్ళపల్లి



మండలంలోని కొందరు రైతులు ఇల్లందు పట్టణంలోని ఓ విత్తనాల వ్యాపారి షాపులో మొక్కజొన్న విత్తనాల సంచులు కొని, నష్టపోయినట్టు రైతులు తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో మొక్కజొన్న సాగులో భాగంగా చేనులో యంత్ర పరికరంతో విత్తనాలు వేసి పది రోజులు అవుతున్నా ఎకరాకు 40 శాతం విత్తనాలు వేసి నేటికీ మొలకలు రాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన కుంట వెంకట్రాములు, కొమ్మ శ్రీను, కండే రాంబాబు అనే ముగ్గురు రైతులు ఇటీవల కాలంలో ఇల్లందులోని ఓ ప్రయివేట్ విత్తన దుకాణంలో జిన్నెక్స్ సీడ్స్ వారి టాపర్, సీపీ333 పేరుతో గల మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేశారు. కొన్న ముగ్గురు రైతులు కలిపి మొక్కజొన్న సాగుకై సుమారు 12 ఎకరాల్లో మక్క సాగుకై వాడే యంత్ర పరికరంతో చేనుల్లో అడుగు దూరం చొప్పున విత్తనాలు వేశారు. పది రోజులు కావస్తున్నా గాని, 40 శాతం విత్తనాలు మొలకలు పైకి రాకపోవడంతో విషయాన్ని రెండు రోజుల క్రితం సంబంధిత ఇల్లందు వ్యాపారికి తెలియపరిచారు. వ్యాపారి మరో రెండు రోజులు చూడండి అంటూ రైతులకు ఉచిత సలహా ఇచ్చారు. రెండు రోజులు గడిచినా గాని, మొలకలు రాకపోవడంతో రైతులు విత్తనాలు మొలవని చోట తీసి చూశారు. అందులో గింజలు మెత్తబడి, నల్లగా పిండిలా మారాయని, ఇక అవి మొలకెత్తే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. సంబంధిత స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు మా చేన్లను పరిశీలించి, సంబంధిత షాపు యజమాని దగ్గర నష్టపరిహారం ఇప్పించాలని రైతులు కోరుతున్నారు.

సీఎండీ బలరామ్‌కు 'ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డు'

- ప్రదానం చేసిన ప్రముఖ గ్రీన్ మ్యాపు సంస్థ

నవతెలంగాణ-కొత్తగూడెం



అందరిలోనూ పర్యావరణ స్ఫూర్తిని పెంచేందుకు సింగరేణి సంస్థ సీఎండీ బలరామ్ తానే స్వయంగా 18 వేలకు పైగా మొక్కలు నాటి, తెలంగాణలోని 6 జిల్లాల్లో 35 చిన్న అడవులను (మినీ ఫారెస్ట్) సృష్టించినందుకు గుర్తింపుగా సింగరేణి సంస్థ చైర్మెన్, ఎండీ ఎన్.బలరామ్‌కు గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ వారు "ట్రీ మాన్ ఆఫ్ తెలంగాణ' అనే ప్రతిష్టాత్మక అవార్డును ప్రదానం చేశారు. శనివారం రాత్రి హైదరాబాద్‌లో నిర్వహించిన గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ -2024 అవార్డుల ప్రదానోత్సవంలో ఆ సంస్థ ఎండీ అశుతోష్ వర్మ, ఎన్టీపీసీ, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ఉన్నతాధికారులు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌కు ఈ అవార్డును అందజేశారు. దేశంలో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రభుత్వ రంగ, ప్రయివేట్ రంగ దిగ్గజ కంపెనీలు, అందులోని ప్రభావశీల వ్యక్తులకు గ్రీన్ మ్యాపుల్ వారు ప్రతి ఏడాది ఇటువంటి ప్రోత్సాహక అవార్డులు అందజేస్తున్నారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్.బలరామ్ ఇప్పటికే స్వయంగా 18 వేలకు పైగా మొక్కలు నాటారని, సింగరేణి సంస్థ కూడా ఆరు కోట్లకు పైగా మొక్కలు నాటి పర్యావరణానికి మేలు చేస్తున్న సంస్థల్లో అగ్రగామిగా నిలిచిందని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ అధికారిగా ఉన్నత స్థాయిలో తీరిక లేకుండా ఉన్నప్పటికీ పర్యావరణ పరిరక్షణ కోసం మినీ ఫారెస్ట్ సృష్టించడం దేశంలోనే అత్యంత అరుదని కొనియాడారు.

ఈ సందర్భంగా చైర్మెన్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి చేస్తున్న తమ సంస్థ నిబంధనల ప్రకారం పచ్చదనాన్ని కాపాడడంతో పాటు స్వచ్ఛందంగా కూడా పర్యావరణ పరిరక్షణకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని, సింగరేణి వ్యాప్తంగా 6 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు చెప్పారు. సింగరేణి సంస్థ చేస్తున్న పర్యావరణ హిత చర్యలకు గుర్తింపుగా 2021-22వ సంవత్సరంలో కార్బన్ న్యూట్రాలిటీ కంపెనీగా సీఎం పీడీఐ గుర్తించిందని పేర్కొన్నారు. ప్రతీ అడుగు పచ్చదనం అన్న నినాదంతో సింగరేణిలో మొక్కలు నాటే యజ్ఞాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది వన మహోత్సవంలో మరో 2 వేల మొక్కలు నాటాలని వ్యక్తిగత లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు వివరించారు. దీంతో 20 వేల మొక్కలు నాటినట్లు అవుతుందన్నారు. కంపెనీలో ఈ ఏడాది 40 లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. సింగరేణి పాఠశాలల్లో పర్యావరణ సిలబస్‌ను బోధిస్తున్నామని, ప్రతీ క్లాస్‌లోనూ గ్రీన్ కెప్టెన్లను నియమించి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందిస్తున్నట్టు చెప్పారు. తనకు అవార్డును ప్రకటించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపిన ఆయన ఈ అవార్డు సింగరేణిలోని పర్యావరణ హితులందరికీ చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ, ఆయిల్ ఇండియా తదితర కంపెనీల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



మండలవాసికి గుండె శస్త్ర చికిత్స

నవతెలంగాణ-దమ్మపేట

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహకారంతో మండలానికి చెందిన ఓ వ్యక్తికి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేశారు. మండలంలోని రంగువారిగూడెం గ్రామానికి చెందిన చెప్పుల వెంకటేశ్వర్లు హార్ట్‌కు సంబంధించిన మూడు వాల్స్ పాడవ్వడంతో ఎమ్మెల్యే జారె ద్వారా ఖమ్మం ప్రభుత్వ జనరల్ వైద్యశాలకు పంపించగా అక్కడ కార్డియాలజిస్ట్ డాక్టర్ సీతారామ్ ఆధ్వర్యంలో మెరుగైన వైద్యం అందించి మూడు స్టంట్‌లు వేసి ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడారు.

ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జారెకు, హాస్పిటల్ డాక్టర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మారప్పగూడెం గ్రామానికి చెందిన కోర్స బొజ్జి స్పైనల్ కార్డ్ టిబితో బాధపడుతూ ఎమ్మెల్యే అనుచరుడు వంకా జానకీరామ్ ద్వారా ఎమ్మెల్యే సహకారంతో ఆరోగ్యశ్రీ ద్వారా ఖమ్మం మమత హాస్పిటల్‌లో మెరుగైన వైద్యం పొందుతున్నారు.

ప్రశ్నించు, పోరాడు, సాధించు నినాదంతో కదలిన యువత

నవతెలంగాణ-దమ్మపేట



ప్రశ్నించి పోరాటమే ధ్యేయంగా పెట్టుకుని దమ్మపేట పట్టణాన్ని సర్వతో ముఖాభివృద్ధిగా తీర్చిదిద్దడానికి దమ్మపేట యువత నడుంబిగించింది. ఆదివారం మండల కేంద్రం దమ్మపేటలో నిర్వహించిన మేము సైతం దమ్మపేట అభివృద్ధి కోసం అనే కార్యక్రమాన్ని దమ్మపేటకు చెందిన అడ్వకేట్ గోళ్ళ భవాని, కృష్ణ యాదవ్, పిట్టల నవీన్ ముదిరాజ్‌లు చేపట్టారు. ఈ కార్యక్రమం దమ్మపేట రైతు వేదిక వద్ద నిర్వహించగా పెద్ద సంఖ్యలో యువకులు పట్టణ ప్రముఖులు పలువురు పాత్రికేయులు పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వాడకం నియంత్రణ, దమ్మపేటలో గ్రంథాలయం ఏర్పాటు, పట్టణంలో ఉన్న బెల్టు షాపులను తొలగించే విధంగా కృషి చేయడంతో పాటు పారిశుద్ధ్యంలో అస్తవ్యస్తంగా ఉన్న దమ్మపేట పట్టణాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలి, పంచాయతీ అధికారుల నిర్లక్ష్య వైఖరి పై యువకులు గ్రామ ప్రముఖులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో ఉన్న సమస్యల్ని దశలవారీగా పటిష్టమైన ప్రణాళిక రూపొందించి ప్రాధాన్య క్రమంలో పరిష్కరించడానికి యువకులందరూ ఆమోదం తెలిపారు. దమ్మపేట పట్టణంలో చిరకాల స్వప్నమైన ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరుకు కలుగుతున్న ఆటంకాలు తొలగించడానికి, రాత్రి సమయాలలో దమ్మపేట బస్టాండ్‌కు రావలసిన బస్సులు రాకపోవడం తదితర అంశాలపై పెద్ద ఎత్తున చర్చలు జరిపి పరిష్కారం జరిగేంతవరకు వివిధ రూపాల్లో నిరంతరం తమ పోరాటాలు సాగిస్తామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా దమ్మపేట పట్టణ అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ, సహకారంతోపాటు తోడ్పాటు అందించాలని యువకులు కోరారు. దమ్మపేట పట్టణ అభివృద్ధి కోసం యువకులు చేసిన కృషికి విశేష స్పందన లభించింది. దమ్మపేట వార్తలు అనే గ్రూపులో పట్టణ అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా సమావేశం నిర్వహించాలని యువకులందరూ నిర్ణయించారు. ఒక సాధారణ వాట్స్‌అప్ సందేశం ద్వారా సమావేశానికి పిలవగానే పెద్ద సంఖ్యలో యువకులు, పట్టణ ప్రముఖులు పాల్గొని తమ తమ అభిప్రాయాలు వెల్లడించడంతో దమ్మపేట మండల వ్యాప్తంగా ఈ విషయం పెద్ద చర్చగా మారింది. ఏదిఏమైనా యువకులు ఒకతాటిపై నిలబడి దమ్మపేట అభివృద్ధికి శ్రీకారం చుట్టడం శుభపరిణామమని పలువురు ప్రముఖులు అభిప్రాయ పడ్డారు.

వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం

నవతెలంగాణ-మణుగూరు



సింగరేణి రైల్వే అండర్ బ్రిడ్జి కింద వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచ్ నాయకత్వం పీకే ఓసీ-2 సందర్శించి కార్మికులను కలుసుకొని వాస్తవ పరిస్థితులను పరిశీలించినట్టు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ ఎం.వి.రామనసయ్య ఆదివారం తెలిపారు. ముఖ్యంగా రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గర పరిస్థితిని పరిశీలించగా వర్షాకాలంలో కార్మికులు ప్రమాదం బారిన పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు. వరదను దృష్టిలో పెట్టుకొని తగిన రక్షణచర్యలు తీసుకోవాలని, లేదా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఆలోచించాలని కోరారు. పీకే ఓసీ 2లో అన్ని సెక్షన్లను సందర్శించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా రోడ్లు మొత్తం బురదమయం అయిపోయి కార్మికులు నడవలేని పరిస్థితి ఉందని అన్నారు. సరిగా ఫిల్ పీకే ఓసీ టు వెళ్లే రహదారిలో స్ట్రీట్ లైటింగ్ సరిగాలేని కారణంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. పై సమస్యలన్నింటినీ కార్మికులను అడిగి తెలుసుకున్న బ్రాంచ్ నాయకత్వం కంపెనీ కోసం అనుక్షణం కష్టించి పనిచేస్తున్న కార్మికుల కోసం మేనేజ్మెంట్ వెంటనే యుద్ధ ప్రాతిపదికన సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ యూనియన్ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో మేకల ఈశ్వర ఆవుల నాగరాజు, ఆధార్ల సురేందర్, శనిగరపు కుమారస్వామి, కోడి రెక్కల శ్రీనివాసరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.



యువకులకు జెర్సీ టీషర్ట్స్ వితరణ

నవతెలంగాణ-కారేపల్లి

కాంగ్రెస్ పార్టీ కారేపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) యువకులకు న్యూ జెర్సీ టీషర్ట్స్‌ను వితరణ చేశారు. కారేపల్లికి చెందిన యువకులు క్రికెట్‌లో మంచి ప్రతిభ చూపుతుండటంతో వారిని ప్రోత్సహించటానికి క్రికెట్ టీమ్ సభ్యులైన యువకులకు టీషర్ట్స్ అందజేశారు. ఈసందర్భంగా మేదరి టోనీ మాట్లాడుతూ యువకులను ప్రోత్సహించటం ద్వారా వారిలో ఉన్న ప్రతిభ వెలికి వస్తుందన్నారు. టీషర్ట్స్ అందించిన టోనీని యువకులు అభినందించారు. ఈకార్యక్రమంలో యువకులు ఆదెర్ల హరి, నాగి, జాన్వెస్లీ, అమీర్, కాకాటి సాయి, పెద్దమ్మ వెంకటేష్, తురక అనిల్, సాంబ, సాయి, సికింధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుగా తోటపల్లి చిన్న సైదులు

నవతెలంగాణ - బోనకల్

ఎమ్మార్పీఎస్ మండల నూతన అధ్యక్షుడిగా రాయన్నపేట గ్రామానికి చెందిన తోటపల్లి చిన్న సైదులు ఎన్నికయ్యాడు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నూతన మండల కమిటీల సమావేశాలు కంచర్ల ప్రభాకర్ అధ్యక్షతన ఆదివారం జరిగాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మండల ఇంచార్జ్ చిలక నాగరాజు హాజరయ్యారు. సమావేశంలో ఎంఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు, మాదిగ జిల్లా సీనియర్ నాయకులు తాటికొండ వెంకటరత్నం, ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షులు తోటపల్లి సాల్మన్ రాజు, కోట చిన్న గురవయ్య, ఎంఎస్ఎఫ్ నాయకులు గద్దల ఉపేందర్, కోట గోపి, కర్లకుంట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఛలో రాజ్ భవన్

నవతెలంగాణ-ఖమ్మం

25 రోజులు గడుస్తున్నా నీట్ విద్యార్థుల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా, మొండిగా వ్యవహరిస్తోందని, అనేక సార్లు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర, దేశ వ్యాప్తంగా నిరసనలు తెలుతున్నా చీమకుట్టినట్టు కూడా లేదని, అందుకే సోమవారం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాజ్ భవన్ ముట్టడి జయప్రదం చేయాలని పిడిఎస్యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. వెంకటేష్ , పివైఎల్ రాష్ట్ర నాయకులు సురేష్ పిలుపునిచ్చారు . ఆదివారం ఖమ్మంలోని పిడిఎస్యూ పివైఎల్ ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పిడిఎస్యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, పివైఎల్ ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి రవీందర్, గుండేటి అశోక్, పిడిఎస్యూ నాయకులు పృథ్వి, ప్రసాద్, వెంకటేష్, మాల్సూర్ తదితరులు పాల్గొన్నారు.



'వానరాల' మూకలతో ప్రజలు బెంబేలు

- సత్తుపల్లి పట్టణంలో కోతుల బెడద

నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లి పట్టణంలో ప్రజలకు వానరాల బెడద రోజురోజుకు అధికమవుతోంది. ఏ వీధిలో చూసిన వానర సమూహాలు దర్శనమిస్తున్నాయి. వాటి సంఖ్య వేలలో ఉంటుందని అంచన. కోతులన్నీ ఒకేసారి గుంపులు గుంపులుగా రోడ్డు మీదకు రావడం, తినుబండారాల కోసం ఇండ్లలోకి చొరపడటం లాంటి చేష్టలతో భయాందోళనలకు గురవుతున్నారు. మహిళలు డాబాపైకి బట్టలు ఆరవేసేందుకు వెళ్లడానికి కూడా జంకుతున్నారు. పండ్ల కొట్లు, తోపుడు బండ్ల వ్యాపారులు, రహదారి వెంబడి ఇడ్లీ బండ్లవారి పరిస్థితి మరీ దారుణంగా మారింది. కర్రలు దగ్గర పెట్టుకొని అనుక్షణం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఉంది. అత్యవసరమొచ్చి ఏదైనా కొందామని మార్కెట్‌కు మహిళలు ఒంటరిగా వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. వానర మూకను తరిమే ప్రయత్నం చేసినా అవి ఎదురు దాడికి దిగుతుండటంతో జాగ్రత్త పడటం తప్ప చేసేదేమీ లేకుండాపోయింది. కోతుల సంఖ్య గణనీయంగా పెరిగిపోవడంతో బడికి వెళ్లిన పిల్లలు ఇంటికొచ్చే వరకు తల్లిదండ్రులకూ ఆందోళనకరమే. మున్సిపాలిటీ వారు తక్షణమే స్పందించి కోతులను పట్టేవారిని పిలిపించి వాటిని దరిదాపుల్లో కాకుండా సుదూరంగా ఉన్న అటవీ ప్రాంతానికి తరలించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో వదిలేసి వస్తే అవి తెల్లారక ముందే పట్టణానికి చేరుకుంటాయని ప్రజలు అంటున్నారు.

నీలమ్మ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-దుమ్ముగూడెం

గిరిజన విద్యార్థులను కన్నబిడ్డల్లాగా చూసుకుని కంటికి రెప్పలా కాపాడుకుంటూ కామాటిగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందడం ప్రతి ఉద్యోగికి తప్పదని ఉద్యోగం చేసినన్ని రోజులు అధికారుల చేత ప్రశంసలు పొందినప్పుడే చేసిన ఉద్యోగానికి సార్ధకత లభిస్తుందని భద్రాచలం ఏటిడిఓ నరసింహారావు అన్నారు.

ఆదివారం దుమ్ముగూడెం మండలంలోని మంగువాయి బడవ బాలికల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో కామాటిగా విధులు నిర్వహించి ఈరోజు ఉద్యోగ పదవి విరమణ పొందుతున్న కల్లూరి నీలమ్మ సన్మాన ఉత్సవ కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. అనంతరం కామాటీగా ఉద్యోగ పదవీ విరమణ పొందుతున్న నీలమ్మ మాట్లాడుతూ నా శరీరంలో సత్తువ ఉన్నంతవరకు గిరిజన విద్యార్థినీ విద్యార్థుల సంక్షేమం కొరకు నా యొక్క సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందుతున్న నీలమ్మకు పాఠశాల హెచ్ఎం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఏవో కృష్ణార్జున, హెచ్ఎం వీర కుమారి, సర్వేశ్వర దొర, నారాయణ, రంగయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సంపూర్ణమ్మకి మంత్రి తుమ్మల నివాళి

నవతెలంగాణ-సత్తుపల్లిరూరల్

కాకర్లపల్లి గ్రామానికి చెందిన పువ్వాళ వసంతం భార్య, మాజీ ఉప సర్పంచ్ పువాళ్ళ మమత ప్రసాద్ అత్తయ్య పువ్వాళ సంపూర్ణమ్మ ఇటీవల మరణించారు. ఆదివారం ఆమె దశదిన కర్మకు వ్యవసహాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హజరై చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, పువ్వాళ ఉమా కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా పథకంపై అవగాహన సదస్సు

- **కుంట నుండి పది ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి**

నవతెలంగాణ-తల్లాడ

రైతు భరోసా పథకంపై ఆదివారం గంగాదేవిపాడు సొసైటీలో అవగాహన సదస్సు సొసైటీ అధ్యక్షుడు తూము వీరభద్రరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులు మాట్లాడుతూ ఒక కుంట వ్యవసాయ భూమి నుండి పది ఎకరాల రైతు వరకు రైతు భరోసా అందించాలని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు అనుములు బుద్ధిసాగర్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన సదానందం

- **ఘనంగా సన్మానించిన ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం**
- **అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ సంస్థకు పేరు తెచ్చారు**

నవతెలంగాణ-ఇల్లందు


జెకె5 ఉపరితల గని నందు విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన యం.సదానందం, ఇపి ఎలక్ట్రీషియన్‌ను ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం రావాల్సినటువంటి బెనిఫిట్స్ గ్రాట్యూవిటి, సీఎంపిఎఫ్, పెన్షన్ ఆర్డర్, ఎఫ్‌బిఐఎస్ మొత్తం వారికీ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సదానందం అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ సంస్థకు పేరు తెచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, ఇంజనీర్ చిన్నయ్య, ఏరియా పిట్ కార్యదర్శి సంజీవ చారి, నవీన్ కుమార్ ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

'గృహజ్యోతి' కోసం కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు

- **ప్రజాపాలన దరఖాస్తుదారులకు తప్పని తిప్పలు**
- **మండల వ్యాప్తంగా సుమారు 500 మంది అర్హులు**

నవతెలంగాణ - బోనకల్

గృహజ్యోతి పథకం అమలు కోసం స్థానిక మండల పరిషత్ కార్యాలయం చుట్టూ పలువురు అర్హులు తిరుగుతున్నారు. సుమారు మండల వ్యాప్తంగా వెయ్యి మంది ఉన్నట్లు ప్రాథమిక అంచనా. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లు లోపు ఉన్నవారికి ఉచిత విద్యుత్తు అందించనున్నట్లు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. దీంతో మండల వ్యాప్తంగా విద్యుత్ శాఖ అధికారులు గృహజ్యోతి పథకం కింద లబ్దిదారుల ఎంపికను నిర్వహించారు. గృహజ్యోతి పథకం కింద లబ్దిదారులుగా ఎంపిక కావాలంటే ప్రధానంగా ఆధార్ కార్డు, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు ఫారం, ఫోన్ నెంబర్ ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం షరతు విధించింది. మండల వ్యాప్తంగా విద్యుత్ సిబ్బంది సర్వే నిర్వహించి గృహజ్యోతి లబ్దిదారులను గుర్తించింది. విద్యుత్ సిబ్బంది వచ్చిన సమయంలో సంబంధిత గృహదారులు, ఇతరు కారణాల చేత వారు గృహజ్యోతి లబ్దిదారులకు అనివార్య కారణాల వలన గుర్తించబడలేదు. అయితే విద్యుత్ సిబ్బంది వచ్చిన సమయంలో అవసరమైన అన్ని ఆధారాలను చూపించినప్పటికీ కొంతమందికి జరిగిన పొరపాట్లు వలన లబ్ధిదారులుగా ఎంపిక కాబడలేదు. వివిధ కారణాలచే అర్హత కలిగిన వారు కూడా లబ్ధిదారులుగా ఎంపిక కాని వారికి స్థానిక మండల



పరిషత్తు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసి పొరపాటులను సరిదిద్దారు. అయినా ఏవో కారణాల చేత కొంతమందికి అన్యాయం జరిగింది. ఈ విధంగా మండల పరిధిలోని 22 గ్రామాలకు సంబంధించి సుమారు 1000 మంది వరకు ఉండవచ్చునని ప్రాథమిక అంచనా. పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన పంది రాంబాబు 29 డిసెంబర్ 2023న ఆ గ్రామంలో దరఖాస్తు చేసుకున్నాడు. దరఖాస్తు రసీదు నెంబరు 204. ఆ రోజు నుంచి మండల పరిషత్ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నాడు. ఇండ్ల వరలక్ష్మిది కూడా ఇదే పరిస్థితి. బోనకల్‌కు చెందిన యార్లగడ్డ పద్మ, దురిశెట్టి నాగమ్మ చిరునోములకు చెందిన గరపాకుల రామకోటయ్య తదితరులు మండల పరిషత్ కార్యాలయంకు వచ్చి చివరకు తమ సమస్య పరిష్కారం కావడం లేదని విలేకరుల ముందు తమ ఆవేదన వ్యక్తం చేశారు. వీరందరు 100 యూనిట్లు లోపే విద్యుత్ వినియోగించుకున్నారు. తమకు అర్హత ఉన్నప్పటికీ విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం ఫలితంగా తాము అనర్హులుగా మారిపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

ఈ విషయంపై ఎంపీఓ వ్యాకరణ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రిని వివరణ కోరగా ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన పొరపాట్లను సరి చేస్తున్నామని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి కచ్చితంగా గృహ జ్యోతి పథకం వర్తిస్తుందని తెలిపారు. అటువంటి వారు ఉంటే మండల పరిషత్ కార్యాలయం వద్దకు ప్రజా పాలన దరఖాస్తు రసీదు, ఆధార్ కార్డు తీసుకొని రావాలని కోరారు. అయితే ప్రజా పాలన సమయంలో కొంతమంది గృహజ్యోతి పథకానికి రైట్ గుర్తు పెట్టలేదని, మరికొందరు ఖాళీగా వదిలేశారని, అటువంటి వారే ఎక్కువగా ఉన్నారని తెలిపారు. అటువంటివారు సుమారు మండలంలో 400 మంది ఉండవచ్చునని తెలిపారు. ప్రభుత్వం 'ఎడిట్ ఆప్షన్' ఇచ్చేవరకు తాము ఏమీ చేయలేమని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్ ఇచ్చేవరకు వారందరూ వేసి ఉండవలసిందేనని స్పష్టం చేశారు.

సత్తాచాటిన శ్రీచైతన్య విద్యార్థులు

- **నాసా ప్రపంచ విజేతలను అభినందించిన యాజమాన్యం**

నవతెలంగాణ-ఖమ్మం



నాసా ఆధ్వర్యంలో నిర్వహించిన నాసా స్పేస్సెటిల్మెంట్ కాంటెస్ట్లో స్థానిక మమత ఆసుపత్రిరోడ్ నందుగల శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయిలో ద్వితీయ, తృతీయస్థానంలో నిలిచారు. వారిని అభినందిస్తూ శనివారం ప్రశంసాపత్రాలను మరియు మెమోంటోలు అందించారు. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానుద్దేశించి శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆస్ట్రనోవా ప్రాజెక్టు నుంచి ద్వితీయ స్థాయి బహుమతి పొందిన వారు 7వ తరగతికి చెందిన జి.బెన్య, బి.హెమకేష్, వి.నిశాంత్, బాలుశ్రీశౌరి మరియు కె.అఖిల్ 8వ తరగతికి చెందిన యస్.దివ్యచరణ్, ఐ.రేవంత్, శిక్, వై. నాగచైతన్య మరియు యం.గిరిధర్, నికోలస్ ప్రాజెక్టు నుంచి తృతీయ స్థాయి బహుమతి పొందిన వారు 6వ తరగతికి చెందిన సంకీర్త్, సిద్ధువర్షిత్, షన్ముఖఉదయ్ మరియు ఆరుష్, 7వ తరగతికి చెందిన తేజెష్, కొదండరామ్ మరియు హెమంత్ 9వ తరగతికి చెందిన మనిదీపక్, పొన్వాత్సాయి మరియు రోషన్ సిరిల్ విద్యాసంవత్సరంలో కేవలం తరగతి గదిలో విద్యాబోధనకే పరిమితం కాకుండా సాంకేతిక విప్లవానికి నాందిగా ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న విద్యార్థులను, ఇందుకు సహకరించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. అనంతరం ద్వితీయ మరియు తృతీయస్థానం సాధించిన విద్యార్థులకు విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డిజియం. చేతన్ మాధుర్, కోఆర్డినేటర్ క్రిష్టారావు, ప్రిన్సిపాల్స్ టిఎల్ఎన్. శర్మ, నాగప్రవీణ, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, సురేష్, డిన్స్, కె.వి.ఆర్, రాజశేఖర్‌రెడ్డి, కె.యల్.నరసింహ, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, జగదీష్, రమేష్, శ్రీనివాస్, శ్రావన్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజా సంబంధాలను బలోపేతం చేసుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం

నవతెలంగాణ-వైరాటౌన్



కమ్యూనిస్టు కార్యకర్తలు, పార్టీ సభ్యులు ప్రజల సమస్యలపై పనిచేస్తే కమ్యూనిస్టు పార్టీ బలోపేతం అవుతుందని, ప్రజా సంఘాల ద్వారా ప్రజా సంబంధాలను బలోపేతం కోరకు కార్యకర్తలు, సభ్యులు కషి చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం అన్నారు. సిపిఎం వైరా మండల పార్టీ సభ్యుల శిక్షణా తరగతులు రెండవ రోజు పార్టీ, ప్రజాసంఘాల-నిర్మాణం అంశంపై భూక్యా వీరభద్రం బోధించారు. కమ్యూనిస్టు పార్టీల నాయకత్వానా అనేక పోరాటాలు చేసిన ఫలితంగా ప్రజల హక్కులు కాపాడబడ్డాయని, సమస్యలు పరిష్కారానికి కృషి జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలు కొరకు ప్రజలందరినీ సమీకరించి పనిచేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాసంఘాల నిర్మాణం ద్వారా విస్తతంగా ప్రజల్లోకి వెళ్లి పార్టీ బలోపేతానికి సభ్యులందరూ కృషి చేయాలని కోరారు. ఆర్థిక విధానాలు- వాటి ప్రభావం అంశంపై పార్టీ నాయకులు మంద సైదులు బోధించారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోవడానికి పాలకులే కారణమని, ఆర్థిక సంపద ప్రజాపరం అయితేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, ఆర్థిక అసమానతలు పోవాలంటే కమ్యూనిస్టులు బలపడాలని కోరారు. ఈ రాజకీయ తరగతులకు ప్రిన్సిపాల్‌గా పార్టీ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, మండల నాయకులు తుము సుధాకర్, వనమా చిన్న సత్యనారాయణ, షేక్, మజీద్, వెంకట్ రెడ్డి, షేక్ షైనా బి, జాన్ బి, వెంకట నారాయణ, కిలారు శ్రీనివాసరావు ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పోశారు...సైడ్ మట్టి పోయటం మరిచారు...

- **ప్రమాదాలకు నిలయంగా సిసి రోడ్డు నిర్మాణం....**
- **చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్.**
- **పట్టించుకోని అధికారులు**

నవతెలంగాణ-ముదిగొండ



సిసి రోడ్డు పోశారు. సైడ్ మట్టి పోయటం కాంట్రాక్టర్ మరిచిన దుస్థితి. మండలపరిధిలోని గోకినేపల్లి గ్రామంలో గత నాలుగు నెలల నుండి వాహనదారులు, గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కళ్ళ ముందు కనపడుతుంది. వివరాల్లోకి వెళితే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) నిధులతో గోకినేపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన ఓ కాంట్రాక్టర్ పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షణలో సిసి రోడ్లను నిర్మాణం చేశారు. సుమారు నాలుగు నెలల క్రితం సిసి రోడ్లు నిర్మాణం పూర్తి చేశారు. నిర్మాణం పూర్తి కావడంతో కాంట్రాక్టర్ సైడ్ మట్టి పోయటం మరిచాడు. దీంతో గ్రామంలోని వాహనదారులు ప్రజలు పలు ఇక్కట్ల పాలవుతున్నారు. సిసి రోడ్లుపై ఎదురెదురుగా వచ్చే వాహనాలు సైడ్ తొలగాలంటే మట్టి పోయకపోవడంతో ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు పట్టించుకోవటం లేదని గ్రామస్తులు వాపోయారు. సిసి రోడ్ల సైడు మట్టి పోయాలని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణం చేసిన సిసి రోడ్లలో నాణ్యత లోపించిందని ప్రజల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో నిర్మాణం చేసిన సిసి రోడ్లు సైడు కాంట్రాక్టర్ మట్టి పోసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

మెరుగైన వైద్య సేవలతో స్తంభాద్రి హాస్పిటల్

- **నూతన హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రులు భట్టి, తుమ్మల**

నవతెలంగాణ-ఖమ్మం



అత్యాధునిక సాంకేతికత, అత్యుత్తమ నిపుణుల వైద్య బృందంతో ప్రజానీకానికి నాణ్యతతో కూడిన మెరుగైన వైద్యసేవలు అందించేందుకు స్తంభాద్రి హాస్పిటల్‌ను నెలకొల్పడం అభినందనీయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఖమ్మంలోని నెహ్రూ నగర్‌లో నూతనంగా నిర్మించిన స్తంభాద్రి హాస్పిటల్‌ను మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం నగరం నడిబొడ్డులో ఖమ్మం ఉమ్మడి జిల్లాలతో పాటుగా నల్గొండ, వరంగల్ జిల్లాలోని సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానికి అత్యాధునిక సౌకర్యాలతో, మెట్రోపాలిటన్ నగరాలకు ధీటుగా స్తంభాద్రి యాజమాన్యం అడ్వాన్స్ వైద్యంను అందుబాటులోకి తీసుకు రావడం సంతోషదాయకమని తెలిపారు. హాస్పిటల్‌లో ఒకేచోట దశబ్దకాలం అనుభవం కలిగిన ఐదు రకాల ప్రత్యేక(స్పెషలైజేషన్) వైద్య బృందంచే సేవలు కలిగి ఉండటం హర్షదాయకమని అన్నారు. ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్య సేవలు అందిస్తూ..వారి మన్ననలను పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.స్తంభాద్రి హాస్పిటల్ వైద్య బృందం న్యూరో సర్జన్ డాక్టర్ గట్టినేని సురేష్, ఆర్థో డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్, యురాలజిస్టు డాక్టర్ గుమ్మడి రాఘవేంద్ర, కార్డియాలజిస్టు డాక్టర్ పేర్ల హర్షతేజ, ఎండీ జనరల్ మెడిసిన్ డాక్టర్ డొగిపర్తి కృష్ణ సుమంత్ మాట్లాడారు. అరవై వేల చదరపు అడుగుల సువిశాలమైన భవనంలో 130 పడకల సౌకర్యంతో ఐదుగురు స్పెషలిస్టుల డాక్టర్ల వైద్య సేవలతో స్తంభాద్రి హాస్పిటల్‌ను నెలకొల్పడం సంతోషంగా ఉందన్నారు. హాస్పిటల్‌లో అత్యాధునిక క్యాథల్యాబ్, సిటీ స్కాన్ సౌకర్యంను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నూతనంగా ప్రారంభించిన స్తంభాద్రి హాస్పిట్ నిర్వహణకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజానీకం తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, డీసీసీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీ నారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతారావు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బీ.మాలతి, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, సెక్రెటరీ డాక్టర్ జగదీష్, ట్రెజరర్ డాక్టర్ స్వప్న పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఏబీసీడీల వర్గీకరణను నిలిపివేయాలి

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఏబీసీడీల వర్గీకరణ నిలిపివేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొట్టే సుధాకర్, గుమ్మడి కనకరాజు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో త్వరలో ఎస్సీ ఏబీసీడీల వర్గీకరణకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ప్రాంతీయ పార్టీల ప్రభావం పెరిగి మత, కులాలను విద్వేశాలు రెచ్చగొట్టి మానవతా సంబంధాలను ఐక్యత భావాలను విడదీస్తున్నారని విమర్శించారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ ఈ సమాజ అభివృద్ధి కోసం భారత రాజ్యాంగ భద్రత కోసం నిమ్నజాతుల బహుజనుల ఐక్యత కోసం మాల మహానాడు ప్రముఖ పాత్ర పోషిస్తాదని తెలిపారు. నేడు జరగబోయే మాల మహానాడు జిల్లా స్థాయి విస్తృత సమావేశం విజయవంతం చేయుటకు అనంతరం మధ్యాహ్నం జరగబోయే ప్రముఖ డాక్టర్స్ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ఖమ్మం జిల్లా మాల మహానాడు గౌరవ సలహాదారులతోపాటు అధ్యక్ష కార్యదర్శులు ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శిలు, వర్కింగ్ ప్రెసిడెంట్స్, ప్రచార కార్యదర్శులు, మహిళా సంఘం నాయకురాలు, నగర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, ప్రచార కార్యదర్శులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు.

రామిశెట్టి వారి ఓణీల అలంకరణ వేడుక

నవతెలంగాణ-జూలూరుపాడు



మండలంలోని పాపకొల్లు గ్రామానికి చెందిన రామిశెట్టి రామారావు-రాధిక దంపతుల కుమార్తె అవంతిక ఓణీల అలంకరణ వేడుక కార్యక్రమం చంద్రుగొండ రోడ్డు ఆర్కే ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాయి ఎక్సలెంట్ కరస్పాండెంట్ ఆరబోయిన కృష్ణ ప్రసాద్ హాజరై చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సాయి ఎక్సలెంట్ విద్యార్థినీ, విద్యార్థులు, మండల మీడియా మిత్రులు, చాపల మడుగు నరసింహారావు, చౌడం వెంకటేశ్వర్లు, యూసఫ్, గుమ్మడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.